RNI No.: TELTEL2015/62825

# తెలంగాణ సేన

TELANGANA SENA TELUGU DAILY

తెలుగు దినపత్రిక

PUBLISHED FROM : HYDERABAD | సంపుటి : 10 సంచిక : 330 బుధవారం 02 - 07 - 2025 ఎడిటర్ : బొమ్మరబోయిన వెంకన్న ముదిరాజ్ అసోసియేట్ ఎడిటర్ : కే రాజేంద్ర ప్రసాద్ పేజీలు : 08 వెల : 2 రూ/-

విలేకరులు కావలెను

తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో

తెలంగాణ సేన దినపత్రికలో పనిచేయుటకు

విలేకరులు కావలెను

జిల్లా రిపోర్టర్ లు, నియోజకవర్గ రిపోర్టర్ లు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ లు కావలెను.

9959236324 9951247932

## మృతుల కుటుంబాలకు

# కోటి పరిహారం

- 36 మంది చనిపోయారు
- కొందరు కార్మికులు శిథిలాల కింద చిక్కుకున్నారని భావిస్తున్నాం
- సంగారెడ్డి జిల్లాలోని సిగాచీ పరిశ్రమ ప్రమాద స్థలాన్ని సీఎం రేవంత్ రెడ్డి పరిశీలన
- ప్రమాదంపై విచారణకు అధికారులతో కమిటీ వేశామన్న సీఎం రేవంత్
- క్షతగాత్రులకు ఉచితంగా వైద్య చికిత్స అందిస్తాం
- కమిటీ నివేదిక మేరకు బాధ్యులపై చర్యలు తీసుకుంటామని స్పష్టం
- మృతుల కుటుంబాలకు, క్షతగాత్రులకు తక్షణ సాయం ప్రకటించిన ముఖ్యమంత్రి



పాశమైలారం ప్రమాదంలో మరణించిన మృతుల కుటుంబాలకు రూ.కోటి పరిహారం ఇప్పిస్తామని సీఎం రేవంత్? రెడ్డి హామీ ఇచ్చారు. కంపెనీ యాజమాన్యంతో మాట్లాడి పరిహారం ఇప్పించాలని ఆదేశించారు. క్షతగాత్రులకు ఉచితంగా వైద్య చికిత్స అందిస్తామని, బాధ్యులపై చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. మృతులు, క్షతగాత్రుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు. బాధితుల పిల్లలను చదివించే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటుందని స్పష్టంగా చెప్పారు.

- మిగతా 2 లో

# పార్టీకి కార్యకర్తలే నిజమైన బలం



- పార్టీ అంతర్గత అంశాలపై స్పందించిన కిషన్ రెడ్డి
- పార్టీకి కార్యకర్తలే నిజమైన బలమని, అందరూ కలిసికట్టుగా పనిచేయాలని పిలుపు
- బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తీవ్ర విమర్శలు
- రెండు పార్టీలు అవినీతి, కుటుంబ పాలనతో రాష్ట్రాన్ని దోచుకున్నాయని ఆరోపణ
- మిగులు బడ్జెట్ రాష్ట్రాన్ని భారాస అప్పుల్లోకి నెట్టిందని విమర్శ

కొత్త అధ్యక్షుడి ఎన్నిక విషయంలో పార్టీ అంతర్గత అంశాలపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పందించారు. బీజేపీలో పదవులు ముఖ్యం కాదని ఆయన అన్నారు. "రాష్ట్ర అధ్యక్షుడిగా ఎవరున్నా ఫర్వాలేదు. మన పార్టీకి కార్యకర్తలే నిజమైన నాయకులు, వాళ్లే మన బలం. నాయకత్వంలో ఎవరున్నా అందరూ ఐక్యంగా పనిచేయాలి" అని స్పష్టం చేశారు.రామచందర్‌రావు నాయకత్వంలో నేతలంతా కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు. అందరూ సమష్టిగా పని చేసి రాష్ట్రంలో బీజేపీని అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా పెట్టుకోవాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ పార్టీకి రాజీనామా చేసిన నేపథ్యంలో కిషన్ రెడ్డి వ్యాఖ్యలు ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. మంగళవారం హైదరాబాద్ శివార్లలోని మన్నెగూడలో ఏర్పాటు

- మిగతా 2 లో

## కేసీఆర్,హరీశ్‌రావు చేసిన సంతకాలే తెలంగాణకు మారణశాసనం




- ప్రజాభవన్‌లో గోదావరి-బనకచర్ల ప్రాజెక్టుపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్
- తెలంగాణ జలాలపై మాట్లాడిన సీఎం రేవంత్
- కేసీఆర్, హరీశ్‌రావు చేసిన సంతకాలే నష్టం చేకూర్చుతున్నాయన్న ముఖ్యమంత్రి

తెలంగాణ జలాల విషయంలో రాజీపడేది లేదని సీఎం రేవంత్? రెడ్డి తెలిపారు. తెలంగాణ నీటి హక్కులు కాపాడటంలో పోరాడుతూనే ఉంటామని పేర్కొన్నారు. నీటిపారుదల శాఖను పదేళ్లపాటు కేసీఆర్, హరీశ్‌రావు చూశారని గుర్తు చేశారు. రాష్ట్ర నీటిహక్కులను వాళ్లు కాపాడతారని అందరూ భావించారని, ఇలా కాపాడతారని భావించినవాళ్లే రాష్ట్రానికి నష్టం చేశారని విమర్శించారు. హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో గోదావరి-బనకచర్లపై ప్రభుత్వం పవర్ పాయింట్

- మిగతా 2 లో

## జగన్‌కు హైకోర్టులో

# తాత్కాలిక ఊరట



- రెండు వారాల పాటు తదుపరి చర్యలు నిలిపివేస్తూ హైకోర్టు స్టే
- కేసును కొట్టివేయాలని కోరుతూ పిటిషన్ దాఖలు చేసిన జగన్
- సాక్ష్యాలు సమర్పించేందుకు సమయం కోరిన అడ్వకేట్ జనరల్
- జగన్‌పై అరెస్ట్ వంటి చర్యలు వద్దన్న ఉన్నత న్యాయస్థానం

నమోదైన ఎఫ్ఐఆర్‌ను కొట్టివేయాలనివైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో తాత్కాలిక ఊరట లభించింది. పల్నాడు జిల్లాలో సింగయ్య అనే వృద్ధుడి మృతికి సంబంధించిన కేసులో ఆయనపై తదుపరి చర్యలు తీసుకోకుండా రెండు వారాల పాటు స్టే విధిస్తూ న్యాయస్థానం మంగళవారం మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ఈ కేసుకు సంబంధించి తనపై

## జీఎస్టీ మైలురాయి లాంటి సంస్కరణ



- దేశ ఆర్థిక ముఖచిత్రానికే కొత్త రూపు
- జీఎస్టీ 8వ వార్షికోత్సవం
- జీఎస్టీ మైలురాయిలాంటి సంస్కరణ అంటున్న మోదీ
- జీఎస్టీ- చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు భారం తగ్గించి, వ్యాపారం సులభతరం చేసిందని ప్రధాని మోదీ తెలిపారు
- కాదు ఆర్థిక అన్యాయానికి, కార్పొరేట్ మిత్రపక్షానికి క్రూరమైన సాధనం అంటున్న రాహుల్ గాంధీ

భారత ఆర్థిక వ్యవస్థలో వస్తు, సేవల పన్ను జీఎస్టీ మైలురాయి లాంటి సంస్కరణ అని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. జీఎస్టీ 8వ వార్షికోత్సవం సందర్భంగా ఎక్స్‌లో పోస్ట్ చేసిన మోదీ భారత ఆర్థిక ముఖచిత్రానికి వస్తు,సేవల పన్ను కొత్త రూపు ఇచ్చిందని అన్నారు. మరోవైపు 'ఆర్థిక అన్యాయానికి, కార్పొరేట్ మిత్రపక్షానికి క్రూరమైన సాధనం- జీఎస్టీ' అని రాహుల్ గాంధీ విమర్శించారు. జీఎస్టీ- చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు భారం తగ్గించి, వ్యాపారం సులభతరం చేసిందని ప్రధాని మోదీ తెలిపారు. దేశ ఆర్థికాభివృద్ధికి జీఎస్టీ శక్తివంతమైన ఇంజిన్‌లా పనిచేస్తోందని మోదీ కొనియాడారు. భారత మార్కెట్‌ను ఏకీకృతం చేసి రాష్ట్రాలను

- మిగతా 2 లో

## మనిషి ఆయుష్షు 200 ఏళ్లు




- బాబా రాందేవ్ సంచలన వ్యాఖ్యలు
- యాంటీ ఏజింగ్ మందులే షెఫాలీ ప్రాణం తీశాయన్న ప్రచారంపై రాందేవ్ స్పందన
- ఆహార నియమాలు పాటిస్తే 100 ఏళ్లు యంగ్‌గానే ఉంటారన్న యోగా గురు
- పైపై మెరుగుల కన్నా అంతర్గత ఆరోగ్యం ముఖ్యమని రాందేవ్ హితవు

## యువతకు నిరుద్యోగ భృతి ఇచ్చి

# కుటుంబ పెద్దగా ఉంటా

- మలకపల్లిలో పింఛన్లు పంపిణీ కార్యక్రమానికి హాజరైన సీఎం చంద్రబాబు
- సూపర్‌సిక్స్ పథకాల అమలుకు కట్టుబడి ఉన్నామని వెల్లడి
- రాష్ట్రంలో సమర్థ నాయకత్వం అందించేవాళ్లెవరో ఆలోచించాలేగానీ, కులం మతం చూసి ఓట్లేస్తారా
- మార్గదర్శి-బంగారు కుటుంబాలతో సీఎం చంద్రబాబు
- రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించే దిశగా వెళ్తున్నామని నెలకు రూ.2,750 కోట్లు పింఛన్ల కోసం ఖర్చు




రాష్ట్రంలో సమర్థ నాయకత్వం అందించేవాళ్లెవరో ఆలోచించాలేగానీ, కులం మతం చూసి ఓట్లేస్తారా అని సీఎం చంద్రబాబు ప్రశ్నించారు. పేదల సేవలో కార్యక్రమంలో భాగంగా తూర్పుగోదావరి జిల్లా మలకపల్లిలో పింఛన్లు పంపిణీ కార్యక్రమానికి సీఎం హాజరయ్యారు. అనంతరం పీ4 సభలో పాల్గొన్నారు. మార్గదర్శి-బంగారు కుటుంబాలతో మాట్లాడారు. ఈ సందర్భంగా వేదికపై సీఎం డప్పు కొట్టారు. అనర్హుల పింఛన్లు తొలగిస్తుంటే రాజకీయాలు చేస్తున్నారన్న సీఎం త్వరలోనే నిరుద్యోగ భృతికి శ్రీకారం చుడతామని ప్రకటించారు.అభివృద్ధి పథంలో రాష్ట్రం: ప్రతినెలా ఒకటో తేదీన గ్రామాలు కళకళలాడేందుకు పింఛన్లే ప్రధాన కారణమని సీఎం అన్నారు. పేదలను ఆదుకునేందుకు 'పేదల సేవలో' కార్యక్రమం చేపట్టామని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో జీతాలు, పింఛన్లు సరిగా ఇవ్వలేదని ఇంకా వ్యవస్థలన్నీ

- మిగతా 2 లో

## ఏపీ, తెలంగాణ బీజేపీ కొత్త చీఫ్‌లకు చంద్రబాబు, పవన్, లోకేశ్ అభినందనలు



- ఏపీ బీజేపీ అధ్యక్షుడిగా ఎన్నికైన మాధవ్
- తెలంగాణ బీజేపీ అధ్యక్షుడిగా రామచందర్ రావు
- ప్రజా సమస్యలపై గళాన్ని బలంగా వినిపించాలని ఆకాంక్షించిన నేతలు
- మీ నూతన బాధ్యతల్లో రాణించాలని కోరుకుంటున్నాను - ముఖ్యమంత్రి చంద్రబాబు
- ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సైతం ఇరువురు నేతలకు అభినందనలు తెలిపారు

ఏపీ బీజేపీ నూతన అధ్యక్షుడిగా మాధవ్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ ఆయనకు సామాజిక మాధ్యమాల వేదికగా శుభాకాంక్షలు తెలిపారు. పరస్పర సహకారంతో రాష్ట్ర అభివృద్ధికి కలిసికట్టుగా పనిచేద్దామని చంద్రబాబు పిలుపునిచ్చారు. మాధవ్‌కు శుభాకాంక్షలు తెలుపుతూ చంద్రబాబు ఎక్స్ లో ఒక పోస్ట్ చేశారు. 'ఆంధ్రప్రదేశ్ బీజేపీ రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నికైన మాధవ్‌కు హృదయపూర్వక శుభాకాంక్షలు. మీ నూతన బాధ్యతల్లో రాణించాలని కోరుకుంటున్నాను. కూటమిలోని మూడు పార్టీల సమన్వయం, పరస్పర సహకారంతో రాష్ట్రాభివృద్ధికి పాటుపడదాం' అని ఆయన పేర్కొన్నారు. కూటమిలోని భాగస్వామ్య పక్షాల మధ్య సమన్వయం యొక్క

- మిగతా 2 లో

## చరిత్రలో తొలిసారి సుప్రీంకోర్టు ఉద్యోగాల్లోఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లు!

- సిబ్బంది నియామకాలు, ప్రమోషన్లలో కొత్త విధానం
- ఎస్సీలకు 15 శాతం, ఎస్టీలకు7.5 శాతం కోటా కేటాయింపు
- జూన్ 23 నుంచి అమల్లోకి వచ్చిన కొత్త రూల్స్



## మొదటిపేజీ తరువాయి

## మృతుల కుటుంబాలకు రూ.కోటి పరిహారం



సంగారెడ్డి జిల్లాలోని సిగాచీ పరిశ్రమ ప్రమాద స్థలాన్ని సీఎం రేవంత్ రెడ్డి పరిశీలించారు. ఈ ప్రమాదంపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.

**36 మంది చనిపోయారు - మృతుల కుటుంబాలకు రూ.కోటి పరిహారం**

ఈ ఘటనపై విచారణకు అధికారులతో కమిటీ వేశామని ముఖ్యమంత్రి వెల్లడించారు. కమిటీ నివేదిక మేరకు బాధ్యులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. అగ్ని ప్రమాదాల నివారణకు స్పష్టమైన వ్యవస్థ తీసుకొస్తామని వెల్లడించారు. ఇలాంటివి జరగకుండా పరిశ్రమలు కూడా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పరిశ్రమల్లో తనిఖీలు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ఖర్చుతో మృతదేహాలను స్వస్థలాలకు తరలిస్తామని చెప్పారు.ఈ ప్రమాదంపై కారణాలు ఇప్పుడే చెప్పలేమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ప్రమాద ఘటనపై నిపుణుల కమిటీతో దర్యాప్తు చేయిస్తున్నామని వివరించారు. మృతుల కుటుంబాలకు రూ.లక్ష, క్షతగాత్రులకు రూ.50 వేల తక్షణ సాయం ప్రకటించామన్నారు. ప్రమాదం జరిగినప్పుడు పరిశ్రమలో 143 మంది ఉన్నారని చెప్పారు. ఇప్పటివరకు 36 మంది కార్మికులు చనిపోయారని, 58 మంది కార్మికులు అధికారులతో టచ్?లోకి వచ్చారని తెలిపారు.“ఏది ఏమైనా ఈ ఘటనను ప్రభుత్వం తీవ్రంగా ఖండిస్తోంది. దీనికి సంబంధించి చనిపోయిన కుటుంబాలకు కోటి రూపాయల పరిహారం ఇప్పించాలి కంపెనీ వాళ్లతో మాట్లాడి, అలాగే ప్రభుత్వం, కంపెనీ నుంచి రూ.కోటి పరిహారం ఇవ్వాలని ఆదేశించాను. ఆదేశాల ప్రకారం మంత్రులు కంపెనీ అధికారులతో మాట్లాడి ప్రభుత్వం వైపు నుంచి సహకారం తీసుకొని పరిహారం అందించడం జరుగుతోంది. అదే విధంగా తీవ్రంగా గాయాలైన వారికి పని చేయలేని పరిస్థితి ఉన్న వారికి రూ.10 లక్షలు పరిహారం ఇవ్వాలని, అదేవిధంగా కొంతమొత్తంలో దెబ్బలు తగిలి పని చేయలేని పరిస్థితిలో ఉన్న వారికి రూ.5 లక్షలు ఇవ్వాలి. క్షతగాత్రులకు పరిశ్రమ యజమానులు, ప్రభుత్వం కలిసి చర్యలు తీసుకుంటాయి.”కొందరు కార్మికులు శిథిలాల కింద చిక్కుకున్నారని భావిస్తున్నామని ముఖ్యమంత్రి చెప్పారు. ప్రమాదం జరిగిన తర్వాత కొందరు వెళ్లిపోయారని భావిస్తున్నామని వెల్లడించారు. తీవ్రంగా గాయపడి పని చేసుకోలేని వారికి రూ.10 లక్షల పరిహారం, గాయపడి చికిత్స తర్వాత పని చేసుకోగలిగిన వారికి రూ.5 లక్షల పరిహారం చెల్లించనున్నామన్నారు. క్షతగాత్రులకు చికిత్స ఖర్చును కంపెనీ, ప్రభుత్వం భరిస్తామని స్పష్టం చేశారు. బాధితుల పిల్లల చదువు బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని భరోసా ఇచ్చారు. బాధితుల పిల్లలను గురుకుల పాఠశాలల్లో చేర్పిస్తామని మాటిచ్చారు.అత్యంత విషాదకరమైన ఘటన : సోమవారం ఉదయం నుంచి మంత్రులు రాజనర్సింహా, వివేక్? ఘటనా స్థలాన్ని పర్యవేక్షిస్తున్నారని సీఎం రేవంత్? రెడ్డి తెలిపారు. అత్యంత విషాదకరమైన ఘటన సోమవారం జరిగిందన్నారు. ఉమ్మడి ఏపీ, రాష్ట్ర చరిత్రలో ఇంతటి ప్రమాదం ఎప్పుడూ జరగలేదని పేర్కొన్నారు. బిహార్?, ఒడిశా, మధ్యప్రదేశ్?, ఏపీ కార్మికులు ఉన్నారని, ఇప్పటి వరకు 36 మంది మరణించారని వివరించారు. ఇంకా కొందరు కార్మికుల ఆచూకీ తెలియడం లేదన్నారు. శిథిలాల కింద ఎవరైనా ఉన్నారా అనేది తెలుసుకుంటున్నామని చెప్పారు.

## కేసీఆర్,హరీశ్‌రావు చేసిన సంతకాలే తెలంగాణకు మారణశాసనం

ప్రజెంటేషన్ ఇచ్చింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడారు.కృష్ణా జలాల్లో ఉమ్మడి ఏపీకి 811 టీఎంసీలు కేటాయించారని అందులో తెలంగాణకు 299 టీఎంసీలు చాలని 2015లో సంతకం చేశారని సీఎం రేవంత్? రెడ్డి ఆరోపించారు. 68 శాతం జలాలు ఏపీకి కేటాయిస్తే అభ్యంతరం లేదని సంతకం చేశారని ధ్వజమెత్తారు. ఇలా సంతకాలు చేసి మన హక్కులను ఏపీకి ధారాదత్తం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 2015లో కేసీఆర్?, హరీశ్?రావు చేసిన సంతకాలే తెలంగాణకు మారణశాసనంగా మారిందన్నారు.కృష్ణా పరివాహకం ప్రాంతం పరంగా చూస్తే తెలంగాణకే ఎక్కువ నీటి వాటా దక్కాలని సీఎం రేవంత్ పేర్కొన్నారు. కేటాయించిన 299 టీఎంసీలు కూడా వాడుకోలేని పరిస్థితి తెచ్చారని చింతించారు. ప్రాజెక్టులు పూర్తి కాకపోవడంతో 299 టీఎంసీలు వాడుకోలేని పరిస్థితి ఉందన్నారు. ఉమ్మడి ఏపీలో ప్రారంభించిన ప్రాజెక్టులను పదేళ్లపాటు పట్టించుకోలేదని ఆగ్రహించారు. ఏపీ మాత్రం పూర్తి చేసుకున్న ప్రాజెక్టులకు నీటిని తరలించుకుపోతోందని ఆందోళన చెందారు.‘ఉమ్మడి ఏపీలో రూ.38 వేల కోట్లతో ప్రాణహిత-చేవెళ్లను చేపట్టారు. ప్రాణహిత-చేవెళ్లను పక్కన పెట్టి కేసీఆర్? కాళేశ్వరం ఎత్తిపోతల చేపట్టారు. కమీషన్లకు కక్కుర్తి పడి రూ.లక్ష కోట్లతో కాళేశ్వరం ప్రాజెక్టు చేపట్టారు. రూ.లక్ష కోట్లు ఖర్చు చేసి కట్టిన ప్రాజెక్టుతో 168 టీఎంసీలు మాత్రమే ఎత్తిపోశారు. ఇలా ఇన్ని టీఎంసీలు ఎత్తిపోసేందుకు రూ.7 వేల కోట్ల కరెంటు బిల్లు ఖర్చు అవుతోంది. ఎత్తిపోసిన 168 టీఎంసీలలో మళ్లీ 112 టీఎంసీలు వృథాగా కిందకు వదిలారు. చచ్చిన పార్టీని బతికించుకునేందుకు మళ్లీ జలాల సెంటిమెంట్?ను ఎత్తుకున్నారు. ఏపీని బూచీగా చూపి పార్టీని పునరుజ్జీవం చేసుకునేందుకు ఫామ్?హౌస్?లో క్షుద్రపూజలు చేశారు.’అని ముఖ్యమంత్రి రేవంత్? రెడ్డి ఆరోపించారు.మిగులు జలాలతోనే బనకచర్ల కట్టుకుంటున్నామన్న ఏపీ : గోదావరిలో వేల టీఎంసీలు వృథాగా పోతున్నాయని కేసీఆర్? మాట్లాడారని సీఎం రేవంత్? గుర్తు చేశారు. కేటాయింపులు ఉన్న 968 టీఎంసీలు వాడుకోకుండా వృథాగా పోతున్నాయని ఎలా అంటారని ప్రశ్నించారు. ప్రాజెక్టులు పూర్తి చేసి వాడుకుంటే ఇంకా మిగులు జలాలు ఎక్కడ ఉంటాయని ప్రశ్నల వర్షం కురిపించారు. మిగులు జలాలతోనే బనకచర్ల కట్టుకుంటున్నామని ఏపీ చెప్తోందని, కేసీఆర్? మాటలతోనే గోదావరి జలాలను కృష్ణాకు తరలించే ప్రయత్నాలను జగన్? చేపట్టారని ఆనాటి విషయాలు గుర్తు చేశారు.జగన్? సీఎంగా ఉన్నన్ని రోజులు ఏపీ ప్రాజెక్టుల గురించి కేసీఆర్?, హరీశ్?రావు మాట్లాడలేదన్నారు. జగన్? దిగిపోయి, చంద్రబాబు రాగానే జలాల సెంటిమెంట్?ను కేసీఆర్? రెచ్చగొడుతున్నారని ధ్వజమెత్తారు. చేపల పులుసుకు ఆశపడి రైతుల ప్రయోజనాలను మేము ఫణంగా పెట్టేవాళ్లం కాదని ముఖ్యమంత్రి స్పష్టంగా చెప్పారు.“మన హక్కులు కాపాడుకోవాలంటే కేంద్రంపై నిరంతరం పోరాటం చేయాలి. నీటి కేటాయింపుల గురించి కేంద్రమంత్రి కిషన్?రెడ్డి ఎందుకు మాట్లాడటం లేదు. ఏపీ నుంచి కేంద్రంలో ఉన్న మంత్రులు రోజూ దిల్లీలో ప్రయత్నాలు చేస్తున్నారు. తెలంగాణ నుంచి ఉన్న కేంద్రమంత్రులు మాత్రం ఎలాంటి ప్రయత్నం చేయట్లేదు. చావుబతుకుల్లో ఉన్న బీఆర్?ఎస్?ను బతికించాలని బీజేపీ నేతలు చూస్తున్నారు. 3 వేల టీఎంసీల మిగులు జలాలున్నాయనే రాచపుండును పెట్టిందే కేసీఆర్?. పోలవరం-బనకచర్లను కేంద్రం తిప్పి పంపటం తాత్కాలికమే. పునఃపరిశీలన తర్వాతైనా బనకచర్ల ప్రాజెక్టు మళ్లీ తెరమీదకు వస్తుంది. మోదీ మనుగడ చంద్రబాబు మీద ఆధారపడి ఉంది. సీఎం చంద్రబాబు మనుగడ గోదావరి జలాల మీద ఆధారపడి ఉంది.”

## చరిత్రలో తొలిసారి.. సుప్రీంకోర్టు ఉద్యోగాల్లో ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లు!

దేశ అత్యున్నత న్యాయస్థానం భారత సుప్రీంకోర్టు చరిత్రలో ఒక కీలకమైన, చారిత్రక నిర్ణయం తీసుకుంది. స్వాతంత్ర్యం వచ్చిన ఇన్నేళ్లకు తొలిసారిగా, తన సిబ్బంది నియామకాలు మరియు పదోన్నతుల్లో షెడ్యూల్డ్ కులాలు (ఎస్సీ), షెడ్యూల్డ్ తెగల (ఎస్టీ)కు రిజర్వేషన్ల విధానాన్ని అధికారికంగా అమలు చేస్తున్నట్లు ప్రకటించింది. ఈ నిర్ణయం ద్వారా సామాజిక న్యాయం, సమాన ప్రాతినిధ్యం దిశగా సుప్రీంకోర్టు ఒక బలమైన ముందడుగు వేసినట్లయింది.ఈ కొత్త విధానాన్ని అమలు చేస్తూ జూన్ 24న సుప్రీంకోర్టు ఒక అంతర్గత సర్క్యులర్‌ను జారీ చేసింది. ఈ సర్క్యులర్ ప్రకారం, రిజర్వేషన్ల విధానం జూన్ 23, నుంచే అమల్లోకి వచ్చినట్లు స్పష్టం చేశారు. దీని ప్రకారం, కోర్టులో ప్రత్యక్ష నియామకాలు, పదోన్నతుల ద్వారా భర్తీ చేసే పోస్టుల్లో ఎస్సీ వర్గాలకు 15 శాతం, ఎస్టీ వర్గాలకు 7.5 శాతం కోటా వర్తిస్తుంది. ఈ రిజర్వేషన్ల అమలు కోసం రూపొందించిన ‘మోడల్ రిజర్వేషన్ రోస్టర్’, సంబంధిత రిజిస్టర్ల వివరాలను కోర్టు అంతర్గత నెట్‌వర్క్ అయిన ‘సుప్‌నెట్’లో అందుబాటులో ఉంచినట్లు తెలిపారు.ఈ రిజర్వేషన్ విధానం సుప్రీంకోర్టులోని రిజిస్ట్రార్లు, సీనియర్ పర్సనల్ అసిస్టెంట్లు, అసిస్టెంట్ లైబ్రేరియన్లు, జూనియర్ కోర్టు అసిస్టెంట్లు, ఛాంబర్ అటెండెంట్లు వంటి పలు స్థాయిల్లోని పోస్టులకు వర్తించనుంది. ఈ ప్రక్రియలో పూర్తి పారదర్శకత పాటించేందుకు కూడా చర్యలు తీసుకున్నారు. విడుదల చేసిన రిజర్వేషన్ జాబితాలో ఏవైనా లోపాలు ఉన్నాయని భావిస్తే, సిబ్బంది తమ అభ్యంతరాలను నేరుగా రిజిస్ట్రార్ (రిక్రూట్‌మెంట్) దృష్టికి తీసుకురావచ్చని సర్క్యులర్‌లో పేర్కొన్నారు.ప్రస్తుత భారత ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ బీఆర్ గవాయి హయాంలో ఈ చారిత్రక నిర్ణయం వెలువడటం గమనార్హం. షెడ్యూల్డ్ కులానికి చెందిన వ్యక్తిగా సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పదవిని అధిష్టించిన రెండో వ్యక్తిగా జస్టిస్ గవాయి చరిత్ర సృష్టించారు. ఆయన పదవీకాలంలోనే అత్యున్నత న్యాయస్థానంలో రిజర్వేషన్ల అమలుకు మార్గం సుగమం కావడం ప్రాధాన్యత సంతరించుకుంది.

# యువతకు నిరుద్యోగ భృతి ఇచ్చి కుటుంబ పెద్దగా ఉంటా

మొదటిపేజీ తరువాయి




పడకేశాయని ఆర్థిక వ్యవస్థ దెబ్బతిందని మండిపడ్డారు. రాష్ట్రాన్ని పునర్నిర్మాణం చేస్తామని హామీ ఇచ్చామని అన్నట్లుగానే విధ్వంసం నుంచి వికాసం వైపు నడిపిస్తున్నామని చెప్పారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించే దిశగా వెళ్తున్నామని నెలకు రూ.2,750 కోట్లు పింఛన్ల కోసం ఖర్చు చేస్తున్నట్లు వివరించారు. సంక్షేమ కార్యక్రమాలకు నాంది పలికామని సూపర్ సిక్స్ పథకాల అమలుకు కట్టుబడి ఉన్నామని సీఎం తెలిపారు.

**యువతకు నిరుద్యోగ భృతి ఇచ్చి కుటుంబ పెద్దగా ఉంటా: సీఎం చంద్రబాబు**

%ప్రపంచస్థాయిలో పర్యాటకం: గోదావరి పుష్కరాలను కనీవినీ ఎరుగని రీతిలో నిర్వహిస్తామని సీఎం వెల్లడించారు. అలానే రాష్ట్రంలో పర్యాటక అభివృద్ధిపై త్వరలో సమావేశ నిర్వహిస్తామని పర్యాటక ప్రాంతాలను ప్రపంచస్థాయిలో తీర్చిదిద్దుతామని అన్నారు. ఇంట్లో పెళ్లి చేయాలంటే 7 తరాలు చూస్తారని అలానే రాష్ట్రంలో నాయకుడు కావాలంటే గుడ్డిగా ఓటు వేయవద్దని సూచించారు. రాష్ట్రంలో జీరో పావర్టీ, మెరుగైన జీవన ప్రమాణాలుండాలని అన్నారు. వాట్సప్ గవర్నెన్స్ ద్వారా ప్రజలకు ప్రస్తుతం 510 సేవలు అందిస్తున్నామని రాబోయే రోజుల్లో 100 శాతం సేవలు అందిస్తామని సీఎం వెల్లడించారు.పేదలను చులకనగా చూస్తే అంతే: తల్లికి వందనం కింద రూ.10 వేల కోట్లు జమ చేస్తున్నామని ఇంక ఆగస్టు 15 నుంచి ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం పథకం కూడా అమలు చేస్తామని సీఎం చంద్రబాబు వెల్లడించారు. యోగాంధ్రలో 2 గిన్నిస్ రికార్డులు, 21 వరల్డ్ బుక్ రికార్డులు వచ్చాయని అన్నారు. పేదలకు పింఛన్లు సేవాభావంతో అందజేయడం ముఖ్యమని అలానే పేదలను చులకనగా చూస్తే వదిలిపెట్టనని ఆదేశాలిచ్చినట్లు తెలిపారు. రాజకీయ ముసుగులో ప్రజాధనం దుర్వినియోగం సబబు కాదని అన్నారు. ఇంక రాష్ట్రంలో ఎవరైనా డ్రగ్స్, గంజాయి అమ్మితే తాటతీస్తానని సీఎం హెచ్చరించారు.యువతకు ఇచ్చిన హామీలు నెరవేరుస్తాం. మెగా డీఎస్సీ కింద 16,500 మందికి ఉద్యోగాలు రానున్నాయి. కానీ కొంత మంది మెగా డీఎస్సీకి అనేక అడ్డంకులు సృష్టించారు. నెలలోగా ఉద్యోగాలు ఇచ్చే బాధ్యత తీసుకుంటాం. నిరుద్యోగ భృతి ఇచ్చి కుటుంబ పెద్దగా అండగా ఉంటాను. 2029 నాటికి పేదరికం లేని సమాజం చూడాలనేదే నా లక్ష్యం. పోలవరాన్ని పూర్తి చేసే బాధ్యత మళ్లీ దేవుడు నాకే ఇచ్చాడు. 2027 నాటికి పోలవరం పూర్తిచేసి జాతికి అంకితం చేస్తాం. డిసెంబర్ నాటికి పోలవరం డయాఫ్రమ్ వాల్ పూర్తవుతుంది.

## ఏపీ, తెలంగాణ బీజేపీ కొత్త చీఫ్‌లకు చంద్రబాబు, పవన్, లోకేశ్ అభినందనలు

మొదటిపేజీ తరువాయి



ప్రాధాన్యతను ఆయన తన సందేశంలో స్పష్టం చేశారు.ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సైతం ఇరువురు నేతలకు అభినందనలు తెలుపుతూ ప్రత్యేకంగా స్పందించారు. ఏపీ బీజేపీ చీఫ్‌గా ఎన్నికైన పీవీఎన్ మాధవ్... విద్యార్థి దశ నుంచే రాజకీయాల్లో చురుగ్గా ఉన్నారని, ఎమ్మెల్సీగా యువత, నిరుద్యోగుల సమస్యలను సభలో ప్రస్తావించారని అన్నారు. జాతీయవాద దృక్పథం కలిగిన మాధవ్, రాష్ట్రంలో కూటమి స్ఫూర్తిని మరింత ముందుకు తీసుకెళ్తారని తాను ఆశిస్తున్నట్లు పవన్ పేర్కొన్నారు.అదేవిధంగా, తెలంగాణ బీజేపీ అధ్యక్షుడిగా నియమితులైన రామచందర్ రావుకు కూడా పవన్ శుభాకాంక్షలు తెలిపారు. ఉస్మానియా యూనివర్సిటీలో విద్యార్థి నాయకుడిగా ఆయన క్రియాశీల పాత్ర పోషించారని, ఎమ్మెల్సీగా ప్రజా గళాన్ని వినిపించారని కొనియాడారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను తెలంగాణ ప్రజల్లోకి విజయవంతంగా తీసుకెళ్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.మరోవైపు, మంత్రి నారా లోకేశ్ కూడా స్పందించారు. ఏపీ బీజేపీ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన పీవీఎన్ మాధవ్‌తో పాటు, తెలంగాణ బీజేపీ అధ్యక్షుడిగా నియమితులైన ఎన్. రామచందర్ రావుకు ఆయన హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. ఇరువురు నేతలు గతంలో శాసనమండలి సభ్యులుగా ప్రజా సమస్యలపై తమ గళాన్ని బలంగా వినిపించారని లోకేశ్ గుర్తుచేశారు. వారి అనుభవంతో ఉభయ తెలుగు రాష్ట్రాల ప్రజల అభ్యున్నతికి కృషి చేయాలని ఆయన ఆకాంక్షించారు.

# జగన్‌కు హైకోర్టులో తాత్కాలిక ఊరట

మొదటిపేజీ తరువాయి



పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై మంగళవారం విచారణ జరిగింది. జగన్ తరపు న్యాయవాదులు వాదనలు వినిపిస్తూ, ఈ కేసులో సెక్షన్‌ను బీఎన్ఎస్ కింద 105కు మార్చారని, అందువల్ల తదుపరి చర్యలు, అరెస్ట్ నుంచి రక్షణ కల్పించాలని అభ్యర్థించారు.మరోవైపు, ప్రభుత్వ తరపున అడ్వకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాస్ వాదనలు వినిపిస్తూ, ఈ ఘటనకు సంబంధించిన వీడియో ఆధారాలు, ఇతర సాక్ష్యాలను కోర్టు ముందు ఉంచేందుకు తమకు రెండు వారాల సమయం కావాలని కోరారు. ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయస్థానం, రెండు వారాల పాటు ఈ కేసులో ఎలాంటి తదుపరి చర్యలు చేపట్టవద్దని పోలీసులను ఆదేశిస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది.

**అసలేం జరిగిందంటే?**

ఇటీవల పల్నాడు జిల్లా, సత్తెనపల్లి మండలం, రెంటపాళ్ల గ్రామంలో వైఎస్ జగన్ పర్యటించినప్పుడు ఈ విషాద ఘటన చోటుచేసుకుంది. జగన్ ప్రయాణిస్తున్న కారు కింద పడి సింగయ్య అనే వృద్ధుడు మరణించారు. మొదట కాన్వాయ్‌లోని మరో వాహనం ఢీకొట్టిందని వార్తలు వచ్చినా, కొద్ది రోజుల తర్వాత జగన్ ప్రయాణిస్తున్న కారు కిందే ఆయన పడినట్లుగా ఉన్న వీడియోలు సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా ప్రచారమయ్యాయి. ఈ వీడియోల ఆధారంగా పోలీసులు మాజీ ముఖ్యమంత్రి జగన్‌తో పాటు మరికొందరిపై కేసు నమోదు చేశారు. ఈ కేసును రద్దు చేయాలని జగన్ హైకోర్టును ఆశ్రయించగా, ప్రస్తుతం ఆయనకు తాత్కాలిక ఊరట లభించింది.

## మనిషి ఆయుష్షు 200 ఏళ్లు.. బాబా రాందేవ్ సంచలన వ్యాఖ్యలు

మొదటిపేజీ తరువాయి



ప్రముఖ నటి షెఫాలీ జరీవాలా అకాల మరణం తర్వాత యాంటీ ఏజింగ్ మందుల వాడకంపై దేశవ్యాప్తంగా చర్చ మొదలైంది. ఈ నేపథ్యంలో యోగా గురు బాబా రాందేవ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. మనిషి సహజ ఆయుష్షు వందేళ్లు కాదని, సరైన జీవనశైలిని పాటిస్తే 150 నుంచి 200 ఏళ్ల వరకు జీవించవచ్చని ఆయన అన్నారు.షెఫాలీ జరీవాలా మృతిపై రాందేవ్ బాబా ఈరోజు ఓ మీడియా సంస్థతో మాట్లాడుతూ ఆధునిక జీవనశైలిపై ఆందోళన వ్యక్తం చేశారు. “మానవ శరీరం ఒక అద్భుతం. కానీ మన మెదడు, గుండె, కాలేయంపై మనమే ఎక్కువ భారం మోపుతున్నాం. 100 ఏళ్లలో తినాల్సిన ఆహారాన్ని 25 ఏళ్లకే తినేస్తున్నాం” అని ఆయన అభిప్రాయపడ్డారు. తనకు 60 ఏళ్లు దాటినా యోగా, ఆహార నియమాలు, క్రమశిక్షణతో కూడిన జీవనశైలి వల్లే సంపూర్ణ ఆరోగ్యంతో ఉన్నానని తెలిపారు.గతంలో నటుడు సిద్ధార్థ్ శుక్లా, ఇప్పుడు షెఫాలీ జరీవాలా లాంటి యువతరం అకాల మరణాలపై స్పందిస్తూ, “వారి హార్డ్‌వేర్ బాగున్నా, సాఫ్ట్‌వేర్ లోపభూయిష్టంగా ఉంది. పైకి కనిపించే లక్షణాలు బాగానే ఉన్నా, శరీర వ్యవస్థ దెబ్బతింది” అని ఆయన వ్యాఖ్యానించారు. పైపై మెరుగుల కన్నా అంతర్గత ఆరోగ్యం చాలా ముఖ్యమని ఆయన సూచించారు.మరోవైపు, షెఫాలీ మృతి కేసులో పోలీసుల దర్యాప్తు కీలక విషయాలను వెల్లడించింది. ముంబైలోని ఆమె నివాసంలో పోలీసులు రెండు పెట్టెల నిండా మందులను గుర్తించారు. వాటిలో చర్మ సౌందర్యం కోసం వాడే గ్లూటాథియోన్, విటమిన్ సి ఇంజెక్షన్లు, ఎసిడిటీ మాత్రలు ఉన్నట్లు తేలింది. ఆమె గత ఏడెనిమిదేళ్లుగా వైద్యుల పర్యవేక్షణ లేకుండా సొంతంగానే ఈ యాంటీ ఏజింగ్ చికిత్సలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. శరీరంలోని ప్రతి కణం సహజ జీవిత చక్రాన్ని దెబ్బతీసినప్పుడు గుండెపోటు వంటి ప్రమాదాలు జరుగుతాయని రాందేవ్ హెచ్చరించారు.

# జీఎస్‌టీ మైలురాయి లాంటి సంస్కరణ



మొదటిపేజీ తరువాయి

సమాన భాగస్వామ్యులను చేస్తూ నిజమైన సమాఖ్య వ్యవస్థకు అద్దంపడుతోందని చెప్పారు.

**‘గుడ్ అండ్ సింపుల్ ట్యాక్స్ ఎక్కడ?’**

‘గుడ్ అండ్ సింపుల్ ట్యాక్స్ అని వాగ్దానం చేశారని, కానీ ఆ స్థానంలో 900 సార్లు సవరించిన ఐదు శ్లాబుల పన్ను విధానం వచ్చింది. కారామెల్? పాప్‌కార్న్ నుంచి క్రీమ్ బన్స్ వరకు అన్ని పన్నుల వలలో చిక్కుకున్నాయి. పన్ను విధానం పెద్ద కార్పొరేట్స్?కే మేలు చేసింది. ఎందుకంటే వాటిలో ఉన్న లొసుగులను చెప్పగలిగే అకౌంటెంట్స్ వారి దగ్గర ఉంటారు. కానీ, చిన్న వ్యాపారులు, ఎంఎస్?ఎంఈ, సాధారణ వ్యాపారులు ఇబ్బందులు పడుతున్నారు. జీఎస్?టీ పోర్టల్? సైతం ప్రజలను వేధించే అంశంగానే మారింది. ఇక భారత్?లో ఎక్కువ ఉపాధిని కల్పించే ఎంఎస్?ఎంఈలు ఎక్కువగా నష్టపోతున్నాయి. జీఎస్టీ అమల్లోకి వచ్చినప్పటి నుంచి 18 లక్షలకు పైగా వ్యాపార సంస్థలు మూతపడ్డాయి. ఇప్పుడు ప్రజలు టీ నుంచి ఆరోగ్య బీమా వరకు ప్రతిదానిపై జీఎస్?టీ చెల్లిస్తున్నారు. కానీ కార్పొరేట్ సంస్థలు మాత్రం ఏటా రూ.లక్ష కోట్లకు పైగా పన్ను మినహాయింపులు పొందుతున్నాయి’ అని రాహుల్ గాంధీ విమర్శించారు.

**‘బీజేపీయేతర రాష్ట్రాలపై పగ’**

పెట్రోల్, డీజిల్‌ను కావాలనే జీఎస్?టీ పరిధిలోకి తేలేదని, దీని వల్ల రైతులు, రవాణా వ్యాపారులు, సాధారణ ప్రజలు నష్టపోతున్నారని రాహుల్ గాంధీ విమర్శించారు. బీజేపీ అధికారంలో లేని రాష్ట్రాలపై పగతో జీఎస్?టీ బాకీలను ఆయుధాలుగా ఉపయోగిస్తున్నారు. మోదీ ప్రభుత్వ సమాఖ్య వ్యతిరేక ఎజెండాకు ఇది నిదర్శనమని ఆరోపించారు. జీఎస్టీని ఓ దూరదృష్టి గల ఆలోచనగా యూపీఏ ప్రభుత్వమే మొదలుపెట్టిందని అన్నారు. దాని లక్ష్యం భారతదేశ మార్కెట్లను ఏకీకృతం చేయడం, పన్నుల వ్యవస్థను సరళీకృతం చేయడమేనని చెప్పారు. కానీ, తగిన విధంగా అమలు చేయకపోవడం, రాజకీయ పక్షపాతం, అధికారం దుర్వినియోగం వల్ల ఈ ఆలోచన వక్రీకరించబడిందని చెప్పారు. జీఎస్టీ ప్రజలకోసం ఉండాలి, వ్యాపారానికి అనుకూలంగా ఉండాలి. నిజమైన సమాఖ్య స్ఫూర్తితో అమలులోకి రావాలని రాహుల్ గాంధీ స్పష్టం చేశారు.17 పన్నులు, 13 సెస్సులను కలిపి ఒకే పన్నుగా 2017 జులై 1 నుంచి జీఎస్టీ అమల్లోకి వచ్చింది. తొలి ఏడాది మొదటి 9 నెలల్లోనే 7.40లక్షల కోట్ల జీఎస్టీ వసూలుకాగా, 2024-25లో 22.08 లక్షల కోట్లు వసూలై రికార్డు సృష్టించింది.

## పార్టీకి కార్యకర్తలే నిజమైన బలం

చేసిన మీడియా సమావేశంలో కిషన్ రెడ్డి మాట్లాడుతూ, మిగులు బడ్జెట్‌తో ఉన్న రాష్ట్రాన్ని గత బీఆర్ఎస్ ప్రభుత్వం అప్పుల ఊబిలోకి నెట్టిందని విమర్శించారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని దుయ్యబట్టారు. తెలంగాణలో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు కుటుంబ పాలన, అవినీతితో రాష్ట్రాన్ని పూర్తిగా దోచుకున్నాయని ఆరోపించారు.రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం ఏమీ చేయడం లేదని కొందరు చేస్తున్న విమర్శలను ఆయన తిప్పికొట్టారు. తెలంగాణలో ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలన్నీ కేంద్ర ప్రభుత్వ సహకారం వల్లే సాధ్యమవుతున్నాయని తెలిపారు. ఈ నిజాన్ని విమర్శకులు గుర్తించాలని ఆయన హితవు పలికారు. రాష్ట్రంలో కాంగ్రెస్, బీఆర్ఎస్‌లకు ప్రత్యామ్నాయం తామేనని, రానున్న రోజుల్లో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని కిషన్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.



తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
తెలుగు దినపత్రిక
బుధవారం 02 - 07 - 2025

# సైబర్ ఫిర్యాదులపై తక్షణమే స్పందించండి...

- జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే ఐపీఎస్
- జిల్లాలో సైబర్ నేరాల నియాత్రణే లక్ష్యంగా ప్రతి సైబర్ వారియర్స్ పని చేయాలి.
- సైబర్ నేరాలు,సైబర్ నేరానికి గురైతే ఎలా స్పందించాలి అనే అంశాలపై ప్రజల్లో అవగహన కల్పించాలి.





రాజన్న సిరిసిల్ల,జూలై 01 (తెలంగాణ సేన ప్రతినిధి - అనీష్) : సైబర్ నేరాలపై వచ్చే పిర్యాదులపై తక్షణమే స్పందించి కేసులు నమోదు చేయాలని,బ్యాంకులో ఫ్రీజ్ అయి నగదు బాధితులకు అందేలా కృషి చేయాలని,సైబర్ నేరాలపై ప్రజల్లో అవగాహన కల్పించాలని జిల్లా పోలీస్ కార్యాలయంలో సైబర్ వారియర్స్ తో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా ఎస్పీ సూచించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. సైబర్ నేరాలకు గురైన బాధితులకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రతి పోలీస్ స్టేషన్లో నియమించబడ్డ సైబర్ వారియర్స్ సైబర్ నేరాలపై వచ్చే పిర్యాదులపై తక్షణమే స్పందించి కేసులు నమోదు చేయాలని, సైబర్ నేరగాళ్ల ద్వారా మోసపోయిన వ్యక్తులు డబ్బు బ్యాంకులో ఫ్రీజ్ అయి ఉన్నట్లయితే వీలైనంత త్వరగా డబ్బులు తిరిగి వచ్చే విధంగా కృషి చేయాలన్నారు.అనుకోని రీతిలో సైబర్ నేరానికి గురైతే బంగారు పడకుండా వెంటనే 1930 ఫోన్ నెంబర్ కు, NCRP potral గాని, దగ్గర్లోని పోలీస్ స్టేషన్లో ఉన్న సైబర్ వారియర్ ని సంప్రదించాలన్నారు. ప్రతి పోలీస్ స్టేషన్లలో సైబర్ వారియర్స్ కి ప్రత్యేకంగా ప్రజలకు అందుబాటులో ఉండేలా ఒక ఫోన్ నెంబర్ అందజేయడం జరిగిందన్నారు. పోలీస్ స్టేషన్లలో ఉన్న సైబర్ వారియర్స్ కి అనుమానిత లింక్స్ విశ్లేషించడం, అలాగే సోషల్ మీడియా, ఆన్లైన్ ఆర్థిక మోసాలపై దర్యాప్తు చేయడం వంటి వాటిపై వారికి శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు.సైబర్ నేరగాళ్ల వలలో విద్యావంతులే అధికంగా మోసపోతుండడం బాధాకరమని మల్టీలెవల్ మార్కెటింగ్, ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్,ఇతర ఆన్లైన్ మోసాలు ఎక్కువగా జరుగుతున్నట్లు తెలిపారు. పోలీసు అధికారులు నేరుగా వాట్సాప్ వీడియోకాల్స్ చేయరని, డిజిటల్ అరెస్టులని కాల్స్ వస్తే సంబంధిత పోలీస్ స్టేషన్లో వెంటనే సమాచారం ఇవ్వాలని సూచించారు. ప్రజల బలహీనతలే సైబర్ నేరగాళ్ల బలంగా మారిందని, సైబర్ నేరగాళ్ల వలలో పడకుండా ఉండటానికి అప్రమత్తతే ప్రధాన ఆయుధం అన్నారు.ఈ సమావేశంలో జిల్లా సైబర్ సెల్ ఆర్. ఎస్.ఐ జునైద్, సైబర్ సెల్ సిబ్బంది, అన్ని పోలీస్ స్టేషన్ల సైబర్ వారియర్స్ పాల్గొన్నారు.

# ఇసుక కొరత పరిష్కరించి ధరల నియంత్రణకు చర్యలు తీసుకోండి

- సిపిఎం డిమాండ్
- సిరిసిల్లలోని తహసిల్దార్ కార్యాలయం ముందు నిరసన




**రాజన్న సిరిసిల్ల,జూలై 01 (తెలంగాణ సేన ప్రతినిధి - అనీష్)** : ఇసుక కొరతను తక్షణమే పరిష్కరించడమే కాక, ఇంటి నిర్మాణానికి అవసరమైన ముడి సరుకుల ధరలపై ప్రభుత్వం నియంత్రణ విధించాలని సిపిఎం సిరిసిల్ల పట్టణ కార్యదర్శి అన్నల్ దాస్ గణేష్ డిమాండ్ చేశారు. సిపిఎం రాజన్న సిరిసిల్ల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో, మంగళవారం పట్టణంలో తహసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించబడింది. ఈ సందర్భంగా అన్నల్ దాస్ గణేష్ మాట్లాడుతూ, గత 15 రోజులుగా ఇందిరమ్మ ఇండ్లు మరియు ప్రైవేట్ ఇంటి నిర్మాణాల కోసం అవసరమైన ఇసుక అనుమతులు లేకపోవడంతో పనులు నిలిచిపోయాయని తెలిపారు. ప్రభుత్వం ఇచ్చే ఇసుక బ్లాకుల్లో ఒక ట్రిప్పు ఇసుక ధర రూ.4000 నుంచి రూ.5000 వరకూ పలుకుతోందని, ఇది పేద ప్రజలకు భారం అవుతోందని ఆయన పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్లకు కేవలం 10 ట్రాక్టర్ల ఇసుక మాత్రమే ఇస్తామన్న ప్రభుత్వం నిర్ణయం సరైంది కాదని విమర్శించారు. నల్ల రేగడి భూముల్లో నిర్మాణాలకు ఎక్కువ ఇసుక అవసరమవుతుందని, ట్రిప్పుల సంఖ్య పెంచాలని డిమాండ్ చేశారు. ప్రైవేట్ ఇంటి నిర్మాణాలకు ప్రతిరోజూ ఇసుక అందించేలా చర్యలు తీసుకోవాలని, ముడి సరుకుల ధరలను నియంత్రించాలని అన్నారు. మైనింగ్ అధికారుల దాడులు నిలిపివేయాలని, అధికారులన్నీ సమన్వయంతో పని చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి ముషం రమేష్, కార్యదర్శి వర్గ సభ్యులు కోడం రమణ, ఎగమంటి ఎల్లారెడ్డి, జవ్వాజి విమల, కమిటీ సభ్యులు సూరం పద్మ, శ్రీరామ్ రమేష్ చంద్ర, సీనియర్ నాయకులు మిట్టపెల్లి రాజమల్లు, రాపెల్లి రమేష్, నక్క దేవదాస్, జిందాం కమలాకర్, బెజగం సురేష్, సిరిమల్లా సత్యం, కోలా శ్రీనివాస్, బింగి సంపత్, సందుపట్ల పోచమల్లు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తహసీల్దార్కు వినతిపత్రం కూడా అందజేయబడిందని పార్టీ నాయకులు తెలిపారు.

# నకిరేకల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్స్ డే వేడుకలు




**నకిరేకల్, తెలంగాణ సేన:** నకిరేకల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకుని డాక్టర్స్ డే వేడుకలు ఘనంగా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నకిరేకల్ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో స్థానిక ప్రభుత్వ వైద్యులతో పాటు ప్రైవేటు డాక్టర్లను లయన్స్ క్లబ్ అధ్యక్షుడు రేపాల సతీష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులను సన్మానించారు ప్రభుత్వ ఆస్పత్రి ఆవరణలో మొక్కలు నాటారు అనంతరం రోగులకు పండ్లు బ్రెడ్ పంపిణీ చేశారు ప్రోగ్రాం చైర్మన్ గా బ్రహ్మదేవర రమేష్ వ్యవహరించారు ముఖ్యఅతిథిగా ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ వై మోహన్ రెడ్డి నకిరేకల్ మున్సిపాలిటీ చైర్మన్ చౌగోని రజిత శ్రీనివాస్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షుడు కందాల పాపిరెడ్డి ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ రాపోలు రఘునందన్ ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శోభారాణి క్లబ్ జిల్లా చైర్మన్ ఎర్ర శంభు లింగారెడ్డి సీనియర్ వైద్యులు డాక్టర్ ఆర్ వీరబ్రహ్మం క్లబ్ మాజీ అధ్యక్షుడు ప్రకాష్ రావు సెంటినియల్ క్లబ్ అధ్యక్షుడు కందాల ప్రేమ్నాద్ రెడ్డి కార్యదర్శి సూర్య చంద్రరావు ఈ కార్యక్రమంలో ఎల్లపురెడ్డి యాదగిరిరెడ్డి కందాల నారాయణరెడ్డి వరకాంతం నారాయణరెడ్డి గుండ్లపల్లి నారాయణ దేవరశెట్టి పెద్ద శ్రీనివాసులు ఆడెపు కృష్ణమూర్తి దుస్సా సత్యనారాయణ నామిరెడ్డి కృష్ణారెడ్డి ఉప్పల సంతోష్ సెంటీనియల్ క్లబ్ ప్రతినిధి రావిరాల అశోక్ క్లబ్ వివిధ హోదాలలో డాక్టర్లు ఉన్న వారితో పాటు గౌరవ సభ్యులు పాల్గొన్నారు. వందన సమర్పణ సామంతపురి మురళి చేశారు.

# జూలై 9న జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఆరూరి కుమార్




**నర్సంపేట తెలంగాణ సేన :** జులై 9న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని %జ×ుఖ% పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నర్సంపేట మున్సిపాలిటీ కమిషనర్ కి సమ్మె నోటీసు ఇవ్వడం జరిగింది, దీనికి ముఖ్య అతిథిగా హాజరైన సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఆరూర్ కుమార్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మికులకు వ్యతిరేకంగా తీసుకు వచ్చినటువంటి నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు కార్మికుల ఉన్నటువంటి హక్కులను ఈ నాలుగు లేబర్ కోడ్ వలన కార్మికులకు అన్యాయం జరుగుతుందని ఆదాని అంబానికి మేలు జరిగేలా ఈ కేంద్ర ప్రభుత్వం ప్రవర్తిస్తుందని కార్మికుల పక్షాన అన్యాయం జరుగుతుందని హెచ్చరించారు. ఇది కార్మికులు గ్రహించి ఈ సమ్మెలో భాగస్వామ్యం అయ్యి మన హక్కులను మనం కాపాడుకోవాలని మనకు పనికి తగ్గ ఫలితం ఇవ్వకుండా పెట్టుబడిదారులు మన కష్టాన్ని దోచుకుంటున్నారని చెప్పడం జరిగినది దశాబ్దలపాటు కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను హక్కులను భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత కార్మిక వర్గం పై ఉన్నదని ప్రజలు ఆస్తులను కార్పొరేట్లకు దోచి పెడుతూ మతోన్మాదాన్నిద్వారా కార్మిక వర్గం ఐక్యతను విచ్ఛిన్నం చేస్తున్నారు కాబట్టి కార్మికుల ఇది గమనించి ప్రతి ఒక్కరు మీ సమ్మెలో భాగస్వాములు కావాలని కోరుచున్నాము ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు హన్మకొండ శ్రీధర్, కందికొండ రాజు, నాయకులు ఇప్ప సతీష్, జగన్నాధం కార్తీక్, మోలుగురి రాజు, మున్సిపాలిటీ కార్మికులు యశోద, హన్మకొండ మరియా, ఉమా ఎలీషా తదితరులు పాల్గొన్నారు

# నూతన టిపిసిసి ప్రధాన కార్యదర్శి మల్లాడి రామ్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలిపిన కొత్తగూడ & గంగారం కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు



**కొత్తగూడ తెలంగాణ సేన** : తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ వారు ఇటీవల ప్రకటించిన టిపిసిసి ప్రధాన కార్యదర్శి మల్లాడి రామ్ రెడ్డి గారిని అధికారికంగా నియమించిన సంగతి విధితమే నేడు ములుగు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మల్లాడి రామ్ రెడ్డి కి పూల బొకేను అందజేసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన కొత్తగూడ & గంగారం ఉమ్మడి మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ కార్యక్రమంలో కొత్తగూడ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య, గంగారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాడి వెంకటేశ్వర్లు కొత్తగూడ మండల కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి ఇర్ప రాజేశ్వర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బోయినేని ప్రశాంత్ రెడ్డి విజయ్ చొప్పరి కుమార్ తదితరులు పాల్గొన్నారు

# మోడీ పాలనలో అమలు అవుతున్న అప్రకటిత ఎమర్జెన్సీ కి వ్యతిరేకంగా పోరాడాలి

సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కామ్రేడ్ కోరబోయిన కుమార స్వామి







**నర్సంపేట తెలంగాణ సేన :** 1975 సంవత్సరాల క్రితం ఇందిరాగాంధీ దేశంలో విధించిన ఎమర్జెన్సీ 50 సంవత్సరాలు పూర్తి అవుతున్న సందర్భంగా వ్యతిరేక దీనంగా సిపిఎం పట్టణ కమిటి సభ్యులు కామ్రేడ్ గడ్డమిది బాలకృష్ణ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొరబోయినకుమార స్వామి మాట్లాడుతూ 1975జూన్ 25న నాటి ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ ప్రజల ప్రజాస్వామ్య హక్కులను తుంగలో తొక్కి దేశంలో ఎమర్జెన్సీ విధించి ప్రతిపక్ష పార్టీల నేతలను, కార్యకర్తలను నిర్బంధించి నెలల తరబడి జైల్లో పెట్టారని, ప్రధానంగా సిపిఎం నాయకులపై తీవ్ర నిర్బందం ప్రయోగించారని అన్నారు. ఇందిరాగాంధీ విధించిన ఎమర్జెన్సీ కి వ్యతిరేకంగా ప్రతిపక్ష పార్టీలు దేశంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేశాయని పోరాటాలకు తలొగ్గి 21నెలల అమలులో ఉన్న ఎమర్జెన్సీనీ ఎత్తివేశారని అన్నారు. గత 10సంవత్సరాలుగా దేశంలో అధికారం లో ఉన్న మోడి ప్రభుత్వము ప్రజల ప్రజాస్వామ్య హక్కులను కాలరాశి, ప్రతిపక్ష పార్టీల నేతలను, కార్యకర్తలను జైల్లో పెడుతూ నిర్బందన్ని ప్రయోగిస్తూ అప్రకటిత ఎమర్జెన్సీ నీ దేశంలో అమలు చేస్తూ, దొంగే దొంగా దొంగా అన్నట్లు నాటి ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ విధించిన ఎమర్జెన్సీ కి వ్యతిరేకంగా ప్రకటనలు ఇవ్వడం మోడి దివాలాకోరుతనానికి నిదర్శనం అని, నాటి ఎమర్జెన్సీ కి వ్యతిరేకంగా మాట్లాడే నైతిక అర్హత మోడీకి లేదని అన్నారు .నాటి మన నాయకులు ఎమర్జెన్సీ కి వ్యతిరేకంగా చేసిన పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకుని ప్రస్తుతం దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వము అమలుచేస్తున్న అప్రకటిత ఎమర్జెన్సీ కి వ్యతిరేకంగా ప్రజలను పోరటాల్లోకి తీసుకురావాలని పిలుపునిచ్చారు . ఈ సమావేశంలో పార్టీ నాయకులు బుర్రి ఆంజనేయులు,%ంఎ%. అన్వర్, కందికొండ రాజు, కార్తీక్, అనీల్, ఫరీద, విజయ, స్వప్న, నాగమణి, రుదద్రపు లక్ష్మి శ్రీనివసరెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జులై 9 న దేశవ్యాప్తంగా కార్మికులు, రైతాంగం కలసి చేస్తున్న సమ్మెను జయప్రదం చేయండి

జూరాల ఆయకట్టుకు ఎత్తిపోతల పథకాలకు, కుంటలు, చెరువులకు నీరు నింపాలి



**గద్వాల, తెలంగాణ సేన న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా మండల వ్యవసాయ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో తెలంగాణ రైతాంగ సమితి రాష్ట్ర అధ్యక్షులు జక్కుల వెంకటయ్య తెలంగాణ ప్రజా ఫ్రంట్ రాష్ట్ర కో కన్వీనర్ ప్రభాకర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను తీసివేసి 4 కోడ్లుగా మార్చి కార్మికులకు తీవ్ర అన్యాయం చేస్తున్నది. కార్మికులతో ఎక్కవ గంటలు పనిచేయించి వారి శ్రమను దోపిడి చేసి పెట్టుబడి దారులకు దోచిపెడుతున్నది. కేంద్ర ప్రభుత్వం దేశ రైతాంగానికి పంటలకు గిట్టుబాటు ధరలను పదుల సంఖ్యలో పెంచి రైతాంగానికి గొప్పలు చేస్తున్నట్లు ప్రచారం చేస్తున్నది. కానీ ఫర్టిలైజర్, పెస్టిసైడ్స్ వేల సంఖ్యలో పెంచి రైతాంగానికి తీవ్రమైన అన్యాయం చేస్తున్నది. అన్ని కార్మిక చట్టాలను పునరుద్ధరించి, రైతాంగానికి అన్ని పంటల ధరలను ఎమ్మెస్ స్వామినాథన్ సిఫారసులను అమలు చేయాలని, వెంటనే 4 కోడ్ లను రద్దుచేసి, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని జూలై 9న జరిగే సార్వత్రిక సమ్మెలో కార్మికులు, రైతులు, విద్యార్థులు మేధావులు ప్రజలు అందరూ కలిసి జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాం. ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో జూరాల ప్రాజెక్టు ఆయకట్టు కింద అన్ని ఎత్తిపోతల పథకాలకు చెరువులు కుంటలు తదితర వాటికి నింపాలి. ముఖ్యంగా జోగులాంబ గద్వాల జిల్లాలో నెట్టెంపాడు, ర్యాలంపాడు, ముచ్చోనిపల్లి, తాటికుంట, నాగర్ దొడ్డి సంఘాల గుడి దొడ్డి తదితర ఎత్తి పోతల పథకాలను పంపించేసి చెరువులు, కుంటలను నీరును నింపిన తర్వాతనే మిగిలిన నీరును కిందికి వదలాలని డిమాండ్ చేస్తున్నాం. విలేకరుల సమావేశంలో తెలంగాణ రైతాంగ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపాల్, శంకర్ రెడ్డి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడికి వేములవాడ నేతల ఘనసత్కారం



**వేములవాడ,జూలై 01 (తెలంగాణ సేన ప్రతినిధి - అనీష్) :** తెలంగాణ బీజేపీ నూతన రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికైన మాజీ ఎమ్మెల్సీ డా. రామ్ చందర్ రావు కు శుభాకాంక్షలు తెలుపుతూ, బీజేపీ రాష్ట్ర నాయకుడు మరియు రాజన్న సిరిసిల్ల జిల్లా మాజీ అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా హైదరాబాద్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు రాపెల్లి శ్రీధర్ ఆధ్వర్యంలో పలువురు ముఖ్యనాయకులు పాల్గొన్నారు. నూతన రాష్ట్ర అధ్యక్షుడికి రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రత్యేకతగా రాజన్న లడ్డూ ప్రసాదం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, "రాష్ట్రంలో బీజేపీ బలోపేతానికి రామ్ చందర్ రావు నాయకత్వం లో మరింత బలం చేకూరుతుందని ఆశిస్తున్నాం" అని పేర్కొన్నారు. కార్యక్రమంలో పలువురు పార్టీ కార్యకర్తలు, ప్రముఖులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి మెటీరియల్ లో ఇబ్బందులు

- సీపీఐ కడారి రాములు



**వేములవాడ,జూలై 01 (తెలంగాణ సేన ప్రతినిధి - అనీష్)** :ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ మంచి నిర్ణయమే అయినా, వాటి నిర్మాణానికి అవసరమైన మెటీరియల్స్ అందక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సీపీఐ వేములవాడ నియోజకవర్గ ఇంచార్జ్ కడారి రాములు ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం జరిగిన పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గ్రానైట్, కాంక్రీట్, మొరం వంటి నిర్మాణ సామగ్రిని తీసుకువచ్చే వాహనాలపై మైనింగ్ అధికారులు కేసులు పెట్టి, వాటిని పోలీస్ స్టేషన్లలో నిలిపివేస్తుండటంతో, ప్రజలు భారీ ఖర్చులు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. "ఈ చర్యల కారణంగా మార్కెట్లో రేట్లు ఆకాశాన్ని అంటుతున్నాయి. గ్రానైట్ ధర రూ.9000 నుండి రూ.13,000కి, మొరం రూ.2000 నుండి రూ.4000కి, కంకర రూ.8000 నుండి రూ.11,000కి పెరిగింది. ఇది పేదలకు మరింత భారంగా మారుతోంది" అని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లకు కావాల్సిన మెటీరియల్ అందించేందుకు ప్రభుత్వ అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, ప్రతి రోజు ఇసుక, మొరం వంటి సరకులకు అనుమతులు ఇవ్వాలని, కేసులు, వాహనాల సీజ్ వంటి చర్యలను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. అలాగే, ఐరన్, సిమెంట్ దుకాణదారులు విచ్చలవిడిగా రేట్లు పెంచుతున్నారని, వారి పై చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వం పేదల పక్షాన నిలబడి, ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకునే వారికి పూర్తి సహకారం అందించాలని కోరారు. ఈ అంశంలో వేములవాడ ఎమ్మెల్యే మరియు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గారు జోక్యం చేసుకొని తగిన చర్యలు తీసుకోవాలని సీపీఐ నాయకులు అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ వేములవాడ పట్టణ కార్యదర్శి ఎల్ల దేవరాజు, పోశెట్టి, కోరేపు క్రాంతి, కోరేపు శ్రీను, పెంట్ రాజేష్, పెంబర్ రాజు, దుర్గయ్య, గాజుల రమేష్ తదితర పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# మేడారం,రామప్ప,లక్నవరం మరియు మల్లూరు నరసింహ స్వామి ఆలయం యాత్రకు ప్రత్యేక బస్ సౌకర్యం

**హుజురాబాద్ ఆర్టీసీ డిపో మేనేజర్ రవీంద్రనాథ్ :** తెలంగాణ సేన హుజురాబాద్ ప్రతినిధి జూలై 01బీమేడారం, రామప్ప, లక్నవరం మరియు మల్లూరు నరసింహ స్వామి ఆలయం హుజురాబాద్ ఆర్టీసీ డిపో నుండి సూపర్ లగ్జరీ బస్సు సౌకర్యం ఈనెల 6న కలదని హుజురాబాద్ డిపో నుండి ఉదయం 5:00 గంటలకు బయలుదేరి సాయంత్రం 6:00 గంటలకు హుజురాబాద్ కి చేరుకోబడును , ఇట్టి అవకాశాన్ని ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని హుజురాబాద్ డీఎం రవీంద్రనాథ్ తెలిపారు. సూపర్ లగ్జరీ బస్సుకు చార్జి పెద్దలకు రూ.800/-, పిల్లలకు రూ.500/- గా నిర్ణయించబడినదని, అడ్వాన్స్ బుకింగ్ కొరకు ఈక్రింది ఫోన్ నెంబర్లలో సంప్రదించాలని కోరారు. 9959225924, 9704833971, 9247159535, 9177324963 కి ఆన్లైన్ రిజర్వేషన్ సౌకర్యం కుడా ఉన్నదని, ఇట్టి అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డీఎం సూచించారు.

# వాన కాలం లో ప్రజలు అప్రమత్తం గా ఉండాలి

నర్సంపేట పట్టణ యువజన కాంగ్రెస్ కార్యదర్శి దేశి సాయి కిరణ్ పటేల్



**నర్సంపేట తెలంగాణ సేన :** వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో నర్సంపేట డివిజన్ ప్రజలకు ప్రజలకు పలు సూచనలు గ్రామీణ ప్రాంతాల్లో రహదారుల మధ్య ఉండే వాగులను దాటేటప్పుడు నీటి తీవ్రతను గమనించాలి... వాగులు దాటేటప్పుడు ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలి... వీలైనంతవరకు వర్షాకాలం వల్ల రాత్రిపూట ప్రయాణం చేయకుండా ఉండేందుకు ప్రయత్నించాలి...

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ వైద్యుల దినోత్సవ వేడుకలు

డాక్టర్ వృతి అత్యంత పవిత్రమైనది ౹ ఎమ్మెల్సీ యాదవ రెడ్డి

లయన్స్ క్లబ్ సేవలు విస్తృతపరచాలి ౹ తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ రాజమౌళి





**తెలంగాణసేన :** జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో మంగళవారం లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ, లయన్స్ క్లబ్ ఆఫ్ మేధా, లయన్స్ క్లబ్ ఆఫ్ విస్డం, లయన్స్ క్లబ్ ఆఫ్ మహతి ఆధ్వర్యంలో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ లోని డాక్టర్లకు సన్మానం చేసి జ్ఞాపిక అందజేశారు అనంతరం మొక్కలు నాటారు, నిరుపేదలకు గొడుగులు, గర్భిణీ స్త్రీలకు పండ్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, డాక్టర్ పెంటాచారి, డాక్టర్ లింగం, డాక్టర్ నాగమున్నయ్య మాట్లాడుతూ,లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయమని, ప్రతి సంవత్సరం జూలై 1న డాక్టర్స్ డే ను లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించుకోవడం సంతోషమని, లయన్స్ క్లబ్ సేవలను మరింత విస్తృతపరచాలని అన్నారు, డాక్టర్స్ వృత్తి ఎంతో పవిత్రమైందని, డాక్టర్లకు జాతీయ వైద్యుల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు, ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ రీజియన్ చైర్మన్ సంజయ్ గుప్తా, లయన్ రాంఫనిధర్ రావు, లయన్ పరమేశ్వర చారి, లయన్ డాక్టర్ కుమారస్వామి,లయన్ డాక్టర్ శ్రీనివాస్, లయన్ గుడాల రాధాకృష్ణ, లయన్ నేతి శ్రీనివాస్, లయన్ మల్లేశం గౌడ్, లయన్ దొంతుల సత్యనారాయణ, లయన్ బాలచంద్రం, లయన్ నాగేందర్, లయన్ సుధాకర్,లయన్స్ క్లబ్ సభ్యులు, డాక్టర్స్ తదితరులు పాల్గొన్నారు

## జోడు హనుమాన్ దేవాలయాన్ని దర్శించుకున్న వంగపల్లి అంజయ్య స్వామి



**తెలంగాణసేన** : కామారెడ్డి జిల్లా బాన్సువాడ మండలం ఇబ్రహీంపేట్ గ్రామ పరిధిలో గల జోడు హనుమాన్ మందిరంలో స్వామివారలను దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు ఆలేరు నియోజకవర్గ కేంద్రానికి చెందిన ప్రముఖ ఆధ్యాత్మికవేత్త డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి.దేవస్థాన చైర్మన్ నాగులూరి శ్రీనివాస్ శ్యామల దంపతుల ఆధ్వర్యంలో జరిగిన పూజ కార్యక్రమాల అనంతరం డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామిని శాలువాతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా దేవాలయ చైర్మన్ నాగులూరి శ్రీనివాస్ మాట్లాడుతూ భక్తులకు దైవ సందేశాలు బోధిస్తూ భక్తి మార్గం వైపు నడిపిస్తున్న ప్రముఖ ఆధ్యాత్మికవేత్త కాచారం కైలాసపురం శ్రీ రేణుక ఎల్లమ్మ దేవస్థానం వ్యవస్థాపక అధ్యక్షులు అర్చక స్వామి డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి ఈరోజు జోడు హనుమాన్ దేవాలయాన్ని సందర్శించి పూజా కార్యక్రమాల్లో పాల్గొనడం సంతోషదాయకమని వారి రాక మాకు ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని తెలిపారు . కార్యక్రమంలో జోడు హనుమాన్ భక్త బృందం సభ్యులు ప్రముఖ వ్యాపారవేత్త నాగులూరి లక్ష్మీ రాజ్ , రాజలక్ష్మి దంపతులు నాగులూరి అశోక్ కుమార్ , సుజాత మరియు నాగులూరి శ్రీనివాస్ రవితేజ దంపతులు, ప్రముఖ వ్యాపారవేత్త భరత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నేషనల్ డాక్టర్స్ డే సందర్భంగా లయన్స్ క్లబ్ డైమండ్ భైంసా ఆధ్వర్యంలో వైద్యులకు ఘన సన్మానం

భైంసా, జూలై 1: తెలంగాణ సేన న్యూస్. నేషనల్ డాక్టర్స్ డే సందర్భంగా లయన్స్ క్లబ్ డైమండ్ భైంసా ఆధ్వర్యంలో ప్రముఖ వైద్యులకు ఘనంగా సత్కారం నిర్వహించారు. క్లబ్ అధ్యక్షులు శ్రీ కదం మోహన్ పటేల్ మరియు శ్రీ కిషోర్ పటేల్ గార్లు వైద్యుల సేవలను గుర్తిస్తూ డాక్టర్లకు శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో డా. కాశినాథ్ , డా. ముత్యం రెడ్డి , డా. సుమల , డా. పద్మవతి మరియు ఇతర వైద్యులు పాల్గొని తమ అనుభవాలను పంచుకున్నారు. కరోనా కాలం నాడు విశేషంగా సేవలందించిన వైద్యుల కృషిని ఈ సందర్భంగా అభినందించారు. క్లబ్ సీనియర్ సభ్యులు శ్రీ రమాకాంత్ పటేల్ , లయన్స్ క్లబ్ సభ్యులు మరియు పలువురు విశిష్ట అతిథులు ఈ కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమాన్ని మరింత ఘనతవంతం చేశారు. లయన్స్ క్లబ్ భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని క్లబ్ సభ్యులు తెలిపారు.

## కానం రాజేశ్వర్ ను సన్మానించి న మాజీ ఎమ్మెల్యే



**ముధోల్:01జూలై(తెలంగాణ సేన న్యూస్) :** ముధోల్ మం డలంలోని బోరి గాం గ్రామంలో జిల్లా పరిషత్ పాఠశాలలో సాం ఘిక శాస్త్రం ఉపాధ్యాయులుగా పనిచేసిన కానం రాజేశ్వర్ ఇటీవల పదవి విరమణ పొందారు. దీంతో మంగళ వారం తన స్వగృ హంలో కానం రాజేశ్వర్ ను మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డిశాలువా తో ఘనంగా సన్మానిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాజేశ్వర్ ఉపా ధ్యాయ వృత్తిలో చేసిన సేవ లను కొనియాడారు. ఈ కా ర్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బాశెట్టి రాజన్న,తా నూ రు మండలం ఎల్వీ మాజీ స ర్పంచ్ శ్రీ పాల్ రెడ్డి, ముధోల్ మాజీ ఎంపీటీసీ పోతన్నయాద వ్ తోపాటు తదితరులున్నారు

## బడుగుల ఆత్మగౌరవం నిలబెట్టేలా ఇందిరమ్మ ఇండ్లు

### కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి

ఆదిలాబాద్ జిల్లా జులై 01 (తెలంగాణ సే న న్యూస్):- బడుగు బలహీనవర్గాల ఆత్మగౌరవం నిలబడే విధంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి అన్నారు.బోథ్ మండల పరిధిలోని ధన్నూర్ బి గ్రామంలో గ్రామపంచాయతీ కార్యదర్శి, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో కలిసి నూతన ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ చేసి లబ్ధిదారులకు ప్రొసిడింగ్ కాపీలను అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో జరిగిన పొరపాట్లు ఇక్కడ జరగకుండా లబ్ధిదారులు స్వేచ్ఛగా మధ్య దళారులు లేకుండా ప్రభుత్వం నుండి నేరుగా సహాయం పొందే విధంగా రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ ఛానల్ ద్వారా నిధులు అందజేస్తుందని, త్వరలోనే గిరిజనులకు ఐటీడీఏ ద్వారా ప్రత్యేక కోట కింద ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అవుతున్నాయని, మంత్రి సీతక్క చొరవతో రెండో విడతలో దన్నూర్ బి గ్రామానికి మరింత మేలు జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారుఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ .జిల్లా కార్యదర్శి ఎల్మ వినయ్ రెడ్డి, గ్రామపంచాయతీ కార్యదర్శి శిరీష, కారోబరి సతీష్, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటిన ఆలయ కమిటీ చైర్మన్ ఆర్మూర్ సంతోష్ రెడ్డి



**ముధోల్/జూలై 01/తెలంగాణ సేన న్యూస్ :** ముధోల్:మండలంలోని అష్టా గ్రామంలో ఇటీవల నిర్మించిన రామాలయంలో మంగళవారం ప్రాంగణం చుట్టూ ఆలయ కమిటీ చైర్మన్ ఆర్మూర్ సంతోష్ రెడ్డి మొక్కలు నాటారు.ఆలయ ప్రాంగణం పూల మొక్కలతో సుగంధంగా ఆహ్లాదకరమైన వాతావరణంలో ఉండేలా చర్యలు తీసుకుంటున్నారు. మొక్కలతోనే అన్ని జీవరాసులకు పరిశుభ్రమైన గాలి,వాతావరణం లభిస్తుందని అన్నారు.రామాలయ నిర్మాణంలో గ్రామస్తులు చూపిన ఐక్యతలో భాగంగా ప్రతి ఒక్కరూ తమ వంతు కర్తవ్యంగా మొక్కలు నాటాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు రావుల శ్రీనివాస్,గ్రామస్తులు సాయిలు, భోజన్న,గంగాధర్, మినాజ్ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ నివేదిత సాయి చంద్రకు ఘన సన్మానం



**తెలంగాణసేన :** డాక్టర్స్ డే సందర్భంగా గజ్వేల్ లో సీనియర్ డాక్టర్ పెంటాచారి ఆధ్వర్యంలో హైదరాబాద్ కిమ్స్ సన్ షైన్ హాస్పిటల్ న్యూరో ఫిజిషియన్ డాక్టర్ నివేదిత సాయి చంద్రను శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ పెంటా చారి మాట్లాడుతూ గజ్వేల్ ప్రాంతంలో డాక్టర్ నివేదిత న్యూరో వైద్యురాలుగా సేవలందిస్తూ మంచి గుర్తింపు తెచ్చుకున్నారని వారికి డాక్టర్స్ డే సందర్భంగా సన్మానం చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కిమ్స్ సన్ షైన్ సిబ్బంది, అసిస్టెంట్ మేనేజర్ సందీప్, ల్యాబ్ రమేష్, హాస్పిటల్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్యం పై ప్రత్యేక దృష్టి

### పంచాయతీ కార్యదర్శి అన్వర్ అలీ.

**ముధోల్, జూలై 01(తెలంగాణ సేన న్యూస్. ):** ముధోల్ :మండల కేంద్రమైన ముధోల్ లోని వివిధ వార్డుల్లో పారిశుద్ధ్య పనులను ముమ్మరంగా చేపట్టారు. మురికి కాలువలను శుభ్రం చేసి ఎప్పటికప్పుడు తీసిన మట్టిని తొలగించే వనులు చేపడుతున్నారు. అదేవిధంగా చెత్తాచెదారాన్ని ఇంటింటా తిరుగుతూ సేకరించి వాహనంలో తరలిస్తున్నారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి అన్వర్ అలీ మాట్లాడుతు ప్రజలు తమ వంతు బాధ్యతగా గ్రామపంచాయతీ సిబ్బందికి సహకరించాలని కోరారు. చెత్తను మురుగు కాలువల్లో వేయకుండా చెత్త బండిలోనే వేయాలన్నారు. ప్రజల సహకారంతో పారిశుద్ధ్య పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయడానికి తమ వంతుగా కృషి చేస్తామన్నారు. ఇప్పటికే వార్డుల వారీగా మురుగు కాలువలను శుభ్రం చేసే పనులు చేపట్టడం జరిగిందని వెల్లడించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య పనులు చేపట్టడం జరుగుతుందన్నారు.

## ఫార్మర్ ఐడి రిజిస్ట్రేషన్ చేసుకొని వారు చేసుకోవాలి




**తెలంగాణ సేన హుజురాబాద్ ప్రతినిధి జూలై 01:** బీహుజురాబాద్ ,కాట్రపల్లి శివార్లలో పట్టా పాస్ బుక్కులు కలిగి ఉన్న హుజురాబాద్, రంగాపూర్, రాంపూర్, పెద్దపాపయ్యపల్లి, దమ్మక్కపేట,ఇప్పల్ నర్సింగాపూర్, కాట్రపల్లి గ్రామాల ప్రజా ప్రతినిధులకు,రైతు సోదరులకు ఫార్మర్ రిజిస్ట్రీ లో ఇంకా తమ వివరాలు నమోదు చేసుకోని రైతులకు అంతకుముందు పీఎం కిసాన్ పెట్టుబడి సాయం లబ్ది అందినప్పటికీ తదుపరి విడత నుండి పీఎం కిసాన్ పెట్టుబడి సాయం లబ్ధి అందదు. కావున భూమి పాసుబుక్కు కలిగి ఉన్న ప్రతి ఒక్కరూ(పీఎం కిసాన్ లబ్ధి పొందిన వారు/ పొందని వారు) ఫార్మర్ రిజిస్ట్రీలో నమోదు చేసుకోవాలి అని, ఫార్మర్ రిజిస్ట్రీ కొరకు 1.ఆధార్ కార్డు,2.పట్టా పాస్ బుక్కు, 3.ఆధార్ కార్డుకు అనుసంధానం చేసుకున్న ఫోన్,తీసుకొని రైతు వేదిక హుజురాబాద్ కే.సి క్యాంపు నందు సంప్రదించాలని ఏఈఓ అఖిల్ అన్నారు.

# బిఆర్ఎస్ నాయకుని ఇల్లు కూలగొట్టిన మున్సిపల్ అధికారులు...



**చండూరు, తెలంగాణ సేన:** చండూర్ మున్సిపాలిటీ పరిధిలో నూతనంగా నిర్మాణం చేపడుతున్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు, మాజీ ఎంపీపీ తోకల వెంకన్న ఇంటిని మంగళవారం మున్సిపల్ అధికారులు బుల్డోజర్ సహాయంతో కూలగొట్టారు. ఎటువంటి సమాచారం ఇయ్యకుండా పోలీసు బలగాలను దించి అప్పటికప్పుడు కూలగొట్టడంతో అధికారుల చర్యపై పలు అనుమానాలకు తావిస్తోందనీ స్థానికులు చర్చించుకుంటున్నారు.

నాపై ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి కక్ష కట్టారు : చండూరు మాజీ ఎంపీపీ తోకల వెంకన్న..

మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి తనపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నట్లు చండూరు మాజీ ఎంపీపీ తోకల వెంకన్న అన్నారు. చండూరు మండల కేంద్రంలో వెంకన్నకు చెందిన భవన సముదాయాన్ని మున్సిపల్ అధికారులు మంగళవారం కూల్చివేశారు. దీనిపై ఆయన మీడియా మాట్లాడారు. తాను బీసీ నాయకుడి కాబట్టే తన ఎదుగుదలను ఓర్వలేక ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి కక్ష గట్టి తన భవనాన్ని కూల్చి వేసినట్లు తెలిపారు. తాను లేని సమయం చూసి మున్సిపల్ అధికారులు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా అక్రమంగా భవనాన్ని కూల్చివేసినట్లు చెప్పారు.

**ఎమ్మెల్యే సామాజిక వర్గ వ్యక్తి భవనంపై చర్యలేవి..?**

రోడ్డును ఒక్కో వైపు 40 ఫీట్లకు అధికారులు నిర్ణయించగా తాను 43 ఫీట్ల దూరంలో భవనాన్ని నిర్మించానని, అయినప్పటికి అధికారులు కూల్చి వేయడం నిబంధనలకు విరుద్ధం అన్నారు. చండూరులో నిర్మిస్తున్న రోడ్డు పూర్తిగా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్నారని, బస్టాండ్ దగ్గర ఒక విధంగా, ఇక్కడ మరో విధంగా, అంగడిపేట రోడ్‌లో ఇంకో విధంగా వారి ఇష్టారీతిగా విస్తరణ పనులు చేస్తున్నట్లు చెప్పారు. అంతట ఒకేలాగా నిర్మించాలని డిమాండ్ చేశారు. కాగా తన పక్కనే ఎమ్మెల్యే సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి గృహ నిర్మాణానికి అనుమతులు తెచ్చుకుని అక్రమంగా వ్యాపార సముదాయం నిర్మిస్తుంటే ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ఆయన ప్రశ్నించారు.

**కమీషన్ ఇస్తే రోడ్డు వెడల్పులో మార్పు**



అధికార పార్టీ నాయకులకు ఒక్కొక్కరు ఒక్కొక్క విధంగా కమీషన్లు ఇస్తే అక్కడ తక్కువ వెడల్పులో రోడ్డు నిర్మిస్తూ అక్రమాలకు పాల్పడుతున్నారని ఆయన ఆరోపించారు. చండూరులో ఎక్కడా లేని విధంగా రాజకీయాలు జరుగుతున్నాయని, బీఆర్ఎస్ పదేళ్ల కాలంలో ఇలాంటి కక్ష సాధింపులు చర్యలకు తాము దిగితే వాళ్ల నాయకులు ఇక్కడ తిరిగేవారు కాదన్నారు. ఇలాంటి సంస్కృతి వారు మొదలుపెట్టారని, భవిష్యత్‌లో దీనికి తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. తనకు జరిగిన అన్యాయన్ని ప్రజలు గమనిస్తున్నారని న్యాయం కోసం కోర్టును ఆశ్రయించనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

**బిఆర్ఎస్ నాయకులే టార్గెట్....**

మునుగోడు నియోజకవర్గంలో బిఆర్ఎస్ నాయకులే టార్గెట్గా అధికార పార్టీ శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వివరిస్తున్నారని పలువురు ఆందోళన చెందుతున్నారు. అందుకు నిదర్శనమే మాజీ ఎంపీపీ తోకల వెంకన్న నిర్మించుకుంటున్న ఇంటిని కూలగొట్టించారని ఇది సమంజసం అయినది కాదని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో కూడా స్థానిక మున్సిపల్ తాజా మాజీ కౌన్సిలర్ ను కూడా తన హామీలను గుర్తు చేస్తూ ప్రశ్నిస్తున్నారన్న అక్కసుతో అక్రమంగా అరెస్టు చేయించి కేసులు పెట్టించిన సంగతి తెలిసిందేనని, రాజకీయాల్లో అధికారం శాశ్వతం కాదని, ప్రజలు అవకాశం ఇచ్చింది అభివృద్ధి చేయడానికి కానీ వ్యక్తిగత కక్షలతో ఇతర పార్టీ నాయకులపై కక్షపూరిత రాజకీయాలు చేయకూడదని పార్టీలకతీతంగా స్థానిక ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇంతకాలం చండూరులో కేవలం ఎన్నికల కోసమే రాజకీయాలు చేశారు కానీ తర్వాత సోదర భావంతో అందరూ కలిసిమెలిసి ఉండేవారని ఏ పార్టీ అధికారంలో ఉన్న ఇక్కడ ఎవరు శాసనసభ్యులుగా ఉన్న ఇటువంటి ఆగడాలు చేయలేదని పలువురు అభిప్రాయపడుతున్నారు. గతంలో ఎన్నడూ లేని నూతన రాజకీయ విధానాలను మునుగోడు నియోజకవర్గ ప్రజలు నేడు చూస్తున్నారని, ఇది ఎటువైపు దారితీస్తుందోనని, ఇది ఇలానే కొనసాగితే ఈ ప్రాంత ప్రజలకే తీవ్ర నష్టమని ఇప్పటికైనా అందరూ పురాణాల్లోచన చేయాలని ఈ ప్రాంత వాసులు కోరుతున్నారు.

# రాజాసింగ్ కొత్త పార్టీ దిశగా అడుగులు:!!?

### తెలంగాణ రాజకీయాల్లో మరో భూకంపం

### వెంకగారి భూమయ్య సీనియర్ జర్నలిస్ట్ విశ్లేషణ 9848559863

**నిర్మల్/జూలై 01/తెలంగాణ సేన న్యూస్. :** గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ భారతీయ జనతా పార్టీ (బీజేపీ)కి రాజీనామా చేయడం, హిందుత్వవాద ఎజెండాతో కొత్త పార్టీని స్థాపించేందుకు మొగ్గు చూపుతున్నారనే వార్తలు తెలంగాణ రాజకీయాల్లో తీవ్ర సంచలనం సృష్టిస్తున్నాయి. ఈ పరిణామం బీజేపీకి, ముఖ్యంగా దాని హిందుత్వ సిద్ధాంతానికి ఊహించని సవాల్‌గా పరిణమించింది. రాజాసింగ్ తీసుకున్న ఈ నిర్ణయం తెలంగాణలో రాజకీయ సమీకరణాలను సమూలంగా మార్చేస్తుందనే విశ్లేషణలు వెలువడుతున్నాయి.

**హిందుత్వ నినాదంతో కొత్త పార్టీ: శివసేన నమూనాలో రాజాసింగ్?**

రాజాసింగ్ తన రాజీనామాకు గల కారణాలపై పూర్తి స్పష్టత ఇవ్వకపోయినా, ఆయన "హిందుత్వవాదమే తన నినాదం" అని ప్రకటించడం కీలక పరిణామం. ఇది కేవలం వ్యక్తిగత అభ్యంతరాల పర్యవసానం కాదని, ఒక నిర్దిష్ట సిద్ధాంత ప్రాతిపదికన తీసుకున్న వ్యూహాత్మక అడుగు అని స్పష్టమవుతోంది. మహారాష్ట్రలో శివసేన పార్టీ హిందుత్వ ఎజెండాతో ఎలా బలోపేతమైందో, అదే తరహాలో తెలంగాణలో కూడా హిందూ సమాజం కోసం తాను ప్రాణాలైనా అర్పిస్తానని ప్రజల్లోకి వెళ్లేందుకు రాజాసింగ్ సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. ఈ నినాదంతో ఆయన ప్రజల్లోకి వెళితే, బీజేపీ పరిస్థితి గందరగోళంలో పడటం ఖాయం. బీజేపీ అధిష్టానం బుజ్జగించినా, తన రాజీనామా పత్రాన్ని వెనక్కి తీసుకోవడానికి రాజాసింగ్ నిరాకరించడం ఆయన దృఢ సంకల్పాన్ని, తన నిర్ణయంపై ఉన్న విశ్వాసాన్ని చాటి చెబుతోంది. అయితే, కొత్త పార్టీ ఏర్పాటు, దానికి లభించే మద్దతుపై ఆయన కూడా కొంత ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఆయన తన ముఖ్య కార్యకర్తలతో సమావేశమై భవిష్యత్ కార్యాచరణపై విస్తృతంగా చర్చిస్తున్నట్లు సమాచారం.

రాజాసింగ్‌కు ఉన్న ప్రజాదరణ: బీజేపీకి కంటి మీద కునుకు లేకుండా చేసే అవకాశాలు.!!

రాజాసింగ్‌కు తెలంగాణలో, ముఖ్యంగా హిందుత్వ అనుకూలురలో ఉన్న ప్రజాదరణ అపారమైనది. బీజేపీలోని ఏ ఇతర నాయకుడికీ ఆయనకు ఉన్నంత ఫాలోయింగ్ లేదని సోషల్ మీడియాలో, స్థానిక సర్కిల్స్‌లో విస్తృతంగా చర్చ జరుగుతోంది. 'రాజాసింగ్ ఫాలోవర్స్' అనే పదం బీజేపీలో ఒక ప్రత్యేక వర్గంగా మారిందంటే ఆయనకు ఉన్న బలం అర్థం చేసుకోవచ్చు. ఒకవేళ ఆయన హిందుత్వ పార్టీని ఏర్పాటు చేస్తే, ఆయనకున్న ప్రజా బలం పూర్తిస్థాయిలో మద్దతు ఇవ్వడం ఖాయం. ఇది బీజేపీకి పెద్ద ఎదురుదెబ్బగా మారే అవకాశం ఉంది. ఎందుకంటే, రాజాసింగ్‌ను చాలామంది 'హిందూవాద కరిష్మా' ఉన్న వ్యక్తిగా చూస్తారు.

తెలంగాణలో, ముఖ్యంగా హైదరాబాద్‌లో, రాజాసింగ్ అంటే హిందుత్వవాదం, హిందుత్వవాదం అంటే రాజాసింగ్ అనే భావన బలంగా ఉంది. బీజేపీ రాజాసింగ్‌ను దూరం పెట్టడం వల్ల, 'బీజేపీ హిందూవాద పార్టీ కాదు' అనే అపవాదు మూటకట్టుకునే ప్రమాదం లేకపోలేదు. ఇది బీజేపీకి దాని కోర్ ఓటు బ్యాంకును, ముఖ్యంగా హిందుత్వ సిద్ధాంతాన్ని బలంగా నమ్మే వర్గాలను కోల్పోయేలా చేస్తుంది. ఇప్పటికే తెలంగాణలో బీజేపీ తన పునాదులను పటిష్టం చేసుకోవడానికి కృషి చేస్తున్న తరుణంలో, రాజాసింగ్ లాంటి కీలక నాయకుడిని కోల్పోవడం ఆ పార్టీకి తీరని లోటు.

బీజేపీ అంతర్గత విభేదాలు: అగ్నికి ఆజ్యం పోసిన రాజీనామా!!

రాజాసింగ్ వ్యవహారంతో పాటు, బీజేపీలో ఇప్పటికే అంతర్గత విభేదాలు తారస్థాయికి చేరుకున్నాయి. రాష్ట్ర ఎన్నికలలో పోటీ చేయకుండా కొంతమందికి అవకాశం ఇవ్వకుండా అధిష్టానం వ్యవహరించడంపై అసంతృప్తి నెలకొంది. బీజేపీ పార్టీ 'నియంతలా వ్యవహరిస్తూ ప్రజాస్వామ్య వ్యవస్థను దెబ్బతీస్తోందనే' విమర్శలు కూడా వినిపిస్తున్నాయి. ధర్మపురి అరవింద్ లాంటి నాయకులు కూడా పార్టీ కార్యక్రమాలకు హాజరుకాను అని సోషల్ మీడియాలో పోస్ట్ చేయడం ఈ అంతర్గత కలహాలకు నిదర్శనం. గతంలో అమిత్ షా హైదరాబాద్ పర్యటనకు ధర్మపురి అరవింద్ దూరంగా ఉండటం, 'ఎక్స్'లో (గతంలో ట్విట్టర్) అసంతృప్తి వ్యక్తం చేయడం ఈ విభేదాల తీవ్రతను సూచిస్తుంది.

ఇలాంటి పరిస్థితులు కొనసాగితే, రాజాసింగ్ పార్టీ పెడితే ఎవరు ఏ వైపు వెళ్తారనేది ఒక పెద్ద ప్రశ్నగా మారింది. బీజేపీలోని అసంతృప్త వర్గాలు, ముఖ్యంగా హిందుత్వ అజెండాకు కట్టుబడిన నాయకులు, కార్యకర్తలు రాజాసింగ్ పార్టీ వైపు మొగ్గు చూపే అవకాశం కూడా లేకపోలేదు. ఇది బీజేపీకి మరింత నష్టం కలిగించవచ్చు. బీజేపీ రాష్ట్ర నాయకత్వంపై అధిష్టానం కఠినంగా వ్యవహరిస్తుందనే ప్రచారం కూడా కార్యకర్తల్లో గందరగోళానికి దారితీస్తోంది.

బీజేపీ అధిష్టానం ముందున్న సవాళ్లు, భవిష్యత్ కార్యాచరణ!!

ఈ క్లిష్టమైన పరిస్థితులలో బీజేపీ అధిష్టానం ఏ నిర్ణయం తీసుకుంటుందో చూడాలి. రాజాసింగ్‌ను బుజ్జగించి తిరిగి పార్టీలోకి తీసుకుంటుందా, లేక వదిలేస్తుందా అనేది వేచి చూడాలి. ఈ నిర్ణయం తెలంగాణలో బీజేపీ భవిష్యత్తును, దాని హిందుత్వ ముద్రను గణనీయంగా ప్రభావితం చేస్తుంది. రాజాసింగ్ కొత్త పార్టీని ఏర్పాటు చేస్తే, తెలంగాణ రాజకీయాల్లో కొత్త సమీకరణాలు ఏర్పడతాయి. ఇప్పటికే అధికారంలో ఉన్న కాంగ్రెస్, ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్‌లకు తోడు, రాజాసింగ్ పార్టీ ఒక కొత్త కోణాన్ని తీసుకురావచ్చు. ఇది త్రిముఖ పోటీని నాలుగు ముఖాల పోటీగా మార్చవచ్చు.

బీజేపీ తన సంప్రదాయ హిందుత్వ ఓటు బ్యాంకును కాపాడుకోవాలంటే, రాజాసింగ్ లాంటి బలమైన నాయకుడిని దూరం చేసుకోకుండా జాగ్రత్త పడాలి. లేనిపక్షంలో, బీజేపీకి తీరని నష్టం వాటిల్లే అవకాశం ఉంది. అధిష్టానం రాజాసింగ్‌ను బుజ్జగించి, ఆయనకు తగిన ప్రాధాన్యత ఇచ్చి, పార్టీలో కొనసాగేలా ఒప్పించగలిగితేనే బీజేపీ తన హిందుత్వ ఎజెండాను తెలంగాణలో బలంగా ముందుకు తీసుకెళ్లగలదు. లేదంటే, రాజాసింగ్ రూపంలో బీజేపీ తనకే తెలియకుండా ఒక శక్తివంతమైన ప్రత్యర్థిని సృష్టించినట్లవుతుంది. ఈ పరిణామాలు తెలంగాణలో రాబోయే ఎన్నికల ఫలితాలపై కూడా ప్రభావం చూపే అవకాశం ఉంది. రాజాసింగ్ నిర్ణయం, బీజేపీ ప్రతిస్పందన రాబోయే రోజుల్లో రాష్ట్ర రాజకీయాలను మరింత ఆసక్తికరంగా మార్చనున్నాయి.

## అందుబాటులో ఉంటూ సమస్యలను పరిష్కరించాలి

### యాదగిరిగుట్ట మునిసిపాలిటీ వార్డు అధికారులు సిబ్బంది సమీక్షా సమావేశంలో

### స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు




**భువనగిరి ప్రతినిధి, తెలంగాణ సేన న్యూస్ ,జూలై 1.** అధికారులు సిబ్బంది అందుబాటులో ఉంటూ ,వార్డు సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని స్థానిక సంస్థల అదనప కలెక్టర్ భాస్కరరావు ఆదేశించారు.మంగళవారం యాదగిరిగుట్ట మునిసిపాలిటీ లో 100 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా వార్డు అధికారులు సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. సందర్భంగా మాట్లాడుతూ,ప్రతి రోజు వార్డులలో పర్యటించి ప్రజల సమస్యలు ఎప్పటికపుడు పరిష్కరించాలని సూచించారు. కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటారు.బిల్ కలెక్టర్ , వార్డు ఆఫీసర్స్ సమన్వయం చేసుకుంటూ నీటి సమస్య, లైట్స్, చెత్త ట్రాక్టర్ 2 రోజులకు ఒకసారి వచ్చే విధముగా చూడాలి సూచించారు. వర్షా కాలం మొదలవుతున్నందున సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వార్డులలో మురుగు నీరు నిల్వ ఉన్న దగ్గర ఆయిల్స్ బాల్స్ ను ఉపయోగించి శుభ్రత పాటించాలన్నారు. సిబ్బంది యొక్క హాజరు రిజిస్టర్ తప్పక నిర్వహించాలన్నారు. వార్డులో ఆర్.పి లు తిరుగుతూ ప్రభుత్వ పథకాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.ఇందిరమ్మ ఇండ్ల పథకానికి సంబంధించి లబ్ధిదారుల ఇండ్ల నిర్మాణపు పనులు త్వరగా పూర్తి చేసేలా సహకరించాలన్నారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ కమీషనర్ లింగ స్వామి ,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## సకల సదుపాయాలతో ప్రాజెక్ట్ భూ నిర్వాసితుల కాలనీ

### త్వరగా నిర్మాణ పనులు పూర్తి చేయాలి

### ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి



**భువనగిరి ప్రతినిధి, తెలంగాణ సేన న్యూస్ ,జూలై 1.:** బస్వాపురం రిజర్వాయర్ భూ నిర్వాసితుల కాలనీకి ,సకల సదుపాయాలు కల్పించాలని , ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళ వారం ప్రాజెక్టు ముంపుకు గురైన బి ఎన్ తిమ్మాపురం గ్రామస్తుల కు, పట్టణ పరిధిలోని హుసేనాబాద్ లో కేటాయించిన కాలనీని కలెక్టర్ హనుమంతరావు తో పరిశీలించారు. ఆధునిక సౌకర్యాలతో కూడిన సదుపాయాలపై సంబంధిత అధికారులతో చర్చించారు. భూ నిర్వాసితుల కోరిక మేరకు కొత్త రోడ్డు సదుపాయం కల్పించడం జరుగుతుందని హామీ ఇచ్చారు. ఇండ్లు నిర్మించు కునేందుకు గ్రామస్థులతో మాట్లాడి త్వరితగతిన నిర్మాణ పనులు పూర్తి చేసుకోవాలని , కాలనీలో మంచి నీటి, రోడ్డు, డ్రైనేజీ వంటి సదుపాయాలను పూర్తి చేయాలని సంబంధిత అధికార యంత్రాంగానికి సూచనలు చేశారు. కార్యక్రమం లో రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరా రెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ అవేస్ ఛీ, పీసీసీ ప్రధాన కార్యదర్శి తంగేళ్లపల్లి రవికుమార్, మాజీ కౌన్సిలర్ లు కుక్క నువ్వ సోమయ్య, బాల్ రాజ్ , తాడూరి నరసింహ ,మాజీ ఎంపీపీ తోటకూరి వెంకటేష్ యాదవ్, రెవిన్యూ డివిజనల్ అధికారి కృష్ణారెడ్డి సంబంధిత శాఖల అధికార యంత్రాంగం భూ నిర్వాసితులు పాల్గొన్నారు.

## లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తే చట్టరీత్యా కఠిన చర్యలు

### నిబంధనలు అతిక్రమించిన వారిపై కేసులు నమోదు జరిమానా

### జిల్లా అప్రోప్రియేట్ అథారిటీ కమిటీ పి సి పి ఎన్ డి టి చట్టం సమీక్ష సమావేశం

### కలెక్టర్ హనుమంత రావు




**భువనగిరి ప్రతినిధి, తెలంగాణ సేన న్యూస్, జూలై 1.** : లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తే చట్టరీత్యా కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ హనుమంతరావు హెచ్చరించారు.మంగళవారం కలెక్టరేట్ లో జిల్లా అప్రోప్రీయేట్ అథారిటీ కమిటీ, పిసిపి ఎన్డిటి చట్టము సమీక్ష సమావేశం నిర్వహించారు.నిబంధనలు అతిక్రమిస్తే కేసులు నమోదు చేసి జరిమానా విధిస్తామన్నారుద. గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షల 1994 పిసి , పి ఎన్ డి టి అమల్లోకి వచ్చింది అని పేర్కొన్నారు. జిల్లాలో ఉన్న అన్ని స్కానింగ్ కేంద్రాలు విధిగా నిర్దేశించిన రూల్స్ ప్రకారము నిర్వహించాలని తెలిపారు. ప్రభుత్వ నిబంధనలు కు విరుద్ధంగా స్కానింగ్ సెంటర్ లు పరీక్షలు నిర్వహిస్తే , రిజిస్ట్రేషన్ రద్దు చేయడం జరుగుతుందన్నారు. చట్ట ప్రకారం డాక్టర్ లు సిబ్బంది, నిర్వాహకులు ప్రత్యక్షంగా, పరోక్షంగా చేసిన మొదటి తప్పుకు రూ.10 వేలు జరిమానా, మూడు స%శీ%వంత్సరాలు జైలు శిక్ష విధించ బడుతుందన్నారు. రెండవ సారి తిరిగి తప్పు చేస్తే ఐదు సంవత్సరాలు జైలు శిక్ష రూ.50 వేలు జరిమానా విధించబడుతుంది. లింగ నిర్ధారణ పరీక్షల నిషేధ చట్టము నిబంధనలు ఉల్లంఘించిన స్కానింగ్ సెంటర్ల పై తీసుకోనున్న చర్యలపై, అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు.. లింగ నిర్ధారణ ఫిర్యాదుల కోసం టోల్ ఫ్రీ నెంబర్ 8074261809 గల గోడ పత్రిక ను ఆవిష్కరించారు. అనంతరం డాక్టర్స్ డే సందర్భంగా కేక్ కట్ చేస్తూ వైద్యుల అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సమీక్షా సమావేశంలో స్థానిక సంస్థ ల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు,అడిషనల్ డి సి పి లక్ష్మి నారాయణ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ మనోహర్, సంబంధిత అధికారులు అధికార యంత్రాంగం పాల్గొన్నారు.

## లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా భూక్య సంతోష్ నాయక్

### తండా వాసులను చైతన్య పరిచి అభ్యున్నతి హక్కుల కోసం పోరాడుతా



**భువనగిరి ప్రతినిధి ,తెలంగాణ సేన న్యూస్ , జూలై 1 :** తండా వాసుల ను చైతన్య పరిచి హక్కుల సాధన కోసం నిరంతరం పోరాటాలు చేస్తానని, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ భూక్య సంతోష్ నాయక్ వెల్లడించారు. జాతీయ, రాష్ట్ర కమిటీ ల సమావేశంలో తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా తనను నియమించడం జరిగిందని ఒక ప్రకటనలో తెలిపారు. నాపై నమ్మకం ఉంచి రాష్ట్ర బాధ్యతలు అప్ప గించినందుకు జాతీయ, రాష్ట్ర కమిటీలకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. జిల్లాలోని తుర్కపల్లి మండలం సంగ్య తండాకు చెందిన భూక్య సంతోష్ నాయక్ జిల్లా లంబాడి హక్కుల పోరాట సమితి నాయకులు గా వారి అభ్యున్నతికి పాటు పడడంతో తన గుర్తింపు లభించింది అన్నారు .నూటికి నూరు శాతం అక్షరాస్యత తో అన్ని రంగాలలో గిరిజనులను ముందుకు తీసుకు వెళ్తానని సందర్భంగా వివరించారు.

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
తెలుగు దినపత్రిక
బుధవారం 02 -07 - 2025

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి డబ్బులు కు మహిళా సంఘాల ద్వారా రుణాలు

మేస్త్రీ లు నాణ్యత ప్రమాణాలు పాటించాలి

పూర్తయిన తర్వాత సోమవారం మీ ఖాతాలో డబ్బులు జమ

రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి



**భువనగిరి ప్రతినిధి ,తెలంగాణ సేన న్యూస్, జూలై 1.:** ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించిన మెటీరియల్ తెచ్చుకోవడానికి డబ్బులు లేకపోతే, మహిళా సంఘాల ద్వారా రుణాలు పొందాలని ప్రభుత్వం జమ చేసిన తదుపరి తిరిగి చెల్లించాలని అదనపు కలెక్టర్ వీరారెడ్డి సూచించారు. మంగళవారం ఆలేరు మండలం మందనపల్లి లో నిర్మాణంలో ఉన్న ఇండ్ల పనులను పరిశీలించారు.పనులు శరవేగంగా నాణ్యత ప్రమాణాలతో పూర్తి చేయాలి అన్నారు. సందర్భంగా మాట్లాడుతూ.పురోగతిలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల పనులు త్వరితగతిన పూర్తి చేసి . ప్రభుత్వం ఇచ్చిన నిర్ణిత సమయంలో లబ్ధిదారులు ఇండ్లు నిర్మించుకోవాలి అన్నారు.ఇండ్ల కట్టుకోవడానికి ఇసుక కొరత లేకుండా లబ్ధిదారులకు సరఫరా అయ్యే విధంగా చూడాలని సంబంధిత అధికారులను కోరారు.మేస్త్రీ తో మాట్లాడి నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ ఇళ్ల నిర్మాణం పూర్తి చేయాలన్నారు.ఎంత తొందరగా పూర్తి చేసుకుంటుంటే ప్రభుత్వం ప్రతి సోమవారం మీ ఖాతాలో ఇందిరమ్మ ఇండ్ల డబ్బులు జమ చేస్తుందన్నారు. అనంతరం మందనపల్లి లో ఉన్న రేషన్ దుకాణాన్ని అదనపు కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ జూన్, జూలై, ఆగస్టు మాసాలకు లబ్ధిదారులకు బియ్యం సరఫరా అయిపోయిందా లేదా అని అడిగి తెలుసుకున్నారు. రేషన్ దుకాణంలో ఉన్న బియ్యం బస్తాల స్టాక్ ను పరిశీలించారు. అదనపు కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు ఉన్నారు.

# ఆసుపత్రులలో నాణ్యమైన వైద్య సేవలు అందించాలి

రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ జస్టిస్ షమీం అక్తర్

చౌటుప్పల్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను సందర్శన

అందుబాటు లో మందులు వైద్య సిబ్బంది ఉండాలి

నిర్మాణంలో ఉన్న ఆసుపత్రి పనులు వేగంగా పూర్తి చేయాలి



**భువనగిరి ప్రతినిధి, తెలంగాణ సేన న్యూస్ ,జూలై 1.:** పేదలు వివిధ అనారోగ్యాల తో ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగులకు నాణ్యమైన వైద్యం సేవలు అందించాలని , రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ చైర్మన్ జస్టిస్ షమీమ్ అక్తర్ సూచించారు. మంగళవారం చౌటుప్పల్ డివిజన్ కేంద్రంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను సందర్శించారు . హాస్పిటల్ లోని మెడికల్, క్యాజువాలిటీ, ఐసీయు, మెడికల్ కేర్, , జనరల్ సర్జికల్ వార్డు, మెడికల్ స్టోర్, డయాలసిస్, ఏక్స్ రే తదితర వార్డులను సందర్శించి చికిత్స పొందుతున్న ఇన్ పేషెంట్, అవుట్ పేషెంట్ లతో మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. జాతీయ రహదారి కి ఉన్న ఆసుపత్రి లో కావలసిన అన్ని రకాల మందులు సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి అని, నిర్మాణంలో ఉన్న ప్రభుత్వ హస్పటల్ పనులు, స్థితి గతులను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. హాస్పటల్ ను పరిశీలించిన తర్వాత సంతృప్తి వ్యక్తం చేశారు. హాస్పిటల్ నిర్వహణ తీరు మంచిగా ఉందని అన్నారు .నిర్మాణ పనులను వేగంగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్ తో మాట్లడారు. , కమిషనర్ కు నిర్మాణ పనులు చివరి దశకు వచ్చాయని త్వరగా పనులు పూర్తి చేసి అందుబాటులోకి తీసుకువచ్చేందుకు పనులను వేగం చేసినట్లు కాంట్రాక్టర్ వివరించారు. సందర్భంగా వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మనోహర్, జిల్లా కేంద్ర ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ చిన్నా నాయక్, డిప్యూటీ డి.ఎం.హెచ్ .ఓ డాక్టర్ యశోద సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# గృహ అవసరాల మీటర్ లు మాత్రమే ఇవ్వాలి

వినియోగ దారుల సంఘం జిల్లా నాయకులు కొడారి వెంకటేష్







**భువనగిరి ప్రతినిధి, తెలంగాణ సేన న్యూస్ ,జూలై 1.** : ఇందిరమ్మ ఇండ్ల పథకం లబ్ధిదారులకు గృహ అవసరాల విద్యుత్తు మీటర్ లు ఇవ్వాలని జిల్లా వినియోగదారుల సంఘం అధ్యక్షుడు కొడారి వెంకటేష్ డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ వినియోగ దారులకు 200 యూనిట్ల ఉచితంగా విద్యుత్ అందిస్తుంటే ,మరోవైపు విద్యుత్ శాఖ అధికారులు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు కమర్షియల్ మీటర్ లు బిగించు కోవాలని చెప్పడం విడ్డూరంగా ఉంది అన్నారు. విషయమై విద్యుత్ శాఖ అధికారులు ఆలోచనలు విరమించుకోవాలని లేనిచో కలెక్టర్ కు లబ్ధిదారులు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు గృహ అవసరాల విద్యుత్తు డొమెస్టిక్ క్యాటగిరి వన్ కింద రెండు కి లో వాట్ల విద్యుత్తును ఇందిర ఇండ్ల నిర్మాణాలకు మంజూరు చేయాలని చేయాలని కోరారు.

# డాక్టర్ బాల ముత్యం కు ఘన సన్మానం చేసిన కాంగ్రెస్ నాయకులు



**తెలంగాణ సేన :** జాతీయ వైద్య దినోత్సవం సందర్భంగా మంగళవారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం దిలాల్ పూర్ గ్రామ డాక్టర్ బాలముత్యం కు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించి డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ డాక్టర్ వృత్తిలో కొనసాగుతూ డాక్టర్ బాలముత్యం సమాజ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్న డాక్టర్ బాలముత్యం కు శాలువాతో సత్కరించి డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలపడం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చిట్కుల శివారెడ్డి, ఆంజనేయులు గౌడ్,ఎర్ల రాజశేఖర్ రెడ్డి, సుఖేందర్ రెడ్డి,మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# నాంపల్లి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి క్షేత్రంలో జిల్లా ఎస్పీ ప్రత్యేక పూజలు.....



**వేములవాడ,జూలై 01 (తెలంగాణ సేన ప్రతినిధి – అనీష్) :** జిల్లాలో ప్రసిద్ధి చెందిన నాంపెల్లి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయంను జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే మంగళవారం స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయం, వేములవాడలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయానికి అనుబంధంగా భావించబడుతుంది.ఈ పుణ్యక్షేత్రాన్ని సందర్శించేందుకు ప్రతి రోజు వేలాదిమంది భక్తులు వస్తుంటారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీతో పాటు పట్టణ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్ మరియు ఇతర పోలీస్ సిబ్బంది కూడా పాల్గొన్నారు. ఆలయ నిర్వాహకులు, ఆలయ ప్రధాన పూజారి ఎస్పీకి ఘన స్వాగతం పలికి స్వామి వారి ఆశీర్వచనం కల్పించారు. పూజా కార్యక్రమం అనంతరం స్వామివారి ఆశీస్సులు తీసుకుని,జిల్లా శాంతి భద్రతల కొరకు ప్రత్యేకంగా ప్రార్థించారు.

# ఎత్తిపోతల పథకానికి నిధుల కు కృషి చేసిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు



మండల అధ్యక్షులు కోరిపోతన్న.

**ముధోల్/జూలై 01/తెలంగాణ సేన న్యూస్. :** ముధోల్ :మండలంలోని బ్రహ్మాన్ గావ్ ఎత్తిపోతల పథకానికి మరమ్మతుల కోసం ప్రభుత్వం 5కోట్ల 88 లక్షల రూపాయల నిధులను ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ మంజూరు చేసిందని ముధోల్ మండల బీజేపీ అధ్యక్షుడు కోరిపోతన్న మంగళవారం రాత్రి ఒక్క ప్రకటనలో తెలిపారు. కోట్లాది రూపాయలతో అప్పట్లో ఎత్తిపోతల పథకాన్ని నిర్మించినప్పటికి, గత పది సంవత్సరాల్లో అప్పటి ఎమ్మెల్యే విఠల్ రెడ్డి నిర్లక్ష్యం మూలంగా రైతంగానికి చుక్క సాగు నీరు అందలేదని ఆయన ఆరోపించారు. గతంలో లిఫ్ట్ ఇరిగేషన్ కు సంబంధించిన పరికరాలు చోరీకి గురైన పట్టించుకోకపోవడం తో ప్రభుత్వ ధనం వృధా అయ్యిందన్నారు. గత ఎన్నికల్లో ఎమ్మెల్యే రామారావు పటేల్ గెలుపొందడంతో సాగునీటికీ పెద్దపీటవేశారన్నారు. లిఫ్ట్ ఇరిగేషన్ మరమ్మతులకు నిధుల మంజూరు చేయాలని ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ అసెంబ్లీ లో గళం విప్పడంతో ప్రభుత్వం స్పందించి ఐదు కోట్ల 88 లక్షల రూపాయల నిధులను మంజూరు చేసిందన్నారు. రైతుల అభివృద్ధికి ఎమ్మెల్యే నిరంతరం కృషి చేస్తారని ఆయన తెలిపారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి సహకరించండి

సిమెంట్ స్టీల్ ఇసుక గ్రానైట్ తాపీ మేస్త్రీ లు పేద ప్రజల స్థితిగతులను అర్థం చేసుకోవాలి

సానుకూలంగా స్పందించిన నిర్మాణ సామాగ్రి పంపిణీ వ్యాపారులు

రెవెన్యూ డివిజనల్ అధికారి కృష్ణారెడ్డి



**భువనగిరి ప్రతినిధి, తెలంగాణ సేన న్యూస్ ,జూలై 1. :** ప్రతిష్టాత్మకంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కు సహకరించాలని రెవెన్యూ డివిజనల్ అధికారి కృష్ణారెడ్డి సూచించారు. మంగళవారం ఆర్డీవో కార్యాలయంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం సంబంధించి పనులు అవసరాలపై సిమెంట్ స్టీల్ షాప్ లో యజమాన్యాలతో ఇటుకల గ్రానైట్ తాపీ మేస్త్రి లతో సమీక్ష నిర్వహించారు.

ఆర్డీవో మాట్లాడుతూ పేద ప్రజల సొంతింటి కలలు నిజం చేయడం కోసం డివిజన్ ప్రాంతంలోని భువనగిరి మండలంలో 743 , పట్టణం 580 ఇండ్లను మంజూరు చేసినట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లను 100 శాతం పూర్తి చేయడం కోసం నిర్మాణానికి కావలసిన సామాగ్రి అమ్మే వారు మేస్త్రీల తో, లబ్ధిదారులతో సమావేశం ఏర్పాటు చేసి పేద ప్రజలు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకుంటున్న తరుణంలో మీ అందరి సహాయ సహకారాలు ఉండాలని, అధిక ధరలు పెంచి లబ్ధిదారులను ఆర్థిక భారం మోపడం చేయకూడదని హితవు చేశారు. గతంలో ఇందిరమ్మ ఇల్లు ప్రారంభం కాక ముందుకు ఇసుక ఒక్క టన్నుకు,రూ. 1300 ఉంటే ఇప్పుడు , రూ.1800 వరకు పెంచడం, గతంలో ఒక్క ఇటుక ధర ,రూ .6 ఉంటే ఇప్పుడు, రూ .10 వరకు పెంచడం, గ్రానైట్ రాయి ఒక ట్రాక్టర్ కు, రూ .4000 ఉంటే ఇప్పుడు, రూ .6000 కు పెంచడం, గతంలో సిమెంట్ ఒక్క బస్తా ధర రూ.280 ఇప్పుడు రూ. 310 పెంచడం స్టీల్ గత ధరల కంటే ఎక్కువ ధరలు పెంచినందుకు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులపై పెను భారం కావడంతో లబ్ధిదారులు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులకు గురి కావడం జరుగుతుంది అని వివరించారు. గతంలోని సిమెంటు స్టీలు ఇటుక గ్రానైట్ మేస్త్రీలు కూలీలు ఏ విధమైన ధరలు తీసుకున్నారో ఇప్పుడు పాత ధరల ప్రకారమే తీసుకోవాలని ఆర్డీఓ షాపులు యజమాన్యాలను, మెటీరియల్ సప్లై యజమాన్యాలను కోరారు. షాప్ లు , మెటీరియల్ సప్లై యాజమాన్యాలు సానుకూలంగా స్పందించి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మేము అన్ని విధాలుగా సహకరించి పాత ధరల ప్రకారమే తీసుకొని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో డి ఏ ఓ మందాడు ఉపేందర్ రెడ్డి మున్సిపల్ కమిషనర్ రామలింగం ఎంపీడీవో శ్రీనివాస్ ఎంపీ ఓ దినకర్ ఎస్సైలు లక్ష్మీనారాయణ అనిల్ రాజకీయ పార్టీ నాయకులు పిసిసి ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్ మాజీ కౌన్సిలర్లు పడిగెల ప్రదీప్ ఈరపాక నరసింహ మాజీ సర్పంచ్ నానం కృష్ణ గౌడ్ , సిమెంట్ స్టీల్ షాప్ లో యజమాన్యాలు, ఇసుక గ్రానైట్ ఇటుక మెటీరియల్ సప్లై యజమాన్యాలు పాల్గొన్నారు

# మాలలు మరో పోరాటానికి సిద్ధం కావాలి

రానున్న ఎన్నికలలో మాలలకు అన్ని రాజకీయ పార్టీలు ప్రాధాన్యత ఇవ్వండి

అధ్యక్ష కార్యదర్శులు జువ్వి నరసింహ, సంగెంనర్సింగరావు



**భువనగిరి ప్రతినిధి, తెలంగాణ సేన న్యూస్,జూలై 1. :** మాలలు తమ హక్కుల కోసం మరో ఉద్యమానికి సిద్ధం కావాలని, చౌటుప్పల్ మాల మహానాడు అధ్యక్ష కార్యదర్శులు జువ్వి నరసింహ, సంగెం నర్సింగరావు లు పిలుపునిచ్చారు. మంగళవారం చౌటుప్పల్ మండలం చింతలగూడెం, దామెర ,తంగడపల్లి లో మాల మహానాడు గ్రామ శాఖ సమావేశాలు నిర్వహించారు. సందర్భంగా మాట్లాడుతూ, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల లో మాలలకు అన్ని రాజకీయ పార్టీలు ప్రాధాన్యత కల్పించాలని , డిమాండ్ చేశారు. నామినేటెడ్ పదవులలో మాలల తీవ్ర అన్యాయానికి గురి చేస్తూ , వివక్షత చూపిస్తున్నారని ఆరోపించారు. ఎస్సీ వర్గీకరణ తో మాలలకు అన్యాయం జరగనుందని తమ ఓటు బ్యాంకు తో గద్దెల ను ఎక్కిన నాయకులకు తగిన సమాధానం చెబుతామని విమర్శించారు. ఈ సందర్భంగా నూతన కమిటీలను ఎన్నుకున్నారు. చింతలగూడెం అధ్యక్షుడిగా ఆవుల గణేష్, ప్రధాన కార్యదర్శి జువి యాదయ్య, దామెర అధ్యక్షుడిగా సాతిరి భానుచందర్, ప్రధాన కార్యదర్శిగా సాతిరి సురేష్, తంగడపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడిగా ఇటికకమల్ల మహేందర్, ప్రధాన కార్యదర్శిగా లక్కు నర్సింహా కమిటీ కార్యవర్గం సభ్యులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు దొడ్డి రాములు ఎడ్ల లింగస్వామి, కట్ట శంకరయ్య, జువ్వి రఘుపతి, దౌడి యాదగిరి, జువ్వి శివ, గోలి స్వామి, నామ బాలరాజు, సరిపెల్లి యాదయ్య, సాతిరి రమేష్ వల్లబోతు భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్స్ డే సందర్భంగా వైద్యులకు ఘన సన్మానం



**భువనగిరి ప్రతినిధి ,తెలంగాణ సేన న్యూస్ ,జూలై 1.** జాతీయ డాక్టర్స్ డే సందర్భంగా ఆలేరు ప్రభుత్వ ఆసుపత్రిలోని డాక్టర్లను శాలువాతో ఘనంగా సన్మానించారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి వైద్య అధికారి డాక్టర్ స్వప్న రాథోడ్ ను రెడ్ క్రాస్ సొసైటీ ఆలేరు మండల ఇంచార్జ్ మిట్టపల్లి విజయ్ కుమార్, ఒగ్గ క్రిస్టఫర్ లు శాలువాతో సత్కరించారు, సిబ్బందికి,డాక్టర్ లకు స్వీట్స్ పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సభ్యులు ఎండి గౌస్ . కే సత్యం , డాక్టర్ రామ కోటేశ్వరరావు, డాక్టర్ సంతోష్ , డాక్టర్ స్వప్న లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# అత్యధిక మార్కులు సాధించిన వారికి సైకిల్ బహుమతిగా ఇస్తా

బీసీ గురుకుల బాలికల ఆశ్రమ పాఠశాల ఆకస్మిక తనిఖీ

కలెక్టర్ హనుమంతరావు



**భువనగిరి ప్రతినిధి, తెలంగాణ సేన న్యూస్,జూలై 1. :** పదవ తరగతి పరీక్షలలో అత్యధిక మార్కులు సాధించిన వారికి సైకిళ్లను బహుమతిగా ఇస్తానని కలెక్టర్ హనుమంతరావు తెలిపారు. మంగళవారం రాత్రి మోటకొండూర్ మండల కేంద్రంలో బిసి గురుకుల బాలికల హాస్టల్ ని ఆకస్మిక తనిఖీ చేశారు. ఇప్పటినుండి ప్రణాళిక పరంగా బాగా చదువుకోవాలని సూచించారు. హాస్టల్ లో వంటగదిని పరిశీలించారు. నూతన మెనూ ప్రకారం వండిన ఆహారాన్ని పరిశీలించారు. మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం విద్యార్థినీ విద్యార్థులకు పెట్టాలన్నారు. హాస్టల్ గదులు వర్షం వచ్చినపుడు కురుస్తున్నాయి అని చెప్పడంతో వెంటనే మరమత్తులు చేయిస్తా అని అన్నారు. హాస్టల్ వచ్చేవారికి రోడ్డు సరిగా లేకపోవడంతో రోడ్డు వేయించాలని విద్యార్థులు కోరడంతో వెంటనే స్థానిక ఎంపీడీఓ తో మాట్లాడి రోడ్డు సౌకర్యం కల్పించాలని కోరారు.

# ప్లీజ్ సార్ మాకు బస్ సౌకర్యం కల్పించండి....

– డిపో మేనేజర్ కార్యాలయం ముందు విద్యార్థుల విన్నపం



వేములవాడ,జూలై 01 (తెలంగాణ సేన ప్రతినిధి – అనీష్) : ప్లీజ్ డీఎం సార్ మా స్కూలుకు బస్సు సౌకర్యం కల్పించాలి అంటూ సిరిసిల్ల కేంద్రీయ విద్యాలయ విద్యార్థులు డిపో మేనేజర్ ను కోరారు. రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ బస్ స్టేషన్ లో డిపో మేనేజర్ శ్రీనివాస్ కు విద్యార్థులు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేములవాడ ప్రాంతం నుండి కేంద్రీయ విద్యాలయానికి సుమారు వందమందికి పైగా వెళ్తున్నారని తమకు ప్రత్యేకంగా బస్సు ఏర్పాటు చేయాలని కోరారు. బస్సు సౌకర్యం లేకపోవడంతో విద్యార్థులు ఆటోలను ఆశ్రయిస్తున్నారని, దానివల్ల ఆర్థిక భారం తో పాటు పాఠశాలకు ఆలస్యం అవుతుందని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో విద్యార్థుల తో పాటు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# జూలై 7న దండోరా జెండా పండుగకు ఎమ్మార్పీఎస్ పిలుపు



**వేములవాడ,జూలై 01 (తెలంగాణ సేన ప్రతినిధి – అనీష్) :** ఎస్సీ షెడ్యూల్ కులాల వర్గీకరణ సాధన కోసం 30 సంవత్సరాలుగా సాగిన ఉద్యమంలో ఎన్నో త్యాగాలు చేశామని, ఇప్పుడు సాధించుకున్న వర్గీకరణ ద్వారా ఆత్మగౌరవం, సమానత్వం కాపాడేందుకు ఎమ్మార్పీఎస్ నాయకులు ముందుకు రావాలని ఎమ్మార్పీఎస్ రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి పుట్ట రవి మాదిగ పిలుపునిచ్చారు.వేములవాడ టౌన్ లో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు జింక శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పుట్ట రవి మాదిగ మాట్లాడుతూ, వర్గీకరణ ఉద్యమంలో ఎందరో ప్రాణ త్యాగాలు చేశారని, జైలు శిక్షలు అనుభవించారని, లాఠీ దెబ్బలకు గురయ్యారని గుర్తుచేశారు.ప్రస్తుతం ఎమ్మార్పీఎస్ నాయకులు గ్రామస్థాయిలో నూతన కమిటీలను నిర్మించాలని, ప్రతి మాదిగ పల్లెలో జెండా గద్దెలు నిర్మించుకోవాలని సూచించారు. అన్ని కుల సంఘాల నాయకులను, అన్ని రాజకీయ పార్టీల నాయకులను మర్యాదపూర్వకంగా ఆహ్వానించి, వారి ఆధ్వర్యంలో జూలై 7వ తారీఖున దండోరా జెండాలను ఎగురవేయాలని రవి థామస్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ జిల్లా ఇంచార్జి గుండా థామస్ మాదిగ, ఎంఎస్పి రాష్ట్ర నాయకులు అవునూరు ప్రభాకర్, మంగలి చంద్రమౌళి, సామల్ల ప్రతాప్, గుడిసె అరుణ్, మంకు మల్లయ్య, గుడిసె సునీల్ తో పాటు పలువురు ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి....

– కలెక్టర్ సందీప్ కుమార్ ఝా









**వేములవాడ,జూలై 01 (తెలంగాణ సేన ప్రతినిధి – అనీష్) :** విద్యాలయాల్లోని ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి బోధించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అధికారులను ఆదేశించారు.వేములవాడ మండలం చింతల్ ఠాణా ఆర్%డ%ఆర్ కాలనీలోని ప్రాథమికోన్నత పాఠశాలను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా తరగతి గదులను, అలాగే ఉపాధ్యాయులు విద్యార్థులకు పాఠాలు బోధిస్తున్న తీరును పరిశీలించారు. పాఠశాల భవనం అంతస్థు పైన కిచెన్ షెడ్ నిర్మించాలని, వెంటనే పనులు ప్రారంభించి, సాధ్యమైనంత త్వరగా అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థులతో నిత్యం చదవడం, రాయడంపై ప్రత్యేక దృష్టి సారించి, నిత్యం అభ్యసన చేయించాలని కలెక్టర్ సూచించారు. డెస్క్ లు తక్కువగా ఉండడంతో, వేరే పాఠశాల నుండి తెప్పించాలని పేర్కొన్నారు. విద్యార్థులకు అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు.

**“అంగన్వాడీ కేంద్రం అకస్మిక తనిఖీ”**

చింతల్ ఠాణా ఆర్%డ%ఆర్ కాలనీలోని అంగన్వాడీ కేంద్రంలో కలెక్టర్ అకస్మికంగా తనిఖీ చేశారు. ఎంత మంది చిన్నారులు ఉన్నారు,ఈరోజు ఎంత మంది వచ్చారు అనే వివరాలను ఆరా తీశారు. అర్హులైన పిల్లలందరికీ బాలామృతం, కోడిగుడ్లు అందరికీ అందించాలని నిర్వాహకులకు సూచించారు. చిన్నారుల ఎత్తు, బరువును కొలిచి పరిశీలించారు. చిన్నారుల వివరాలు ఎప్పటికప్పుడు ఆన్ లైన్, రిజిస్టర్ లో నమోదు చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కొబ్బరిపాలను తాగుతారని మీకు తెలుసా..? ఈ పాలతో ఎన్ని లాభాలు కలుగుతాయంటే..?



. దీని పేరు చెప్పగానే అందరూ సహజంగానే గేదె లేదా ఆవు పాలు అని అనుకుంటారు. కానీ జంతు సంబంధ పాలు మాత్రమే కాదు, మనకు పలు రకాల వృక్ష సంబంధమైన పాలు కూడా అందుబాటులో ఉన్నాయి. వాటిల్లో కొబ్బరిపాలు కూడా ఒకటి. కొబ్బరిని మిక్సీలో వేసి బాగా పిండి దాన్నుంచి కొబ్బరి పాలను తయారు చేస్తారు. పచ్చి కొబ్బరితో ఇలా పాలను తయారు చేయవచ్చు. ఇలా తయారు చేసిన కొబ్బరిపాలను వంటల్లో ఉపయోగిస్తారు. ఆసియాలోని అనేక ప్రాంతాలకు చెందిన వారు కొబ్బరిపాలను తరచూ వంటల్లో వాడుతారు. అయితే కొబ్బరిపాలతో మనకు అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. కొబ్బరిపాలలో అనేక పోషకాలు ఉంటాయి. కొబ్బరిపాలను తరచూ తాగడం వల్ల పలు వ్యాధులను నయం చేసుకోవచ్చని అంటున్నారు.

కొబ్బరిపాలను ఒక కప్పు మోతాదులో తీసుకుంటే సుమారుగా 400 క్యాలరీల మేర శక్తి లభిస్తుంది. కొవ్వు 40 గ్రాములు, పిండి పదార్థాలు 13 గ్రాములు, ప్రోటీన్లు 5 గ్రాములు, ఫైబర్ 5 గ్రాములు, స్వల్ప మొత్తాల్లో విటమిన్ సి, ఫోలేట్, విటమిన్లు డి, ఎ, బి12 ఉంటాయి. అధ్యయనాలు చెబుతున్న ప్రకారం కొబ్బరిపాలలో ఉండే మీడియం చెయిన్ ట్రై గ్లిజరైడ్స్ ఆకలిని నియంత్రిస్తాయి. కొవ్వు కరగడాన్ని ప్రోత్సహిస్తాయి. ముఖ్యంగా పొట్ట దగ్గరి కొవ్వు కరిగేలా చేస్తాయి. దీంతో బరువు నియంత్రణలో ఉంటుంది. కొబ్బరిపాలను తాగడం వల్ల శరీర రోగ నిరోధక వ్యవస్థ పటిష్టంగా మారుతుంది. కొబ్బరిపాలలో ఆరోగ్యకరమైన కొవ్వులు ఉంటాయి. వీటిలో విటమిన్లు ఎ, డి, ఇ, కె కరుగుతాయి. దీని వల్ల శరీరానికి ఆయా పోషకాలు లభిస్తాయి. మనం తిన్న ఆహారంలో ఉండే పోషకాలను శరీరం సరిగ్గా శోషించుకుంటుంది. జీర్ణక్రియకు కావల్సిన ఎంజైమ్ ల ఉత్పత్తి సరిగ్గా ఉంటుంది. శరీరంలో అంతర్గతంగా ఏర్పడే వాపుల నుంచి ఉపశమనం లభిస్తుంది. దీంతో గుండె ఆరోగ్యం మెరుగు పడుతుంది.

# బోనస్ బోగసేనా?



రైతు కంటనీరు ప్రభుత్వానికి మంచిది కాదు. అబద్ధాలతో, ఆచరణసాధ్యం కాని హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం గడిచిన ఏడాదిన్నరలో అన్ని వర్గాల ప్రజలు తనపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ముచేసింది. అనవసరపు ఆడంబరాలు, అక్కరకురాని డాంబికాలు ప్రదర్శించడం తప్ప కాంగ్రెస్ సర్కారు పనితనం ఎక్కడా కానరాలేదు. ముఖ్యంగా రాష్ట్ర రైతాంగం దుర్భర పరిస్థితులను ఎదుర్కొంటున్నది. ఎన్నికల ముందు వరంగల్ రైతుడిక్లరేషన్ పేరిట అన్నదాతలకు అనేక హామీలు గుప్పించి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్.. నేడు వాటన్నింటికి తిలోదకాలిచ్చింది. బీఆర్ఎస్ సర్కారు సాగునీరు, రైతుబంధు, నిరంతర ఉచిత విద్యుత్తు వంటి పథకాలు అమలు చేయడంతోపాటు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి, సకాలంలో ఎరువులు, విత్తనాలు సరఫరా చేయడంతో వ్యవసాయ స్థిరీకరణ జరిగింది. తద్వారా వ్యవసాయరంగం వృద్ధి చెంది రైతుల ఆదాయం పెరిగింది. రాష్ట్ర రైతాంగం పదేండ్లపాటు సుభిక్షంగా ఉన్నది. కానీ, కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో పరిస్థితులు పూర్తిగా తారుమారయ్యాయి. రైతులకు గడ్డుకాలం వచ్చింది. ఇప్పుడు రాష్ట్రంలో ఎటుచూసినా అన్నదాతల ఆక్రందనలే వినిపిస్తున్నాయి. వరంగల్ రైతు డిక్లరేషన్ పేరిట రాహుల్‌గాంధీ సమక్షంలో అన్నదాతలపై వరాల జల్లును కాంగ్రెస్ కురిపించింది. వాటిలో ముఖ్యమైనది వడ్లకు బోనస్. తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రతి క్వింటా ధాన్యానికి రూ.500 బోనస్ ఇస్తామని కాంగ్రెస్ రైతులను నమ్మించి ఓట్లు వేయించుకున్నది. తీరా అధికారంలోకి వచ్చాక సన్నరకం ధాన్యానికే ఇస్తామని కాంగ్రెస్ పాలకులు మాట మార్చేసి దగా చేశారు. ఈ యాసంగి సీజన్‌లో ధాన్యాన్ని కొనుగోలు చేసి నెల రోజులు గడుస్తున్నా, రైతులకు ఇంకా ఒక్క రూపాయి కూడా బోనస్ అందకపోవడం శోచనీయం. ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం 18 లక్షల మెట్రిక్ టన్నులకు పైగా సన్నధాన్యం కొనుగోలు చేయగా, సుమారు రూ.1000 కోట్ల బోనస్ చెల్లించాల్సి ఉన్నది. గత సీజన్‌లో రైతులు అధిక మొత్తంలో సన్నాలు సాగు చేశారు. కానీ, గత సీజన్‌లో బోనస్ చెల్లింపులో ఆలస్యం జరగడం, చాలామంది రైతులకు బోనస్ రాకపోవడంతో ఈ సీజన్‌లో దొడ్డు వడ్ల సాగు వైపు అన్నదాతలు మొగ్గుచూపారు. బోనస్ వస్తుందనే ఆశతో సన్నాలు సాగు చేసిన అన్నదాతలకు ఇప్పుడు కూడా భంగపాటు తప్పడం లేదు. మరోవైపు రుణమాఫీ విషయంలోనూ రైతులను కాంగ్రెస్ దగా చేసింది. రుణమాఫీ కాలేదని ఎంతోమంది రైతులు ఇప్పటికీ అధికారులు, బ్యాంకుల చుట్టూ కాళ్లరిగేలా ప్రదక్షిణలు చేస్తున్నారు. రైతుబంధు పేరును రైతు భరోసాగా మార్చడంలో చూపిన ఉత్సాహాన్ని దాని అమలులో మాత్రం కాంగ్రెస్ సర్కారు చూపడం లేదు. ఎకరానికి రూ.7,500కు బదులు మాట తప్పి ఇస్తామన్న రూ.6 వేలు కూడా ఇప్పుడు అందడం లేదు. పెట్టుబడిసాయం ఎగవేయడంతో అన్నదాతలు అప్పులపాలవుతున్నారు. మరోవైపు అకాల వర్షం, వడగండ్ల వాన కారణంగా నష్టపోయిన అన్నదాతలకు నష్టపరిహారం అందడం లేదు. కొనుగోలు కేంద్రాల్లో పేరుకుపోయిన సుమారు 25 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని త్వరితగతిన కొనుగోలు చేయాలి. ఇప్పటికే కొనుగోలు చేసిన ధాన్యానికి బోనస్ ఇవ్వాలి. లేకపోతే రాబోయే రోజుల్లో లక్షలాది మంది రైతులు పోరుబాట పట్టడం ఖాయం.

## వర్షాకాలంలో బొప్పాయి పండ్లను తప్పనిసరిగా తినాల్సిందే.. ఎందుకో తెలుసా..?



బొప్పాయి పండ్లు మనకు దాదాపుగా ఏడాది పొడవునా అన్ని సీజన్లలోనూ అందుబాటులో ఉంటాయి. కానీ బొప్పాయి పండ్లను మనం వర్షాకాలంలో ఎక్కువగా తినాల్సి ఉంటుంది. బొప్పాయి పండ్లను తినడం వల్ల అనేక పోషకాలు లభిస్తాయి. వర్షాకాలంలో ఈ పండ్లను తినాలా, వద్దా అని చాలా మంది సందేహిస్తుంటారు. కానీ ఈ పండ్లను ఈ సీజన్‌లోనే కచ్చితంగా తినాలని వైద్యులు సూచిస్తున్నారు. బొప్పాయి పండ్లలో అనేక ఎంజైమ్‌లు ఉంటాయి. ఇవి జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతాయి. బొప్పాయి పండ్లలో పపైన్, కైమో పపైన్ అనే ఎంజైమ్‌లు ఉంటాయి. ఇవి జీర్ణ రసాలు ఉత్పత్తి అయ్యేలా చేస్తాయి. మనం తిన్న ఆహారంలో ఉండే ప్రోటీన్లు, కొవ్వులను జీర్ణం చేయడంలో ఇవి సహాయం చేస్తాయి. వర్షాకాలంలో మన జీర్ణ వ్యవస్థ పనితీరు మందగిస్తుంది. కానీ బొప్పాయి పండ్లను తింటే జీర్ణ వ్యవస్థను యాక్టివ్‌గా ఉండేలా చేయవచ్చు. దీంతో ఆహారం సులభంగా జీర్ణం అవడమే కాదు, గ్యాస్, అసిడిటీ, కడుపు ఉబ్బరం, మలబద్దకం వంటి సమస్యలు తగ్గుతాయి.

**ఇన్ఫెక్షన్లకు చెక్..**

వర్షాకాలంలో ఫుడ్ పాయిజనింగ్ జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. కానీ బొప్పాయి పండును తింటే ఫుడ్ పాయిజనింగ్‌ను నివారిస్తుంది. ఇందుకు కారణం అయ్యే బ్యాక్టీరియా, ఇతర క్రిములను నాశనం చేసే గుణాలు బొప్పాయి పండ్లలో ఉంటాయి. ఈ పండ్లను తింటే విరేచనాలు తగ్గుతాయి. పొట్టలో ఉండే నులి పురుగులు సైతం నశిస్తాయి. మలబద్దకం ఉన్నవారు బొప్పాయి పండ్లను తింటుంటే ఫలితం ఉంటుంది. విరేచనం సాఫీగా అవుతుంది. పేగుల్లో ఉండే మలం పూర్తిగా బయటకు వస్తుంది. బొప్పాయి పండ్లలో విటమిన్ సి అధికంగా ఉంటుంది. విటమిన్ ఎ, విటమిన్ ఇ, ఫ్లేవనాయిడ్స్ తదితర యాంటీ ఆక్సిడెంట్లు కూడా ఈ పండులో అధికంగా ఉంటాయి. ఇవి వర్షాకాలంలో సహజంగానే మనకు వచ్చే ఇన్ఫెక్షన్లను తగ్గించడంలో సహాయం చేస్తాయి. ఈ సీజన్‌లో వచ్చే ఫ్లూ, దగ్గు, జలుబు వంటి ఇన్‌ఫెక్షన్లను తగ్గేలా చేస్తాయి. ఈ పండులోని విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు రోగ నిరోధక శక్తిని పెంచి వ్యాధులను తగ్గేలా చేస్తాయి. కనుక ఈ సీజన్‌లో బొప్పాయి పండ్లను విడిచిపెట్టకుండా తినాలని వైద్యులు సూచిస్తున్నారు.


**నొప్పులు, వాపులకు..**

బొప్పాయి పండ్లను తినడం వల్ల శరీరంలోని వాపులు, నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది. ఈ పండ్లలో ఉండే యాంటీ ఇన్ ఫ్లమేటరీ గుణాలు నొప్పులు, వాపులను తగ్గిస్తాయి. ఆర్థరైటిస్ నొప్పులు ఉన్నవారికి బొప్పాయి పండ్లు ఎంతగానో మేలు చేస్తాయి. బొప్పాయి పండ్లలో ఉండే విటమిన్లు ఎ, సి, ఇ చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో సహాయం చేస్తాయి. వర్షాకాలం కారణంగా గాలిలో తేమ అధికంగా ఉంటుంది. దీంతో చర్మం డల్‌గా మారుతుంది. కొందరికి దురదలు వచ్చే అవకాశాలు ఉంటాయి. అలాంటి వారు బొప్పాయి పండ్లను తింటుండాలి. లేదా వీటిని గుజ్జుగా చేసి ఫేస్ ప్యాక్‌లా కూడా ఉపయోగించవచ్చు. బొప్పాయి పండు ఫేస్ ప్యాక్‌ను వాడితే ముఖం కాంతివంతంగా మారి మెరుస్తుంది. యవ్వనంగా కనిపిస్తారు. మొటిమలు, మచ్చలు సైతం పోతాయి.

**బరువు తగ్గేందుకు..**

వర్షాకాలంలో తలెత్తే విరేచనాల సమస్య వంటి వాటి కారణంగా కొందరికి శరీరంలో ద్రవాలు త్వరగా బయటకు పోతాయి. అలాంటి వారు బొప్పాయి పండ్లను తింటుంటే ఫలితం ఉంటుంది. ఈ పండ్లలో ఉండే ఎంజైమ్‌లు జీవక్రియలను సరిగ్గా నిర్వహించడంలో సహాయం చేస్తాయి. దీంతో క్యాలరీలు సులభంగా ఖర్చువుతాయి. బరువు తగ్గుతారు. బరువు తగ్గాలనే డైట్‌లో ఉన్నవారు బొప్పాయి పండ్లను రోజూ తింటుంటే ఫలితం ఉంటుంది. ఈ పండ్లలో ఉండే విటమిన్ ఎ కంటి చూపును మెరుగు పరుస్తుంది. కళ్లను రక్షిస్తుంది. వయస్సు మీద పడడం వల్ల వచ్చే శుక్లాల సమస్య రాకుండా చూస్తుంది. బొప్పాయి పండ్ల గ్లైసీమిక్ ఇండెక్స్ (జీఐ) విలువ చాలా తక్కువగా ఉంటుంది. అందువల్ల షుగర్ ఉన్నవారు ఈ పండ్లను తిన్నా షుగర్ లెవల్స్ పెరగవు. పైగా ఈ పండ్లలో ఉండే ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్లు షుగర్‌ను తగ్గించేందుకు సహాయం చేస్తాయి. కనుక డయాబెటిస్ ఉన్నవారు ఈ పండ్లను తింటే ఎంతో మేలు జరుగుతుంది. ఇలా బొప్పాయి పండ్లను వర్షాకాలంలో ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల అనేక ప్రయోజనాలను పొందవచ్చని పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు.

# పర్వతపు అంచున పట్టాల పరుగు వెనుక..!



ఒక అత్యున్నత నిర్మాణం వెనుక తప్పకుండా ఒక అత్యుత్తమ కృషి ఉంటుంది. జమ్మూ- శ్రీనగర్‌లను అనుసంధానించేందుకు నిర్మించిన భూమి మీది అత్యంత ఎత్తయిన చీనాబ్ రైల్వే వంతెన వెనుక కూడా అలాంటి కష్టమే ఉంది. ప్రపంచాన్ని అబ్బురపరిచే ఈ నిర్మాణంలో తెలుగు వనిత డా? గాలి మాధవీలత పదిహేడేండ్ల శ్రమ దాగుంది. నేలకు వేల అడుగుల ఎత్తున పట్టాలు పెట్టించడానికి ఆమె బృందం ఎన్నుకున్న టెక్నిక్.. సివిల్ ఇంజినీరింగ్ విభాగంలోనే సరికొత్త మార్గంగా మారింది. అసాధ్యమనిపించే పనిని సుసాధ్యం చేసి చూపిస్తే అది చేసిన వారికే కాదు, చూసిన వారికీ ఆనందాన్ని కలిగిస్తుంది. హిమాలయ సానువుల్లో చీనాబ్ వంతెన మీదుగా రైలు ప్రయాణం చేసేవారు తప్పకుండా ఈ ఆనందానుభూతిని పొందుతారు. శత్రుదుర్భేద్యం అనదగిన కొండలను తొలిచి భారత్‌లోనే తొట్ట తొలిసారిగా నిర్మించిన స్టీల్ ఆర్క్ బ్రిడ్జ్ అది. చీనాబ్ నదీ పాయకు 1200 అడుగుల ఎత్తున, 4300 అడుగుల పొడవుతో దీన్ని నిర్మించారు. అయితే సాధారణంగా ఇప్పటిదాకా భారత్‌లో జరిగిన బ్రిడ్జిల నిర్మాణానికీ దీనికీ చాలా తేడా ఉంది. ఆకాశానికీ నేలకూ మధ్య దీన్ని నిర్మించాలంటే పర్వతాలు, రాళ్ల వాటి స్వభావాల్లాంటి అనేక విషయాల మీద లోతైన అవగాహన అవసరం. అందుకే ఐఐటీలో చదువుకుని, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ నుంచి రాక్ మెకానిక్స్‌లో పోస్ట్ డాక్టోరల్‌షిప్ చేసిన డా? మాధవీలత వంతెన నిర్మాణంలో కీలకంగా వ్యవహరించగలిగారు. ఈ ప్రాజెక్టులో కన్సల్టెంట్‌గా బాధ్యతలు నిర్వహించారామె. ఆమెది ఆంధ్రప్రదేశ్‌లోని ప్రకాశం జిల్లా ఏడుగుండ్లపాడు.

**డిజైన్ యాజ్ యూ గో..**

పని ముందుకు వెళ్తున్న దాన్నిబట్టి వంతెనను డిజైన్ చేస్తూ పోవడమే అని చెప్పేదే మాధవీలత బృందం ఎంచుకున్న డిజైన్ యాజ్ యూ గో టెక్నిక్. మిగతా నిర్మాణాలు వాటి ప్రణాళికలకు దీనికీ అసలైన భేదం ఇక్కడే ఉంది. నేల స్వభావం, గట్టిదనం, నీరు పారే వేగం, దిశలాంటి వివిధ అంశాలను బట్టి సాధారణంగా ఇంజినీర్లు వంతెనల నిర్మాణానికి ప్లాన్ గీస్తుంటారు. అయితే ఇక్కడ పరిస్థితి వేరు. దీని గురించి మాధవీలత ఇండియన్ జియోటెక్నికల్ జర్నల్‌లో రాసిన అనుభవాల ప్రకారం%ొ% ఆ పర్వతాల మీద విభిన్నమైన రాళ్లు ఉన్నాయి. ముందుగా వాటి స్వభావాన్ని తెలుసుకోవాల్సి వచ్చింది. వాటి పటిష్టత కూడా పెద్ద అంశమే. దాని ఆధారంగానే స్టీలు యాంకర్లు వేయాల్సి ఉంటుంది. అయితే కొండల అంచున వేర్వేరు రాళ్లే కాదు, వాటిలో పెద్ద పెద్ద ఖాళీలు కూడా ఉన్నాయి. కాబట్టి వంతెనను నిలబెట్టడానికి ముందు వాటిని కాంక్రీట్‌తో నింపాల్సి వచ్చింది. మరో విషయం ఏంటంటే అంత ఎత్తున గాలి కూడా విపరీతమైన వేగంతో వస్తుంది. నిరంతరం అలాంటి గాలులకు వంతెన తట్టుకోవాలి. ఇవన్నీ దృష్టిలో పెట్టుకుని ఏ ప్రదేశంలో పనిచేస్తున్నాం, అక్కడి పరిస్థితులేంటి అన్నదాన్నిబట్టే వంతెనను డిజైన్ చేసుకుంటూ ముందుకు వెళ్లాం. నిర్దిష్టమైన ప్లాన్ పెట్టుకుని అలాగే వెళ్లాలంటే ఇక్కడ కుదరదు. అందుకే ఈ వంతెన రూపకల్పన (డిజైనింగ్) విషయంలో పనితోపాటు మార్పులు చేసుకునే పద్ధతినే అనుసరించారు. మరో విషయం ఏమిటంటే ఏకంగా రిక్టర్‌స్కేలు మీద 8 తీవ్రతలో ఇక్కడ భూకంపాలు వచ్చే అవకాశాలు ఎక్కువ. -20 డిగ్రీల అతి తక్కువ ఉష్ణోగ్రతలు%ొ% ఇవి కాక ఈ ప్రాంతంలో టెర్రరిస్టులు దాడికి తెగబడే అవకాశాలూ ఎక్కువే. అందుకే 63 మిల్లీమీటర్ల మందంతో కాంక్రీట్, స్టీల్ కలగలిపిన బ్లాస్ట్‌ప్రూఫ్ పిల్లర్లను నిర్మించారు. హిమాలయ పర్వతాల ఎత్తుపల్లాల్లో ప్రయాణించి సామగ్రిని చేర్చేందుకు తొలుత మార్గం లేదు. ఈ ప్రాజెక్టు నిర్మాణంలో నాది ఒక పాత్ర మాత్రమే. ముఖ్యంగా వాలు ప్రాంతాల్లో వంతెనను పటిష్ట పరిచే డిజైన్‌కు సంబంధించే నేను ఎక్కువ పనిచేశాను. అంత మాత్రాన నేనేదో గొప్ప అన్నట్టు ప్రచారం చేయడం సరికాదు. దీని నిర్మాణంలో వేల మంది పనిచేశారు. అందరూ ఈ ప్రశంసలకు అర్హులే! అప్పుడు గుర్రాలు, గాడిదలే వాహనాలు. ప్రస్తుతం జమ్మూ, శ్రీనగర్ నగరాల మీదుగా వెళ్లే విమానాల్లో ఈ వంతెన వచ్చినప్పుడు పైలట్లు ప్రత్యేక అనౌన్స్‌మెంట్ చేస్తున్నారు. ప్రయాణికులూ ఎంతో ఆసక్తిగా ఫొటోలు తీసుకుని ఆనందిస్తున్నారు. పడవల్లో వెళ్లి అంచనాలు వేసుకుని, తీవ్రమైన చల్లగాలులకు తట్టుకుంటూ, రోజుల తరబడి చంటిబిడ్డల్ని కూడా వదిలి తాను శ్రమించిన పని పూర్తవడం ఎంతో సంతోషంగా ఉందని చెబుతున్నారు మాధవీలత. త్వరగా కుటుంబంతో వంతెన మీదుగా ప్రయాణించాలని ఉవ్విళ్లూరుతున్నానంటూ తన ఆనందాన్ని పంచుకున్నారు.

# పెద్ద మనుషులు



మా చిన్నప్పుడు 'పెద్ద మనుషులు' అనే మాట తరచుగా వినిపిస్తుండేది. పల్లెల్లో అప్పుడప్పుడూ ఇంటి చుట్టుపక్కల వాళ్లతో.. పొలాల దగ్గర.. ఇంట్లో చిన్నచిన్న తగాదాలు జరుగుతుండేవి. అప్పుడు అందరూ.. 'ఇగ పెద్దమనుషుల ముంగట్నే తేలాలె. ఉత్తగ ఇనెతట్టు లేరు' అనుకునేది. ఎక్కువగాఅన్నదమ్ములు, తండ్రి కొడుకుల ఆస్తి కొట్లాటలో, భూమి పంపకాలో, అమ్మకాలు %-% కొనుగోళ్లు జరిగినప్పుడు స్టాంపు కాగితం మీద ఒప్పందం రాయించుకోవడానికో మా నాన్న దగ్గరికి వచ్చేవారు. నాన్న పట్వారీ కనుక.. ఆయన మొత్తం రాశాక అక్కడున్న వాళ్లందరికీ వినిపించేలా ఆ ఒప్పంద పత్రాన్ని చదివేవాడు. ఆ సందర్భంగా కావి రంగు ధోతులు కట్టుకుని, పైన అంగీ కూడా లేకుండా చాలామంది వచ్చేవారు. వాళ్లు పాపం.. మా ఇంటి ముందు అరుగుల మీదనో, కిందనో కూర్చునేవారు. కొందరు మాత్రం కాస్త తెల్లటి ధోతులు, తెల్లటి అంగీలో, కమీజులో వేసుకుని తలకు రుమాలు చుట్టుకుని ఉండేవారు. వాళ్లే 'పెద్ద మనుషులు' అని తరువాత తెలిసింది. వాళ్లు మా ఇంటి వరండాలో కర్ర బల్లల మీదనో, రాతి అరుగుల మీదనో కూర్చునేవారు. కొన్నిసార్లు వాళ్లంతా బయటే మాట్లాడుకుని వచ్చేవారేమో.. తొందరగానే రాయడం, చదివి వినిపించడం అయిపోయి సంతకాలు పెట్టేవారు. పదిమందిలో ఎనిమిది మందికి అక్షరాలు రాయడం కూడా రాదు. వాళ్లు వేలిముద్రలు వేసేవారు. పెద్ద మనుషులు సాక్షి సంతకం చేసేవారు. ఇదంతా ఆదివారమో, సెలవు రోజునో అయితే మేము తలుపుల వెనుక నుంచి ఆసక్తిగా తొంగి చూసేవాళ్లం. కొన్నిసార్లు ఆడవాళ్లు కూడా వచ్చేవారు. వాళ్లు చీరను మోకాళ్ల కింది దాకా గోచి పోసి కట్టి రవిక తొడుక్కునేవారు. చాలామంది జుట్టు దువ్వుకోకుండానే ఊరికే సిగ చుట్టుకునేవారు. బాగా తయారవ్వాలనే శ్రద్ధ ఎవరికీ ఉండేదే కాదు. ఎవరైనా జడ వేసుకుంటే.. 'అగో.. సూసినవానవ్వా! జారు జెడేసింది. సోకులు జూడు!' అని విమర్శించేవారు. ఎవరెంత అరిచినా.. నాన్న మాత్రం నవ్వుతూ అందరి మాటలూ వినేవాడు. ఆడవాళ్లకు ఏమైనా ఫిర్యాదులుంటే చెప్పమనేవాడు. "మా ముసలాయిన ఉన్నకాడికి భూమిని ముగ్గురు కొడుకులకు పంచిండు. నన్ను ఒక్కమాట అడుగలే! అండ్ల మా అవ్వగారు నాకిచ్చిన ఎకురం భూమిసుత ఉన్నది. మరి రేపటికెల్లి మేము ఏడ ఉండాలె? ఏమి జెయ్యాలె? ఏమి తినాలె?!" అని ఒకసారి ఒకామె అడిగింది."మేము లేమా అవ్వా?! నీకు, అయ్యకు బుక్కెడు బువ్వ పెట్టమా?!" అన్నాడు ఓ కొడుకు. "ఆఁ.. పెద్తురు! నీ పెండ్లం మా మొకాన పెండ నీళ్లు కొట్టకుంటె సాలు" అన్నదామె. నాన్న వెంటనే..

"ఏమయ్యా! మరి ఆమె అడిగింది కూడ న్యాయమే గద! ఆమె భూమి ఆమెకైన ఉంచండి. పెద్దమనుషులూ.. ఏమంటరు?!" అనడిగాడు. చివరికి ఆమె సొంత భూమి మినహాయించి మిగతాది మాత్రమే పంచేటట్టూ, ఆ ముసలాళ్ల తదనంతరం మాత్రమే ఆ భూమి సంగతి చూసేటట్టూ ఒప్పందం మార్చి రాసుకున్నారు. అంతా అయిపోయి వాళ్లు వెళ్లిపోయాక నాన్న లోపలికి వచ్చి.. "ఆడవాండ్లు బాగ మారుతున్నరు, ఆలోచిస్తున్నరు. మంచిదే!" అన్నాడు. నాకెందుకో ఆ మాట బాగా గుర్తుండిపోయింది. ఇక విడాకులు, ఇళ్లల్లో పంచాయితులు, కొట్టుకోవడాలు, భార్యాభర్తల గొడవలు మాత్రం మా ఇంట్లోకి, నాన్న దాకా వచ్చేవి కావు. కానీ, చాలాసార్లు మా ఇంటి ముందున్న రెండు వేపచెట్ల అరుగుల మీద గుంపులు గుంపులుగా కూర్చుని తేల్చుకునేవారు. అప్పుడు కూడా ఇలాంటి పెద్ద మనుషులే వచ్చేవారు. ఎంత కష్టమైన గొడవైనా రెండు మూడు సిట్టింగుల్లో వాళ్లు తేల్చి వేసేవారు. అయితే ఈ గొడవ పడ్డవాళ్లు సాయంత్రం పెద్ద మనుషులను తీసుకెళ్లి కల్లు తాగించడం, మాంసం తినిపించడం, డబ్బులివ్వడం చేయాలనే విషయం ఎవరో చెబితే ఆశ్చర్యం వేసింది. పెద్ద మనుషులంటే మరో అర్థం తెలిసింది.. నేను ఎనిమిదో, తొమ్మిదో క్లాసులో ఉన్నప్పుడనుకుంటా! తొమ్మిది, పదో తరగతుల్లో మా క్లాసులో అప్పుడొకరూ, ఇప్పుడొకరూ అమ్మాయిలు సడన్‌గా పదకొండు రోజులు మాయమయ్యేవారు. పన్నెండో రోజు ఎంతో బిడియపడుతూ, ఏదో తప్పు చేసినట్టు స్కూలుకు వచ్చేవారు. అంతలోనే క్లాసులో గుసగుసలు మొదలయ్యేవి. కొందరైతే మళ్లీ బడికి వచ్చేరోజు ఓణీలు వేసుకొచ్చేవారు. ఎవరైనా రెండు మూడు రోజులు దాటి రాకపోతే.. "హైమావతి ఎందుకొస్తులేదోయ్?!" అనడిగితే.. ఆమె క్లోజ్ ఫ్రెండో, ఇంటి పక్కమ్మాయో "ఏ..

పెద్దమనిషయింది గాదు!" అని చెప్పేది. ఓసారి అమ్మను అడిగి పెద్దమనిషి అవడం ఏమిటో తెలుసుకున్నాను. దాని ప్రకారం ఈ పెద్ద మనుషులయ్యే బాధ్యత, జాగ్రత్తగా ఉండాల్సిన వ్యవహారం, దానికి సంబంధించిన కష్టం అంతా కూడా అమ్మాయిలకే ఉంటుందనే కఠిన వాస్తవం తెలిసొచ్చింది. అయితే, ఇప్పట్లా ఫలానా అమ్మాయి పెద్దమనిషి అయిందని ఊరూవాడా తెలిసేలా ఎవ్వరూ గ్రాండ్‌గా ఫంక్షన్ చేసేవాళ్లు కాదు. ఏ కొద్దిమందో డబ్బున్నవాళ్లు ఓ నగ చేయించి, పట్టులంగా కుట్టించి, దగ్గరి బంధువుల్ని, ఒకరిద్దరు స్నేహితుల్ని పిలిచి ఫంక్షన్ చేసేవాళ్లు. పెద్దమనిషైన తరువాత అమ్మాయిలకు ఆటపాటల్లో అంతకుముందున్న స్వేచ్ఛ తగ్గిపోయేది. అబ్బాయిలతో కలివిడిగా ఉండటం అస్సలే ఉండకపోయేది. అధిక సంతానం ఉన్నవాళ్లూ, మధ్య దిగువ మధ్య తరగతివాళ్లూ అమ్మాయి పెద్దమనిషయిందంటే చాలా బెంగపడేవారు. ఎందుకంటే ఇక చుట్టుపక్కల వాళ్లంతా 'అమ్మాయి పెళ్లెప్పుడు చేస్తరు?' అని అడుగుతారని! మా దగ్గరి బంధువులకు ఆరుగురు అమ్మాయిలు. కొడుకు పుడతాడని చూస్తూ పోయారన్న మాట. ఆఖరమ్మాయి పెద్దమనిషి అయినప్పుడు తల్లిదండ్రులతోపాటు అక్కలూ కన్నీళ్లు పెట్టుకున్నారు. తరువాత అందరి పెళ్లిళ్లూ అయ్యాయనుకోండి. మొత్తానికి మగవాళ్లు అరవై దాటితే గానీ.. లేదా బాగా అనుభవం సంపాదిస్తే గానీ పెద్ద మనుషులు కాలేరు. అమ్మాయిలు పదిహేనేళ్లకే అవుతారు. అదన్నమాట.. పెద్ద మనుషుల సంగతి.

# సవాలు లేని సైకిల్ సవారీ



సైకిల్ అంటే చిన్నప్పటి కోరిక ఎంత మాత్రం కాదు. నాలుగు దశాబ్దాల కిందట మగపెండ్లివారు సగర్వంగా అడిగే కట్నకానుక కూడా కాదు. మన అభివృద్ధి, సుస్థిరత, ఆరోగ్యం దిశగా అదో అద్భుతమైన పరికరం. మన శారీరక శ్రమే దానికి ఇంధనం. చెమటోడ్చి తొక్కే కొద్దీ శక్తినిచ్చే సాధనం సైకిల్. సవాల్లేని సైకిల్ సవారీ వల్ల కలిగే ప్రయోజనాలు ఇవి..

**కాలుష్య రహితం:** రవాణా సాధనాల్లో సైకిల్ ఎలాంటి ఇంధనం లేకుండానే నడుస్తుంది. కాలుష్యం ఉండదు. ట్రాఫిక్ జామ్స్ ఉండవు. ఇంధన ఖర్చులూ ఉండవు.

**చవకైన రవాణా:** సైకిళ్లు రవాణా ఖర్చులను పూర్తిగా తొలగిస్తాయి. అభివృద్ధి చెందుతున్న దేశాల్లో పిల్లలు బడికి వెళ్లాలన్నా, రైతులు పొలాలకు వెళ్లాలన్నా, కూరగాయల్లాంటి పంటలను మార్కెట్లకు తరలించడానికి సైకిళ్లనే ఆశ్రయిస్తుంటారు. చిన్నాచితక పనులకు వెళ్లే వాళ్లకు కూడా ఇవే ఖర్చులేని రవాణా సదుపాయం.

**శారీరక మానసిక ఆరోగ్యం:** సైకిల్ తొక్కడం వల్ల గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది. శారీరక బలం పెరుగుతుంది. క్యాలరీలు కరిగిపోతాయి. తాజా గాలిలో, ఆరుబయట ఏకాంతంగా సైకిల్ తొక్కుతూ ఉంటే మనసుకు ఆహ్లాదంగా, ఉల్లాసంగా, ఉపశమనంగా ఉంటుంది.

**సుస్థిరం:** పెట్రోలు, డీజిల్ వాడకం వల్ల కాలుష్యం పెరుగుతున్నది. వాతావరణ మార్పులు తలెత్తుతున్నాయి. ఇలాంటప్పుడు దగ్గరి ప్రయాణాలకు సైకిల్ మంచి పరిష్కారం.

**జీవనాడి:** ఇప్పటికీ ఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికా దేశాల్లో చాలామందికి సైకిల్ జీవనాడి. వైద్య సహాయం పొందాలన్నా, పిల్లలు బడికి వెళ్లాలన్నా, పెద్దలు ఉద్యోగాలు చేసుకోవాలన్నా గమ్యం చేరుకోవడానికి సైకిల్ ఖర్చులేని వాహనం.

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
తెలుగు దినపత్రిక
బుధవారం 02 - 07 - 2025

# త్వరలో దేశవ్యాప్తంగా బీఎస్ఎన్ఎల్

## సేవలుపరికరాల కోసం ఆ కంపెనీతో కీలక ఒప్పందం

కంపెనీ తీ అప్‌గ్రేడ్ చేయాలని కూడా యోచిస్తోంది. ప్రస్తుతం కంపెనీ ప్రజల కోసం సేవను




ఎప్పుడు ప్రారంభించవచ్చనే దాని గురించి ఎటువంటి సమాచారం ఇవ్వలేదు. ఇప్పుడు ప్రభుత్వ సంస్థ కూడా హై స్పీడ్.. పభుత్వ టెలికాం సంస్థ %దీూచీూ% కూడా ఇప్పుడు ప్రజలకు హై స్పీడ్ ఇంటర్నెట్ అందించడానికి సిద్ధమైంది. ఈ హై స్పీడ్ రేసులో పూర్తి శక్తితో చేరడానికి కంపెనీ సిద్ధమవుతోంది. ఈ పని కోసం బిఎస్ఎన్ఎల్ టాటా గ్రూప్‌కు చెందిన టెలికాం పరికరాల తయారీ సంస్థ తేజస్ నెట్‌వర్క్‌తో చేతులు కలిపింది. తేజస్ నెట్‌వర్క్ రూ. 7,492 కోట్ల విలువైన ఒప్పందం కింద 1 లక్ష సైట్‌లకు %దీూచీూ%కు పరికరాల సరఫరాను కూడా పూర్తి చేసింది. త్రైమాసిక గణాంకాల గురించి సమాచారం ఇస్తూ, తేజస్ నెట్‌వర్క్ ఆనంద్ ఆత్రేయ మాట్లాడుతూ.. నెట్‌వర్క్ కోసం 1 లక్షకు పైగా సైట్‌లను బీఎస్ఎన్ఎల్‌కు పంపినట్లు తెలిపారు. ఇది రికార్డు సమయంలో డెలివరీ చేయబడిన ప్రపంచంలోనే అతిపెద్ద సింగిల్ వెండర్ నెట్‌వర్క్ డెలివరీలలో ఒకటి. ఈ ఘనతకు సి-డాట్, టిసిఎస్, బిఎస్ఎన్ఎల్‌లను ప్రశంసిస్తూ, ప్రతి ఒక్కరూ అద్భుతమైన పనితీరు కనబర్చారని ఆయన అన్నారు.

### సేవలు ఎప్పుడు ప్రారంభమవుతాయి?

వినియోగదారుల కోసం సేవ వచ్చే నెల అంటే జూన్ నుండి ప్రారంభమయ్యే అవకాశం ఉంది. ఇప్పటికే చాలా ప్రాంతాల్లో 4జీ సేవలు అందుబాటులోకి రాగానే ఇక పూర్తి స్థాయిలో అందుబాటులోకి రానుంది. దీని తరువాత కంపెనీ తన నెట్‌వర్క్‌ను అప్‌గ్రేడ్ చేయాలని కూడా యోచిస్తోంది. ప్రస్తుతం కంపెనీ ప్రజల కోసం సేవను ఎప్పుడు ప్రారంభించవచ్చనే దాని గురించి ఎటువంటి సమాచారం ఇవ్వలేదు. ఇప్పుడు ప్రభుత్వ సంస్థ కూడా హై స్పీడ్ ఇంటర్నెట్ రేసులో ప్రైవేట్ కంపెనీలతో పోటీ పడటానికి సిద్ధమవుతోంది.

### తేజస్ అధునాతన సాంకేతికతపై పనిచేస్తోంది:

ఈ టాటా గ్రూప్ కంపెనీ జపనీస్ కంపెనీ %చీజుజ% కార్పొరేషన్‌తో చేతులు కలిపింది. ఈ భాగస్వామ్యం కింద రెండు కంపెనీలు రేడియో యాక్సెస్ నెట్‌వర్క్ టెక్నాలజీ, అధునాతన వైర్‌లెస్ టెక్నాలజీ, కోర్ నెట్‌వర్క్ సొల్యూషన్స్‌పై కలిసి పనిచేస్తాయి

# ఖాతాదారులకు ఆ బ్యాంకుల గుడ్‌న్యూస్ ఎఫ్‌డీలపై వడ్డీ రేట్ల తగ్గింపు

భారతదేశంలో స్థిరమైన ఆదాయానికి ప్రతి రూపంగా పెట్టుబడిదారులు ఫిక్స్‌డ్ డిపాజిట్లను



చూస్తారు. పెట్టుబడికి రక్షణతో పాటు రాబడికి భరోసా ఉండడంతో ఫిక్స్‌డ్ డిపాజిట్ల పెట్టుబడికి ముందుకు వస్తున్నారు. ముఖ్యంగా సీనియర్ సిటిజన్లు నెలవారీ ఆదాయం కోసం ఫిక్స్‌డ్ డిపాజిట్లను ఎంచుకుంటున్నారు. ఈ నేపథ్యంలో ఓ రెండు బ్యాంకులు ఖాతాదారులకు షాక్ ఇచ్చాయి. పంజాబ్ నేషనల్ బ్యాంక్‌తో పాటు బంధన్ బ్యాంకు కూడా ఖాతాదారులకు షాక్ ఇచ్చేలా నిర్ణయం తీసుకున్నాయి. పంజాబ్ ఏప్రిల్ 2025లో రెపోరేటు ప్రకారం మార్పులు చేసిన కొన్ని వారాల తర్వాత రూ. 3 కోట్ల కంటే తక్కువ ఉన్న ఎఫ్‌డీ వడ్డీ రేట్లను మరోసారి సవరించింది . ఈ తాజా సవరనలో మే 1, 2025 నుండి అమల్లోకి వచ్చాయి. ఎంపిక చేసిన స్వల్ప, మధ్యస్థ కాల వ్యవధిపై 25 బేసిస్ పాయింట్ల తగ్గింపు ప్రకటన వడ్డీ రేట్లు భారగా తగ్గాయి. పీఎన్‌బీలో తాజా సవరణ తర్వాత 7 రోజుల నుంచి 10 సంవత్సరాల మధ్య కాలపరిమితి కలిగిన సాధారణ పౌరులకు 3.50 శాతం నుండి 7.10 శాతం వరకు ఎఫ్‌డీ వడ్డీ రేట్లను అందిస్తుంది. 390 రోజుల డిపాజిట్‌పై అత్యధికంగా 7.10 శాతం రేటు లభిస్తుంది.అయితే సీనియర్ సిటిజన్లకు ప్రాధాన్యత రేట్లను అందిస్తుంది. సీనియర్ సిటిజన్లు (60 నుంచి 80 సంవత్సరాల మధ్య వయస్సు గలవారు) 5 సంవత్సరాల వరకు డిపాజిట్లకు అదనంగా 50 బేసిస్ పాయింట్లు, 5 సంవత్సరాలకు పైగా డిపాజిట్లకు అదనంగా 80 బేసిస్ పాయింట్లు పొందుతారు. అంటే వడ్డీ రేటు 4.00 శాతం నుండి 7.60 శాతం వరకు ఉంటుంది. అలాగే సూపర్ సీనియర్ సిటిజన్లు (80 సంవత్సరాలు మరియు అంతకంటే ఎక్కువ) అన్ని మెచ్యూరిటీల్లో అదనంగా 80 బేసిస్ పాయింట్లు అందిస్తుంది. ప్రభావవంతమైన వడ్డీ రేటు 4.30 శాతం నుంచి 7.90 శాతం వరకు ఉంటుంది. బంధన్ బ్యాంక్ కూడా మే 1, 2025 నుంచి అమలులోకి వచ్చే విధంగా రూ. 3 కోట్ల కంటే తక్కువ మొత్తాలకు ఎఫ్‌డీ వడ్డీ రేట్లలో సవరణను ప్రకటించింది. సాధారణ పౌరులకు వడ్డీ రేట్లు ఇప్పుడు 3 శాతం నుండి 7.75 శాతం వరకు ఉన్నాయి. ముఖ్యంగా బంధన్ బ్యాంకు ఒక సంవత్సరం కాలపరిమితిపై అత్యధిక రేటు అందిస్తుంది. సీనియర్ సిటిజన్లకు 3.75 శాతం నుంచి 8.25 శాతం వరకు వడ్డీ రేట్లను అందిస్తుంది. అయితే వీరికి కూడా 1-సంవత్సరం డిపాజిట్‌పై కూడా గరిష్ట వడ్డీ రేటును అందిస్తుంది.

# భారీగా తగ్గుతున్న బంగారం రేట్లు తగ్గింపునకు ప్రధాన కారణాలివే



ప్రపంచవ్యాప్తంగా ఉన్న పెట్టుబడిదారులకు ప్రస్తుతం బంగారం అనేది రిస్క్ లేని పెట్టుబడి ఎంపికగా మారింది. పెరుగుతున్న అనిశ్చితితో పాటు ద్రవ్యోల్బణం భయాల నేపథ్యంలో బంగారంపై పెట్టుబడి పెట్టే వారి సంఖ్య బాగా పెరిగింది. ఒకానొక సమయంలో 10 గ్రాముల బంగారం ధర రూ.లక్షకు చేరువైనా క్రమేపి తగ్గుతూ వస్తుంది. నిపుణులు బంగారం ధరలు భవిష్యత్‌లో కూడా తగ్గుతాయని వివరిస్తున్నారు. ఇటీవల కాలంలో ప్రపంచ మార్కెట్‌లో బంగారం ధరలు భారీగా తగ్గుతున్నాయి. ప్రపంచ మార్కెట్లో గత 10 రోజుల్లో బంగారం ఔన్సుకు 300 డాలర్ల వరకు తగ్గింది. అంటే ఔన్సుకు 3500 డాలర్ల నుంచి నుండి 3200 డాలర్లకు పడిపోయింది. బంగారం ధర తగ్గడానికి అమెరికా, చైనా ప్రధాన కారణాలుగా ఉన్నాయి. కార్మిక దినోత్సవం కారణంగా చైనాలో మే 5 వరకు సెలవులు ఉన్నాయి. దీని కారణంగా డిమాండ్ పడిపోయింది. దీంతో పాటు, అమెరికాలో సంతృప్తికరమైన ఉపాధి గణాంకాలు, అమెరికా-చైనా సుంకాల యుద్ధంలో సడలింపు సంకేతాలు, త్వరలో కొత్త ఒప్పందం కుదుర్చుకుంటుందనే ఆశల నేపథ్యంలో బంగారం ధరలను తగ్గాయని నిపుణులు చెబుతున్నారు. అయితే భవిష్యత్తులో ప్రపంచవ్యాప్తంగా అనిశ్చితి సంకేతాలు కనిపిస్తున్నాయని, అందువల్ల పెద్ద క్షీణతకు అవకాశం లేదని మరికొంత మంది చెబుతున్నారు. బంగారం ధరలు తగ్గడానికి అనేక ప్రధాన కారణాలు ఉన్నాయి. ప్రపంచ వాణిజ్య చర్చలపై మార్కెట్ సెంటిమెంట్ మెరుగుపడటంతో ఈ వారం బంగారం ధరలు తగ్గాయి. భారతదేశం, జపాన్, దక్షిణ కొరియా, చైనాలతో వాణిజ్య ఒప్పందం కుదుర్చుకునే అవకాశాన్ని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ లేవనెత్తారు. చైనాకు సంబంధించిన సోషల్ మీడియా పోస్టులు అమెరికా సుంకాలపై చర్చలను తిరిగి ప్రారంభించిందని పేర్కొన్నాయి. ఇది కాకుండా చైనాలో సెలవుల వల్ల కూడా బంగారం ధరలు తగ్గాయని నిపుణులు చెబుతున్నారు. చైనాలో కార్మిక దినోత్సవ సెలవుల కారణంగా మే 1 నుంచి 5 వరకు మార్కెట్ మూసిశారు. ప్రపంచంలోనే అత్యధికంగా బంగారం వినియోగించే దేశం చైనా కాబట్టి ఈ కాలంలో డిమాండ్ తగ్గింది. అమెరికాలో ఉపాధి నివేదిక కూడా బంగారం ధరలపై ప్రభావం చూపింది. ఏప్రిల్‌లో అమెరికాలో 1.77 లక్షల కొత్త ఉద్యోగాలు సృష్టించారని ఆ నివేదికలో పేర్కొన్నారు. ఈ వారం బంగారం క్షీణత వార్తల్లో నిలిచినప్పటికీ బంగారానికి దీర్ఘకాలిక మద్దతు బాగా ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. దానిని బలపరిచే అనేక అంశాలు ఉన్నాయి. భౌగోళిక రాజకీయ అనిశ్చితులు నేపథ్యంలో బంగారం ధరలు ఇంక తగ్గవని కొంత మంది నిపుణులు చెబుతున్నారు.

# క్రెడిట్ కార్డులు ఎక్కువగా ఎవరు వాడుతున్నారో తెలుసా సర్వేలో ఆశ్చర్యపోయే నిజాలు




ఒకవైపు క్రెడిట్ కార్డులు ఉపయోగించే యువత సంఖ్య పెరిగింది. మరోవైపు క్రెడిట్ కార్డుల ద్వారా గృహ రుణాలు తీసుకునే వారి సంఖ్య గణనీయంగా పెరిగింది. పెద్ద నగరాల్లో ఇల్లు కొనడం అంత సులభం కాదు, అయినప్పటికీ 28 సంవత్సరాల.. నేటి యువ తరం ఆర్థిక స్వేచ్ఛ మార్గంలో వేగంగా కదులుతోంది. అలాగే వారి కలలను త్వరగా నెరవేర్చుకుంటున్నారు. ఇందులో యువత తమ ఆదాయం కంటే ఎక్కువ డబ్బు ఖర్చు చేస్తున్నారు. దీనికోసం క్రెడిట్ కార్డులను ఎక్కువగా ఉపయోగిస్తున్నారు. 25 నుంచి 28 సంవత్సరాల మధ్య వయస్సు గల యువత క్రెడిట్ కార్డులు, గృహ రుణాలు వంటి క్రెడిట్ ఉత్పత్తులను ఉపయోగించడంలో ఆసక్తి చూపుతున్నారని పైసాబజార్ ఇటీవల నిర్వహించిన అధ్యయనంలో వెల్లడైంది. ఈ మార్పు వారి ఆర్థిక ఆలోచనలను ప్రతిబింబించడమే కాకుండా, రుణం సులభంగా లభిస్తుందని కూడా హైలైట్ చేస్తుంది. ఈ ధోరణి వెనుక గల కారణాలను, దాని ప్రభావాలను తెలుసుకుందాం.

### క్రెడిట్ కార్డ్ క్రేజ్:

పైసాబజార్ అధ్యయనం ప్రకారం.. దీనిలో కోటి కంటే ఎక్కువ మంది కస్టమర్ల క్రెడిట్ నమూనాలను విశ్లేషించారు. 1990లలో జన్మించిన యువకులు 25 నుండి 28 సంవత్సరాల వయస్సులో క్రెడిట్ కార్డులు తీసుకోవడం ప్రారంభిస్తారు. 1960లో జన్మించిన వారిలాగే మునుపటి దశాబ్దాలలో వారు సగటున 47 సంవత్సరాల వయస్సులో వారి మొదటి క్రెడిట్ ఉత్పత్తిని కొనుగోలు చేశారు. నేటి యువత ఆన్‌లైన్ షాపింగ్, ప్రయాణం, భోజనం వంటి ఖర్చుల కోసం క్రెడిట్ కార్డులను ఇష్టపడతారు. ఈ కార్డులు సౌకర్యాన్ని అందించడమే కాకుండా క్యాష్‌బ్యాక్, రివార్డ్ పాయింట్లు, ప్రయాణ ప్రయోజనాలు వంటి ఆకర్షణీయమైన ఆఫర్‌లను కూడా అందిస్తాయి. ఉదాహరణకు, %ఎణఖీజ, ాదీ×% వంటి బ్యాంకులు యువతను ఆకర్షించడానికి తక్కువ వార్షిక రుసుములతో కార్డులను అందిస్తున్నాయి.


### గృహ రుణాలపై యువత ఆసక్తి:

ఒకవైపు క్రెడిట్ కార్డులు ఉపయోగించే యువత సంఖ్య పెరిగింది. మరోవైపు క్రెడిట్ కార్డుల ద్వారా గృహ రుణాలు తీసుకునే వారి సంఖ్య గణనీయంగా పెరిగింది. పెద్ద నగరాల్లో ఇల్లు కొనడం అంత సులభం కాదు, అయినప్పటికీ 28 సంవత్సరాల వయస్సులో యువత గృహ రుణాలు తీసుకోవడానికి ధైర్యం చూపిస్తున్నారు. ఈ అధ్యయనం ప్రకారం, 1990లలో జన్మించిన వ్యక్తులు 33 సంవత్సరాల వయస్సులోపు ఇల్లు కొనాలని ప్లాన్ చేసుకుంటారు.

### ఆలోచన ఎందుకు మారుతోంది?

యువత ఈ క్రెడిట్ ప్రయాణం అనేక కారణాల వల్ల వేగవంతమైంది. పైసాబజార్ వంటి డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లు రుణాలు, క్రెడిట్ కార్డులను పోల్చడం, దరఖాస్తు చేసుకోవడం సులభతరం చేస్తాయి. అదనంగా, ఇప్పుడే కొనండి, తర్వాత చెల్లించండి ప్రీ-అప్రూవ్డ్ లోన్ ఆఫర్‌లు వంటి ఫీచర్లు క్రెడిట్ యాక్సెస్‌ను సులభతరం చేశాయి. యువత ఇప్పుడు స్మార్ట్‌ఫోన్, ప్రయాణం లేదా ఇంటి వంటి పెద్ద ఖర్చులను ద్వారా నిర్వహించడానికి ఇష్టపడతారు. ఈ క్రెడిట్ సౌకర్యం ప్రయోజనకరంగా ఉన్నప్పటికీ, ప్రణాళిక లేకుండా క్రెడిట్ కార్డ్, రుణం తీసుకోవడం మిమ్మల్ని అప్పుల్లో కూరుకుపోయేలా చేస్తుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. సకాలంలో బిల్లులు చెల్లించకపోవడం వల్ల మీ క్రెడిట్ స్కోర్ దెబ్బతింటుంది. అందుకే యువత తమ ఆదాయం, ఖర్చులను ట్రాక్ చేసిన తర్వాతే క్రెడిట్‌ను ఉపయోగించాలి

# పసిడి ప్రియులకు ఇదే మంచి ఛాన్స్ మళ్లీ తగ్గిన బంగారం ధర తులం ఎంతంటే



ఇకపోతే,18 క్యారెట్ల బంగారం ధర1 గ్రాము రూ.7,163లుగా ఉంది. అయితే, బంగారం ధరలు తగ్గడానికి ప్రధాన కారణం అంతర్జాతీయ మార్కెట్ ప్రభావమే అంటున్నారు విశ్లేషకులు. ఈ కారణంగా కూడా బంగారం ధరలు దిగి వస్తున్నాయి. ప్రధానంగా డాలర్ బలపడటంతో పాటు స్టాక్ మార్కెట్లు బలపడటం కూడా బంగారం ధరలు తగ్గడానికి ఒక పరోక్ష కారణంగా చెప్పవచ్చు. బంగారం కొనేందుకు ఇవి మంచి రోజులే అనిపిస్తోంది. ఎదుకంటే గత నాలుగు రోజులుగా బంగారం ధరలు ఊహించని విధంగా తగ్గుముఖం పట్టాయి. నిన్నటితో పోల్చి చూస్తే బంగారం ధర మరింత తగ్గినట్లు కనిపిస్తోంది. ఈరోజు 24 క్యారెట్ల బంగారం ధర 1 గ్రాముకు రూ.9,550లు కాగా, 22 క్యారెట్ల బంగారం ధర 1 గ్రాము రూ.8,754లుగా ఉంది. ఇకపోతే,18 క్యారెట్ల బంగారం ధర1 గ్రాము రూ.7,163లుగా ఉంది. అయితే, బంగారం ధరలు తగ్గడానికి ప్రధాన కారణం అంతర్జాతీయ మార్కెట్ ప్రభావమే అంటున్నారు విశ్లేషకులు. ఈ కారణంగా కూడా బంగారం ధరలు దిగి వస్తున్నాయి. ప్రధానంగా డాలర్ బలపడటంతో పాటు స్టాక్ మార్కెట్లు బలపడటం కూడా బంగారం ధరలు తగ్గడానికి ఒక పరోక్ష కారణంగా చెప్పవచ్చు.

### దేశంలోని ప్రధాన నగరాల్లో బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయో ఇక్కడ తెలుసుకుందాం..

**బంగారం ధరలు..**

ఢిల్లీలో 10 గ్రాముల 22 క్యారెట్ల పసిడి ధర రూ.87,690, 24 క్యారెట్ల ధర రూ.95,650 గా ఉంది.

ముంబైలో 22 క్యారెట్ల ధర రూ.87,540, 24 క్యారెట్ల ధర రూ.95,500 గా ఉంది.

చెన్నైలో 22 క్యారెట్ల ధర రూ.87,540, 24 క్యారెట్ల రేటు రూ.95,500 గా ఉంది.

బెంగళూరులో 22 క్యారెట్ల ధర రూ.87,540, 24 క్యారెట్ల ధర రూ.95,500 గా ఉంది.

హైదరాబాద్‌లో 22 క్యారెట్ల బంగారం ధర రూ.87,540, 24 క్యారెట్ల ధర రూ.95,500 గా 4ఉంది.

విశాఖపట్నం, విజయవాడ నగరాల్లో 22 క్యారెట్ల బంగారం ధర రూ.87,540, 24 క్యారెట్ల ధర రూ.95,500 గా ఉంది.

**వెండి ధరలు..**

ఇకపోతే, బంగారంతో పాటుగా వెండికి కూడా ఇప్పుడు డిమాండ్ పెరిగింది. అందుకు తగ్గట్టుగానే వెండి ధరలు కూడా భారీగా పెరుగుతూ వస్తున్నాయి. సిల్వర్ నగల కోసం మాత్రమే కాదు పారిశ్రామికంగా కూడా పెద్ద ఎత్తున వినియోగమవుతుంది. ఇక్కడ మరో ముఖ్య విషయం ఏంటంటే.. ప్రపంచంలోనే అతిపెద్ద వెండి వినియోగదారు మన దేశమే అంటున్నారు నిపుణులు. బంగారంలాగే వెండి కూడా పెట్టుబడి మార్గంగా మారింది. ఈ క్రమంలోనే హైదరాబాద్, విశాఖపట్నం, విజయవాడ తదితర నగరాలతో పాటు ప్రధాన భారతీయ నగరాల్లో తాజా వెండి ధరలు ఇక్కడ తెలుసుకోండి.

నేటి వెండి ధర గ్రాము రూ.108.90లు కాగా, కిలో వెండి ధర రూ. 1,08,900లుగా ఉంది.

హైదరాబాద్‌లో కిలో వెండి ధర రూ.1,08,900

విజయవాడ, విశాఖపట్నంలో రూ.1,08,000

ఢిల్లీలో వెండి కిలో ధర రూ.97,900

ముంబైలో రూ.97,900

బెంగళూరులో రూ.97,900

చెన్నైలో రూ.1,08,000 లుగా ఉంది.

కాగా, ఈ ధరలు ఉదయం 6 గంటలకు నమోదైనవిగా గమనించగలరు. ఒకవేళ మీకు బంగారం, వెండి ధరల లేటెస్ట్ అప్‌డేట్ గురించి తెలియాలంటే ఈ మొబైల్ నెంబర్‌కు 8955664433కు మిస్డ్ కాల్ ఇవ్వవచ్చు

# ధనవంతులు అవ్వాలనుకుంటున్నారా అయితే వారెన్ బఫెట్ ఐదు సూత్రాలను ఫాలో అయిపోయిండి



వారెన్ బఫెట్ ప్రపంచంలోనే పెద్ద పెట్టుబడిదారుడు. ధనవంతులు అవ్వడానికి ఆయన చెప్పిన ఓ ఐదు సూత్రలు మీ జీవితంతో ఆర్థిక క్రమశిక్షణ తెచ్చి, మిమ్మల్ని దీర్ఘకాలంలో ధనవంతులను చేయొచ్చు. మరి ఆ ఐదు సూత్రాలు ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం..

### 1. నేర్చుకోవడం ఎప్పుడూ ఆపకండి

జ్ఞానం గొప్ప పెట్టుబడి అని బఫెట్ నమ్ముతారు. ప్రతిరోజూ పుస్తకాలు చదువడం, కొత్త జ్ఞానాన్ని సంపాదించాలి. ఆర్థిక మార్కెట్లు అయినా లేదా కొత్త సాంకేతికత అయినా, నిరంతర అభ్యాసం మీకు మంచి నిర్ణయాలు తీసుకోవడంలో సహాయపడుతుంది. మీరు ఎంత ఎక్కువ నేర్చుకుంటే అంత ఎక్కువ సంపాదిస్తారు. కాబట్టి, పుస్తకాలు, సెమినార్లు లేదా ఆన్‌లైన్ కోర్సుల ద్వారా మిమ్మల్ని మీరు అప్‌డేట్ చేసుకోండి.

### 2. దీర్ఘకాలిక పెట్టుబడి పెట్టండి

బఫెట్ పెట్టుబడి తత్వశాస్త్రం చాలా సులభం. మంచి కంపెనీలో పెట్టుబడి పెట్టండి. దానిని ఎక్కువ కాలం కొనసాగించండి. అవి స్టాక్ మార్కెట్ స్వల్పకాలిక హెచ్చుతగ్గులచే ప్రభావితం కారు. బలమైన వ్యాపార నమూనా ఉన్న భవిష్యత్తులో వృద్ధికి అవకాశం ఉన్న కంపెనీలలో పెట్టుబడి పెట్టాలని అతని సలహా. దీర్ఘకాలిక సంపద సృష్టికి ఓర్పు కీలకం.

### 3. ప్రమాదాలను అర్థం చేసుకోండి

బఫెట్ రిస్క్ కి భయపడడు, కానీ దానిని అర్థం చేసుకోవడంలో, నియంత్రించడంలో అతను నిపుణుడు. బఫెట్ ప్రకారం.. ఏదైనా పెట్టుబడి పెట్టే ముందు, కంపెనీ ఆర్థిక స్థితి, మార్కెట్ పరిస్థితులు, సంభావ్య నష్టాలను విశ్లేషించండి. జాగ్రత్తగా పెట్టుబడి పెట్టడం వల్ల రిస్క్ తగ్గుతుంది.

### 4. సరళతను నమ్మండి

బఫెట్ సంక్లిష్టమైన పెట్టుబడి వ్యూహాల కంటే సరళతను ఇష్టపడతాడు. వారు వ్యాపారాన్ని సులభంగా అర్థం చేసుకునే కంపెనీలలో పెట్టుబడి పెడతారు. మీరు బాగా అర్థం చేసుకున్న రంగాలలో మాత్రమే పెట్టుబడి పెట్టాలని అతని సలహా. ఇది తప్పులను తగ్గించడమే కాకుండా ఆత్మవిశ్వాసాన్ని కూడా పెంచుతుంది.

### 5. క్రమశిక్షణ, సహనాన్ని కాపాడుకోండి

బఫెట్ విజయానికి ప్రధాన కారణం ఆయన క్రమశిక్షణా విధానం. వారు భావోద్వేగాల ఆధారంగా నిర్ణయాలు తీసుకోరు. మార్కెట్ హెచ్చుతగ్గులు ఉన్నప్పటికీ, వారు తమ వ్యూహంలో దృఢంగా ఉన్నారు. అతని ప్రకారం, పెట్టుబడిలో తొందరపడకుండా దీర్ఘకాలిక లక్ష్యాలపై దృష్టి పెట్టండి

# గడియారాల విషయంలో భారత రైల్వేల ఆసక్తికర పోటీ.. విన్నర్ నమ్మలేని గిఫ్ట్




భారతదేశంలో చవకైన ప్రజా రవాణా సాధనంగా రైల్వే ప్రయాణాన్ని ప్రజలు ఎంచుకుంటూ ఉంటారు. ముఖ్యంగా దూరప్రాంత ప్రయాణాలకు ప్రజలు రైలునే ఆశ్రయిస్తూ ఉంటారు. ఈ నేపథ్యంలో ప్రజలకు సేవలను అందించేందుకు దేశంలో చాలా రైల్వే స్టేషన్లు ఉన్నాయి. అయితే ఈ రైల్వే స్టేషన్‌కు వెళ్లిన వెంటనే డిజిటల్ గడియారాలు ప్రజలు కనిపిస్తూ ఉంటాయి. ఏళ్లుగా ఈ డిజిటల్ గడియారాలు సేవలు అందిస్తున్నాయి. తాజాగా వీటిని అప్‌డేట్ చేసేందుకు రైల్వే శాఖ నిర్ణయం తీసుకుంది. దేశవ్యాప్తంగా ఉన్న రైల్వే స్టేషన్లలో కొత్త డిజిటల్ గడియారాలను ఏర్పాటు చేయడానికి డిజైన్లను ఆహ్వానిస్తూ భారత రైల్వేలు దేశవ్యాప్తంగా ఒక ఆసక్తికర పోటీని ప్రారంభించింది. రైల్వే స్టేషన్స్‌లోని ప్లాట్‌ఫారమ్‌లు, స్టేషన్ ప్రాంగణాల్లో ఉపయోగించే డిజిటల్ గడియారాలకు ఏకరూపతను తీసుకురావడమే లక్ష్యం భారత రైల్వే శాఖ ఈ నిర్ణయం తీసుకుంది. భారతదేశం నివసించే వారు మాత్రమే ఈ పోటీకు అర్హులు. ఈ పోటీను మూడు విభాగాలుగా విభజించారు. నిపుణులు, కళాశాల విద్యార్థులు, విశ్వవిద్యాలయ విద్యార్థులు, పాఠశాల విద్యార్థులు. మొత్తం మీద ఉత్తమ డిజైన్‌కు రూ.5 లక్షల నగదు బహుమతిని అందిస్తామని ప్రకటించింది. ప్రతి విభాగంలో పాల్గొనేవారికి ఐదుగురికి ఒక్కొక్కరికి రూ.50,000 విలువైన కన్సోలేషన్ బహుమతులు అందిస్తామని ప్రకటించింది. రైల్వే మౌలిక సదుపాయాల రూపకల్పనలో స్థిరత్వాన్ని మెరుగుపరచడమే కాకుండా ప్రజా వినియోగ సేవలకు సృజనాత్మకంగా తోడ్పడటంలో యువతను భాగస్వామ్యం చేయాలనే లక్ష్యంతో ఈ పోటీను నిర్వహిస్తున్నట్లు రైల్వే శాఖ ప్రకటించింది. ఆసక్తి ఉన్న వ్యక్తులు మే 31 లోపు %ఫశీఅ-వర్.జూతీఏతీఎ.తీుఅశ్రీఅవ్.స్త్రశీజ.అఅ% కు తమ డిజైన్లను సమర్పించవచ్చు. ఈ పోటీపై రైల్వే బోర్డు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ఇన్ఫర్మేషన్ %ఙ% పబ్లిసిటీ) దిలీప్ కుమార్ మాట్లాడుతూ సమర్పించిన అన్ని డిజైన్లు అసలైనవిగా, ఎటువంటి కాపీరైట్ ఉల్లంఘనలకు గురికాకుండా ఉండాలని పేర్కొన్నారు. పోటీలో పాల్గొనే పాఠశాల విద్యార్థులకు చెల్లుబాటు అయ్యే పాఠశాల గుర్తింపు అవసరమని స్పష్టం చేశారు. కళాశాల విద్యార్థులు కూడా తమ ఐడీ కార్డును సమర్పించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ప్రొఫెషనల్స్ మాత్రం భారత ప్రభుత్వం జారీ చేసిన గుర్తింపు కార్డులను అందించాల్సి ఉంటుందని వివరించారు.

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY తెలుగు దినపత్రిక
బుధవారం 02 - 07 - 2025



## ‘కన్నప్ప’ విషయంలో ఇలా జరగడం బాధేస్తుంది

మంచు విష్ణు నటించిన కన్నప్ప సినిమా బాక్సాఫీస్ వద్ద కలెక్షన్స్ పెరుగుతున్నాయి. ముఖ్యంగా హిందీ వర్షన్‌లో 80 శాతం సీట్లు ఫిల్ అవుతున్నాయి. ఆపై తమిళనాడులో కూడా మంచి టాక్‌తో రన్ అవుతుంది. తెలుగులో కూడా మ్యాట్నీ, సాయంత్రం షోలు హౌస్‌ఫుల్ అయిపోతున్నాయి. అయితే, తాజాగా మంచు విష్ణు తాజాగా సోషల్‌మీడియాలో విజ్ఞప్తి చేస్తూ పోస్ట్ పెట్టారు. కన్నప్ప చిత్రం పైరసీకి గురవుతుందంటూ విష్ణు ఆవేదన చెందారు. ఎంతో కష్టపడి సినిమాను నిర్మించామని, ఎవరూ పైరసీని ప్రోత్సహించొద్దంటూ విజ్ఞప్తి చేశారు. కన్నప్ప సినిమా పైరసీకి గురైందని నటుడు మంచు విష్ణు తన ఎక్స్ పేజీలో పోస్ట్ చేశారు. ఇప్పటికే సుమారు 30వేలకు పైగానే అనధికారిక పైరసీ లింక్‌లను తమ టీమ్ తొలగించిందని ఆయన పేర్కొన్నారు. పైరసీ అంటే మరొకరి శ్రమను దోచుకోవడమే.. ఇలాంటి చర్య దొంగతనంతో సమానం అవుతుందన్నారు. ఈ విషయంలో చాలా బాధగా ఉందని విష్ణు ఆవేదన చెందారు. ‘ మన ఇంట్లో పిల్లలకు మనం దొంగతనం చేయమని మనం నేర్పించం. ఇలా ఒక సినిమాను పైరసీలో చూడడం కూడా దొంగతనంతో సమానమే అవుతుంది. దయచేసి ఇలాంటి వాటిని అరికట్టండి. మా ‘కన్నప్ప’ సినిమాను ఆదరించండి.’ అంటూ విష్ణు కోరారు. కన్నప్ప సినిమా మూడురోజుల్లోనే ప్రపంచవ్యాప్తంగా సుమారు రూ. 58 కోట్లు సాధించినట్లు తెలుస్తోంది. ఫస్ట్ షో డివైడ్ టాక్ వచ్చినప్పటికీ ఈ మూవీలో ప్రభాస్ పాత్రతో పాటు మంచు విష్ణు నటన అద్భుతంగా ఉందంటూ టాక్ బయటకు రావడంతో టికెట్లు బాగానే తెగుతున్నాయి. బుక్‌మైషోలో ప్రతిరోజు సుమారు ఒక లక్షకు పైగానే టికెట్లు సేల్ అవుతున్నాయి.




# ‘కుబేర’ క్లైమాక్స్ విమర్శలపై కమ్ముల



ధనుష్, అక్కినేని నాగార్జున ప్రధాన పాత్రల్లో విలక్షణ దర్శకుడు శేఖర్ కమ్ముల రూపొందించిన ‘కుబేర’ తెలుగులో మంచి ఫలితాన్నందుకుంది. రిలీజ్ ముంగిట పెద్దగా హైప్ లేకపోయినా.. తొలి రోజు చాలా మంచి టాక్ రావడంతో సినిమా పుంజుకుంది. తొలి వీకెండ్లో భారీ వసూళ్లు సాధించిన ఈ చిత్రం.. ఆ తర్వాత కూడా డీసెంట్ రన్‌తో కొనసాగుతోంది. రెండో వీకెండ్లో కూడా ఈ చిత్రానికి తెలుగులో మంచి వసూళ్లే వచ్చాయి. ఐతే ఇటు విమర్శకులు, అటు ప్రేక్షకులు ఈ సినిమా గురించి చాలా వరకు పాజిటివ్‌గానే మాట్లాడారు కానీ.. సెకండాఫ్, క్లైమాక్స్ విషయంలో మాత్రం కొంతమేర విమర్శలు తప్పలేదు. సినిమా నిడివి ఎక్కువైందని.. ఒక డిఫరెంట్ క్లైమాక్స్ ఆశిస్తే, హీరో చేతిలో విలన్ చావడం అనే రొటీన్ క్లైమాక్స్‌తో కమ్ముల నిరాశపరిచాడనే అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. ఈ విమర్శలపై శేఖర్ కమ్ముల ఓ ఇంటర్వ్యూలో స్పందించాడు. ‘కుబేర’ క్లైమాక్స్ గురించి చాలా ఆలోచించాకే.. ఇప్పుడు సినిమాలో ఉన్నది ఖరారు చేశామని కమ్ముల తెలిపాడు. విలన్ చాలా పవర్ ఫుల్ వ్యక్తి అని.. అతడికి వ్యతిరేకంగా సాక్ష్యాలు సేకరించి జైలుకు పంపించినా.. తనకున్న పవర్‌తో ఈ సిస్టంను మేనేజ్ చేసి అతను బయటికి వచ్చేస్తాడని.. ఆ స్థాయి వ్యక్తిని ఒక బిచ్చగాడు ఏమీ చేయలేడని కమ్ముల అభిప్రాయపడ్డాడు. అందుకే దేవా చేతిలో అతను చనిపోవడమే కరెక్ట్ అనిపించిందని చెప్పాడు.


# మరో ఇంట్రెస్టింగ్ మూవీతో వస్తున్న అల్లరి నరేష్.. ఫస్ట్ లుక్ అదుర్స్

టాలీవుడ్‌లో మంచి టాలెంట్ ఉన్న ఆర్టిస్ట్‌లో అల్లరి నరేష్ కూడా ఒకరు. నటన పరంగా ప్రాణం పెట్టి ప్రేక్షకులకి మంచి వినోదం పంచేందుకు ఎంతో ప్రయత్నిస్తుంటారు. తన నటనతో ఎంత నవ్వించగలడో అంతే రీతిలో ఏడిపించగలడు ఈ అల్లరోడు. ఒకప్పుడు కామెడీ సినిమాలే చేసిన అల్లరి నరేష్ ఇప్పుడు జానర్ మార్చి సాలిడ్ కంటెంట్ ఉన్న సినిమాలు చేస్తున్నాడు. ఇప్పుడు అల్లరి నరేష్ తన 63వ సినిమాతో బిజీగా ఉండగా, ఈ మూవీకి సంబంధించి క్రేజీ అప్‌డేట్ ఇచ్చారు మేకర్స్ . అల్లరి నరేష్ తన కెరీర్‌లో సెకండ్ ఇన్నింగ్స్‌ను విభిన్న కథలతో విజయవంతంగా ముందుకు నడిపిస్తున్నాడు. నటనతో ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నారు. తాజాగా ఆయన మెహర్ తేజ్ దర్శకత్వంలో ఓ నూతన చిత్రంలో నటిస్తున్నారు. ఇది అల్లరి నరేష్ కెరీర్‌లో 63వ చిత్రంగా రూపుదిద్దుకుంటోంది. ఈ రోజు అల్లరి నరేష్ పుట్టిన రోజు సందర్భంగా, సినిమా యూనిట్ టైటిల్ మరియు ఫస్ట్ లుక్ పోస్టర్ విడుదల చేసింది. ఈ సినిమాకు ‘ఆల్కహాల్’ అనే ఆసక్తికరమైన టైటిల్‌ను ఖరారు చేశారు. ఈ పోస్టర్‌లో నరేష్ ఆల్కహాలిజం లో మునిగిపోయినట్టుగా కనిపిస్తున్నారు. ఇది ఒక భ్రమ, వాస్తవికత మధ్య నడిచే కథ అని అర్థమవుతోంది. ఈ సినిమాను శ్రీకర స్టూడియోస్ సమర్పణలో, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్తో కలిసి సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై సూర్యదేవర నాగవంశీ మరియు సాయి సౌజన్య సంయుక్తంగా నిర్మిస్తున్నారు. రుహాని శర్మ ఈ చిత్రంలో కథానాయికగా నటిస్తుండగా, గిబ్రాన్ సంగీతాన్ని అందిస్తున్నారు. వివిధ భావోద్వేగాలతో నిండి ఉండే ఈ సినిమా, అల్లరి నరేష్‌కి మరో హిట్‌గా నిలవనుందని సినీ వర్గాలు ఆశిస్తున్నారు.ఇక ఈ రోజు అల్లరి నరేష్ బర్త్ డే కాగా, ఆయనకి సోషల్ మీడియాలో అభిమానుల నుండే కాక సినీ ప్రముఖుల నుండి కూడా పెద్ద ఎత్తున శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి.




## కిరణ్ అబ్బవరం మూవీ ఫస్ట్ లుక్ విడుదల..

టాలీవుడ్ యంగ్ హీరో కిరణ్ అబ్బవరం కెరీర్‌లో వైవిధ్యమైన చిత్రాలు చేస్తూ ప్రేక్షకులని అలరిస్తున్నారు. హిట్, ఫ్లాపులతో సంబంధం లేకుండా చిత్రాలు చేస్తున్నారు. ఇక ఇప్పుడు ఆయన ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం %ఖ-=ూవీు%. ఈ చిత్రానికి జైన్స్ నాని దర్శకత్వం వహిస్తున్నారు. యుక్తి తర్జా కథానాయికగా నటిస్తున్న ఈ సినిమాను హాస్య మూవీస్ మరియు రుద్రాంశ్ సెల్యులోయిడ్స్ బ్యానర్లపై రాజేష్ దండ మరియు శివ బొమ్మక్ నిర్మిస్తున్నారు.ఈ రోజు చిత్ర యూనిట్ ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేసింది. ఇందులో కిరణ్ అబ్బవరం మాస్ అవతారంలో మెరిసాడు. చేతులతో లుంగీ పట్టుకుని స్టైల్‌గా ముందుకు నడుస్తున్న విధానం అభిమానులను ఆకట్టుకుంటోంది. ఆయన వెనుక భాగంలో ఫైర్ ఎఫెక్ట్‌లతో తయారైన హార్ట్ షేప్ బాటిల్స్ డెకరేషన్ బాగుంది. ఫస్ట్ లుక్ పోస్టర్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. అయితే కొన్ని వర్గాలు ఈ పోస్టర్ డిజైన్‌ను ప్రభాస్ నటించిన ‘రాజాసాబ్’ మూవీ పోస్టర్‌కు పోలికలు ఉన్నాయని అంటున్నారు. ఈ విషయం పై యూనిట్ ఇంకా స్పందించలేదు.ఇక ఈ సినిమాకు చేతన్ భరద్వాజ్ సంగీతం అందిస్తున్నారు.కిరణ్ అబ్బవరం %-% చేతన్ భరద్వాజ్ కలయికలో ఇది మూడో చిత్రం.



# మాటిస్తున్నా.. కింగ్‌డమ్‌దే గెలుపు అంటూనే రిలీజ్ వాయిదా

విజయ్ దేవరకొండ ప్రధాన పాత్రలో నటిస్తున్న లేటెస్ట్ మూవీ కింగ్‌డమ్. జెర్సీ ఫేమ్ గౌతమ్ తిన్ననూరి దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీలో లేటెస్ట్ సెన్సేషన్ భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్‌గా నటిస్తోంది. సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. ఈ మూవీ రెండు భాగాలుగా రానుంది. మొదటి భాగాన్ని మార్చి 28న రిలీజ్ చేయాలనుకున్నారు. కానీ సినిమా పూర్తి కాకపోవడంతో మే 30కి వాయిదా వేశారు. అప్పటికీ కింగ్‌డమ్‌కు మెరుగులు దిద్దడం కంప్లీట్ కానందున జూలై 4న విడుదల చేస్తున్నట్లు ప్రకటించారు. సరిగ్గా ఇదే రోజు నితిన్ తమ్ముడు చిత్రం విడుదలవుతోంది. అయితే కింగ్‌డమ్ వాయిదా పడటం ఖాయం అంటూ కొద్దిరోజులుగా ప్రచారం జరుగుతోంది. చివరకు అదే నిజమైంది. కింగ్‌డమ్ వాయిదా వేస్తున్నట్లు నిర్మాత నాగవంశీ ట్వీట్ చేశాడు. నేను ఏం పోస్ట్ చేసినా కింగ్‌డమ్ సినిమా గురించి తిట్లు వస్తూనే ఉంటాయని నాకు తెలుసు. మీకు వెండితెరపై ఒక అద్భుతమైన అనుభూతిని అందించేందుకు మా టీమ్ ఎంతగానో కృషి చేస్తోంది. మీకు మాటిస్తున్నా.. కింగ్‌డమ్ చూశాక మీకు కలిగే అనుభూతిని మాటల్లో చెప్పలేనంత గొప్పగా ఉంటుంది. నేను ఎంతో నమ్మితే కానీ ఇలా మాట్లాడనని మీకు తెలుసు. ఎందుకంటే ఏమాత్రం తేడా వచ్చినా మీ క్రియేటివిటీ అంతా నాపై చూపిస్తారు. నేను సినిమా చూసి చెప్తున్నా.. కింగ్‌డమ్‌దే గెలుపు. త్వరలోనే అదిరిపోయే రిలీజ్ డేట్ టీజర్, సాంగ్ అనౌన్స్‌మెంట్‌తో కలుద్దాం అన్నాడు. దీంతో కింగ్‌డమ్ వాయిదా కన్‌ఫార్మ్ అయిపోయింది.

Editor, printed and owned by Bommarboyina Venkanna, Associate Editor K Rajendra Prasad "office: Amber Nagar, Parshigutta, Secundrabad, Cell.no: 099592 36324, 9912824332